జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి


సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

కృష్ణ | గురువారం 30 ఏప్రిల్ 2026 | సంపుటి : 01 | సంచిక :96 | పేజీలు : 12 | వెల : 3/- | PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## విశాఖలో రిలయన్స్ డేటా సెంటర్ కోసం
# భూముల అన్వేషణ



- రిలయన్స్ డేటాసెంటర్‌కు భూముల అన్వేషణ
- విశాఖ, విజయనగరం, శ్రీకాకుళంలో పరిశీలన
- విశాఖలో 295 ఎకరాలు గుర్తింపు
- సౌర విద్యుత్ ప్రాజెక్టు కోసం శ్రీసత్యసాయి జిల్లాలో భూములు

**అమరావతి**

దేశంలో దిగ్గజ సంస్థ రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ విశాఖ పరిసర ప్రాంతాల్లో దాదాపు 1,200 మెగావాట్ల ఏఐ ఆధారిత డేటాసెంటర్‌ను ఏర్పాటు చేయనుంది. ఇందుకు రూ.1.60 లక్షల కోట్లను పెట్టుబడిగా పెట్టనుంది. డేటా సెంటర్ ఏర్పాటుకు గాను రూ. 1.08 లక్షల కోట్లను సంస్థ ఖర్చు చేయనుంది. అదే విధంగా డేటాసెంటర్‌కు అవసరమైన విద్యుత్ ఉత్పత్తి కోసం పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణానికి రూ. 52 వేల కోట్లు ఖర్చు చేసేలా ప్రభుత్వానికి రిలయన్స్? ఇండస్ట్రీస్ పలు ప్రతిపాదనలను పంపింది. గత ఏడాది నవంబరులో - మిగతా3లో



## మే 4న బీజేపీ హ్యాట్రిక్ ఖాయం

- ఐదు రాష్ట్రాల్లో మాదే విజయం: ప్రధాని మోదీ
- బంగాల్‌తో సహా 4 రాష్ట్రాలు, యూటీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం ఖాయం
- ఓటింగ్‌లో చురుగ్గా పాల్గొంటున్న ప్రజలకు అభినందనలు
- మే 4న ఫలితాలు వికసిత భారత్ సంకల్పాన్ని బలోపేతం చేస్తాయి
- డబుల్ ఇంజిన్ సర్కార్ వల్ల యూపీ అభివృద్ధిపథంలో సాగుతోంది
- 'ఎన్నికల ఫలితాలతో వికసిత్ భారత్ సంకల్పం బలోపేతం'

## మోడల్ పాఠశాలలుగా
# ప్రభుత్వ స్కూళ్లు

- విద్యార్థుల ప్రవేశాల పెంపుపై ప్రత్యేక కార్యాచరణ
- రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలన్నింటినీ మోడల్ పాఠశాలలుగా మార్చడానికి ప్రత్యేక కార్యాచరణ
- ఈసారి 10శాతం ప్రవేశాలు పెంచే విధంగా చర్యలు
- ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాల పెంపుపై స్పందించిన మంత్రి కందుల దుర్గేష్



**అమరావతి**

విశాలమైన తరగతి గదులు. ఆకట్టుకునే ఆట స్థలాలు. అపార అనుభవం, అంకితభావం కలిగిన గురువులు. వీటన్నింటికీ మించి పైసా ఖర్చు లేకుండానే దొరికే ఉత్తమ విద్య. ఇవీ రాష్ట్రంలోని ప్రభుత్వ బడుల ప్రత్యేకతలు. రాష్ట్రాన్ని ఏలుతున్న రాజకీయ నాయకుల నుంచి ఐఏఎస్?ల వరకు చాలా మంది ఇక్కడ చదువుకున్నవారే. దీంతో ప్రైవేటు స్కూల్స్ బాట పట్టిన పిల్లలను తిరిగి సర్కారు బడులకు తీసుకొచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ చేపట్టింది. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన బోధన, అభ్యసనతో పాటు వారి సమగ్రాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోంది. అందులో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాల పెంపుపై దృష్టి సారించాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ఇప్పటికే అధికారులను ఆదేశించారు. ప్రవేశాల కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించాలని సూచించారు. ఇందులో ఎమ్మెల్యేలు, ఇతర - మిగతా3లో



## కలిసికట్టుగా
# పని చేద్దాం

- పదవి నా బాధ్యతను మరింత పెంచింది
- అంతా కలిసి తెలుగుదేశం పార్టీ కుటుంబ గౌరవాన్ని పెంచుతూ ముందుకు సాగుదాం
- ఢిల్లీ రాజకీయాలు, గల్లీ రాజకీయాలు రెండూ తెలుగుదేశం పార్టీకి తెలుసు
- ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండటమే మన బలం
- ఒక్కడినన్నే అహం లేకుండా కలసికట్టుగా పని చేద్దాం
- నేతలకు పిలుపునిచ్చిన లోకేశ్

**అమరావతి**

'మీలో ఒకడిని, మీ వాడిని, అన్నగారి కుటుంబంలో అతి చిన్నవాడిని' కాబట్టి అంతా కలిసి తెలుగుదేశం పార్టీ కుటుంబ గౌరవాన్ని పెంచుతూ కలసికట్టుగా ముందుకు సాగుదామని తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ నేతలకు పిలుపునిచ్చారు. వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి తన బాధ్యతను మరింత పెంచిందని స్పష్టం చేశారు. ఒక్కడినన్నే అహం లేకుండా కలసికట్టుగా పని చేద్దామని నాయకుల్ని కోరారు. రాష్ట్రంలో సైకో పార్టీ సినిమాకు శుభం కార్డు వేసేది పసుపుసైన్యమేని లోకేశ్ స్పష్టం చేశారు. మంగళగిరిలో తెలుగుదేశం పార్టీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార ముగింపు కార్యక్రమంలో మంత్రి లోకేశ్ పాల్గొని ప్రసంగించారు. ఎన్టీఆర్ ఆశయాలతో కలసి కట్టుగా - మిగతా3లో




## కోస్తాకు చల్లని కబురు

- రాయలసీమలో మరింత పెరగనున్న ఉష్ణోగ్రతలు!
- రాష్ట్రంలో 3 ప్రాంతాల్లో భిన్న వాతావరణం
- వెల్లడించిన అమరావతి కేంద్రం

**అమరావతి**

గరిష్ఠ ఉష్ణోగ్రతల కారణంగా ప్రజలు అల్లాడిపోతున్నారు. 'వర్షాలు రాకపోయినా పర్వాలేదు. వాతావరణం చల్లబడితే చాలు!' అనుకుంటున్నారు. ఈ నేపథ్యంలో అమరావతి వాతావరణ కేంద్రం రానున్న 7రోజుల సమాచారం వెల్లడించింది. మూడు ప్రాంతాల్లో వేర్వేరు - మిగతా3లో

## అండమాన్‌లో జరుగుతున్నది అభివృద్ధి కాదు



- పర్యావరణ నాశనం- రూ.లక్షల కోట్ల దోపిడి
- అండమాన్‌లో జరుగుతున్నది అభివృద్ధి కాదు
- అతిపెద్ద పర్యావరణ చౌర్యం
- లెఫ్టినెంట్ గవర్నర్ రాజులా వ్యవహరిస్తున్నారు : రాహుల్ గాంధీ



## ఉత్తర భారతదేశ నాస్తికుడు శబరిమల ఆలయంలోకి ప్రవేశ హక్కును ఎలా పొందగలడు?

- ఆలయ ప్రవేశ హక్కుకు సంబంధించిన అంశంపై నిర్ణయం తీసుకునేటప్పుడు, ఆ హక్కును కోరుతున్నది
- భక్తుడా లేదా నాస్తికుడా అనే విషయాన్ని కూడా పరిశీలించాల్సి ఉంటుందని వ్యాఖ్య

# ప్రభంజనం ఎన్డీయేదే




- ఐదు రాష్ట్రాల ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు..
- మే 4న ఎన్నికల కౌంటింగ్ జరగనుంది.
- తమిళనాడు: డీఎంకే కూటమి: 125-145, అన్నా డీఎంకే కూటమి: 65-80, టీవీకే: 18-24.
- కేరళ: ఎల్‌డీఎఫ్: 55-65, యూడీఎఫ్ 75-87, ఎన్డీయే: 0-3.
- పుదుచ్చేరి: బీజేపీ కూటమి: 16-19, కాంగ్రెస్ కూటమి: 10-12.
- బంగాల్: తృణమూల్ కాంగ్రెస్: 177-187, బీజేపీ: 95-100.
- యాక్సిస్ మై ఇండియా:
- అసోం: బీజేపీ కూటమి: 88-100, కాంగ్రెస్ కూటమి 24-36.

వివరాలు 2లో..



## పాత చట్టాలే చాలు

- విద్వేష ప్రసంగాల నియంత్రణపై సుప్రీం కోర్టు కీలక ఆదేశం
- విద్వేష ప్రసంగాల్ని ఆపేందుకు కొత్త మార్గదర్శకాలు అవసరం లేదు
- ఈ అంశంలో చట్టబద్ధమైన శూన్యత లేదు

# మే 4న బీజేపీ హ్యాట్రిక్ ఖాయం..

ప్రస్తుతం నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతంలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి విజయం ఖాయమని ప్రధాని నరేంద్ర మోదీ ధీమా వ్యక్తం చేశారు. కేరళ, తమిళనాడు, అసోం, బంగాల్?, కేంద్రపాలిత ప్రాంతం పుదుచ్చేరి ఎన్నికల్లో విజయం తమదేనని పేర్కొన్నారు. బుధవారం బంగాల్? రెండో దశ ఎన్నికల్లో ఓటర్లు అధిక సంఖ్యలో పాల్గొనడాన్ని ఆయన ప్రశంసించారు. ప్రజాస్వామ్య పండుగల్లో ఇది ఒక ముఖ్యమైన రోజు అని అభివర్ణించారు. ఉత్తర్?ప్రదేశ్?లోని హర్దోయ్?లో గంగా ఎక్స్?ప్రెస్? వే ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మోదీ ఈ మేరకు వ్యాఖ్యానించారు. "ప్రజాస్వామ్య పండుగలో ఇవాళ కీలకమైన రోజు. బంగాల్‌లో రెండో దశ పోలింగ్ కొనసాగుతోంది. మొదటి దశ మాదిరిగానే ప్రజలు పెద్ద ఎత్తున ఇళ్ల నుంచి బయటకు వచ్చి ఓటు వేస్తున్నారు. సోషల్ మీడియాలో పొడవైన క్యూల దృశ్యాలు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం బంగాల్‌లో భయరహిత వాతావరణంలో ఎన్నికలు జరుగుతున్నాయి. కానీ, గతంలో అలాంటి పరిస్థితి ఉండేది కాదు. ఇది రాజ్యాంగం, ప్రజాస్వామ్యం బలపడుతుండడానికి నిదర్శనం. రికార్డు స్థాయిలో ఓటింగ్?లో పాల్గొంటున్న ఓటర్లకు నా అభినందనలు" అని ప్రధాని పేర్కొన్నారు.

ఇటీవల జరిగిన బిహార్ అసెంబ్లీ ఎన్నికలు, గుజరాత్ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ-ఎన్‌డీఏ కూటమి ఘన విజయం సాధించిందని ప్రధాని గుర్తు చేశారు. ఈ క్రమంలో వరుసగా మూడో విజయాన్ని కూడా నమోదు చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే, గుజరాత్‌లో మున్సిపాలిటీలు, జిల్లా



పంచాయతీలు, నగర పంచాయతీల్లో 80 నుంచి 85 శాతం స్థానాలను బీజేపీ గెలుచుకుందని కూడా మోదీ చెప్పారు. అయితే, మే 4న వెలువడనున్న అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వికసిత్ భారత్ సంకల్పాన్ని మరింత బలోపేతం చేస్తాయని తెలిపారు. అవి దేశాభివృద్ధి వేగానికి కొత్త శక్తి ఇవ్వనున్నాయని అన్నారు.

మరోవైపు, కాంగ్రెస్, సమాజ్ వాదీ పార్టీలపై ప్రధాని మోదీ తీవ్ర విమర్శలు గుప్పించారు. మహిళా రిజర్వేషన్ కల్పించే నారీ శక్తి బిల్లు ఇరుపార్టీలు వ్యతిరేకించాయని మండిపడ్డారు. ఆ పార్టీలు అభివృద్ధికి, మహిళలకు వ్యతిరేకమన్నారు. ఒకవేళ బిల్లు ఆమోదం పొంది ఉంటే, 2029 ఎన్నికల తర్వాత లోక్?సభ, రాష్ట్రశాసన సభల్లో మహిళలకు రిజర్వేషన్లు లభించేవన్నారు. ఇతర ఏ కేటగిరీలో సీట్లను తగ్గించకుండానే, పెద్ద సంఖ్యలో మహిళలు ఎన్నికై దిల్లీకి చేరుకునేవారని పేర్కొన్నారు. అయితే, సమాజ్ వాదీ పార్టీ, దాని మిత్రపక్షాలు పట్ల యూపీ ప్రభుత్వం అప్రమత్తంగా ఉండాలని వ్యాఖ్యానించారు.

**'గతంలో యూపీని బిమారు రాష్ట్రంగా పిలిచేవారు'**

అలాగే, బీజేపీ హయాంలో జరిగిన ఉత్తర్ ప్రదేశ్ అభివృద్ధి గురించి కూడా ప్రధాని మోదీ ప్రస్తావించారు. ఒకప్పుడు గుంతల రోడ్లకు గుర్తింపు పొందిన ఉత్తర్‌ప్రదేశ్, ఇప్పుడు అత్యధిక ఎక్స్‌ప్రెస్ వేలు కలిగిన రాష్ట్రంగా మారుతోందని తెలిపారు. డబుల్ ఇంజిన్ సర్కార్ వల్ల యూపీ అభివృద్ధిపథంలో సాగుతోందని ప్రధాని తెలిపారు.

"గత ప్రభుత్వాలు హర్దోయ్, ఉన్నావ్ లాంటి జిల్లాల్లో పారిశ్రామిక కారిడారు ఏర్పాటు చేయాలని ఆలోచన చేసేవా? హర్దోయ్ నుంచి కూడా ఎక్స్‌ప్రెస్ వే వెళ్తుందని ఎవరైనా ఊహించారా? ఈ పనులు బీజేపీ ప్రభుత్వంలోనే సాధ్యమవుతాయి. గతంలో యూపీని వెనకబడిన (బిమారు) రాష్ట్రంగా పిలిచేవారు. అదే ఉత్తర్‌ప్రదేశ్ నేడు ఒక ట్రిలియన్ డాలర్ ఆర్థికవ్యవస్థ దిశగా సాగుతోంది. ఇది పెద్ద లక్ష్యమే. దీని వెనుక అంతే పెద్ద సన్నద్ధత కూడా ఉంది. యూపీ వద్ద అసమానమైన శక్తి ఉంది. దేశంలో అతిపెద్ద యువశక్తి యూపీ వద్ద ఉంది. ఈ శక్తితో యూపీని మాన్యుఫాక్చరింగ్ హబ్‌గా మార్చబోతున్నాం. యూపీలో కొత్త ఉద్యోగాలు, పరిశ్రమలు ఏర్పాటవుతాయి. పెద్దఎత్తున వచ్చే పెట్టుబడుల ద్వారా ఆర్థిక ప్రగతి ద్వారాలు తెరుచుకుంటాయి. యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి" అని ప్రధాని పేర్కొన్నారు.

# ప్రభంజనం ఎన్డీయేదే

**ఢిల్లీ:** దేశంలో ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఎగ్జిట్‌పోల్స్ ఫలితాలు విడుదలయ్యాయి. ఈ ఎగ్జిట్ పోల్స్ ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో ఎన్డీయే ప్రభంజనం ఖాయమని తేల్చాయి. మే 4న ఎన్నికల కౌంటింగ్ జరగనుంది. మే 4న ఎన్నికల కౌంటింగ్ జరగాల్సి ఉండగా.. వివిధ సంస్థలు ఓటర్ల నుంచి సేకరించిన అభిప్రాయాల ఆధారంగా ఎగ్జిట్స్ పోల్స్‌ను విడుదల చేశాయి.

తమిళనాడు (మొత్తం: 234)
ఏజెన్సీ: పీపుల్స్ పల్స్
డీఎంకే: 125 -- 145
ఏడీఎంకే: 65 -- 80
టీవీకే (విజయ్): 18 -- 24
ఇతరులు : 2 -- 6

కేరళ (మొత్తం: 140)
ఏజెన్సీ: పీపుల్స్ పల్స్

యూడీఎఫ్: 75 -- 85
ఎల్‌డీఎఫ్: 55 -- 65
బీజేపీ: 0 -- 3
ఇతరులు : 0

అసోం (మొత్తం: 126)
ఏజెన్సీ: యాక్సిస్ మై ఇండియా

బీజేపీ: 88 -- 101
కాంగ్రెస్: 15 -- 36
ఏఐయూడీఎఫ్: 0
ఇతరులు: 0 -- 3

పశ్చిమ బెంగాల్ (మొత్తం: 294)
ఏజెన్సీ: పీపుల్స్ పల్స్

టీఎంసీ: 177 -- 187
బీజేపీ: 95 -- 110
కాంగ్రెస్: 1 -- 3
వాపక్షాలు: 0 -- 1

పుదుచ్చేరి (మొత్తం: 30)
ఏజెన్సీ: పీపుల్స్ పల్స్

ఎన్ఆర్‌సీ: 16 -- 19
కాంగ్రెస్: 10 -- 12
ఇతరులు: 1 -- 2

**అస్సాంలో బీజేపీ సునామీ**

అస్సాంలో బీజేపీ మరో భారీ విజయం సాధించబోతోందని ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు చెబుతున్నాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి హిమంత శర్మ నేతృత్వంలోని ఆ పార్టీ మరోసారి అధికారంలోకి రావచ్చు. యాక్సిస్ మై ఇండియా ఎగ్జిట్ పోల్ ప్రకారం ఆ పార్టీ 88-100 సీట్లు గెలుచుకోగా, కాంగ్రెస్ నేతృత్వంలోని కూటమి 24-36 సీట్లతో సరిపెట్టుకోవచ్చని తెలిపింది.

**పశ్చిమ బెంగాల్**

రెండో దశ పోలింగ్ ముగిసిన తర్వాత ఎగ్జిట్ పోల్స్ ప్రకారం టీఎంసీ, బీజేపీ మధ్య పోటీ కనిపిస్తోంది. అధిక సంఖ్యలో పోలింగ్ శాతం నమోదు కావడం, ముఖ్యంగా మహిళా ఓటర్లు పాల్గొనడం ఫలితాలపై ప్రభావం చూపే అవకాశం ఉందని విశ్లేషకులు చెబుతున్నారు.

**తమిళనాడు**

234 నియోజకవర్గాల్లో ఒకే దశలో జరిగిన ఎన్నికల్లో 82 శాతం పైగా ఓటింగ్ నమోదైంది. ఎగ్జిట్ పోల్స్ ప్రకారం డీఎంకే ఆధిక్యం కొనసాగుతుందని అంచనాలు ఉన్నాయి. అదే సమయంలో టీవీకే విజయ్, బీజేపీ కూడా కొన్ని ప్రాంతాల్లో ప్రభావం చూపే అవకాశం ఉందని సూచనలు వెలువడుతున్నాయి.

**కేరళం**

ఎప్పటిలాగే అధిక ఓటింగ్ నమోదైన కేరళంలో ఎగ్జిట్ పోల్స్ స్పష్టమైన మెజారిటీని చూపడం కష్టం. ఎల్‌డిఎఫ్, యూడిఎఫ్ మధ్య పోటీ తీవ్రంగా ఉందని ఎగ్జిట్ పోల్స్ చెబుతున్నాయి. ఈ రాష్ట్రంలో ఓటర్ల అభిప్రాయం చివరి నిమిషంలో మారే అవకాశం ఉందని విశ్లేషకులు అంటున్నారు.

**అసోం**

85 శాతం పైగా పోలింగ్ నమోదైన అసోంలో బీజేపీ ఆధిక్యం కొనసాగుతుందని ఎగ్జిట్ పోల్స్ సూచిస్తున్నాయి. కాంగ్రెస్, ప్రాంతీయ పార్టీలతో పోటీ ఉన్నప్పటికీ, ఎన్డీఏ బలంగా నిలుస్తుందని అంచనాలు ఉన్నాయి.


**పుదుచ్చేరి**

89 శాతం పైగా పోలింగ్ నమోదైన పుదుచ్చేరి రాష్ట్రంలో బీజేపీ ఆధ్వర్యంలోని ఎన్డీఏ ఆధిక్యం సాధించే అవకాశం ఉందని ఎగ్జిట్ పోల్స్ చెబుతున్నాయి. అధిక ఓటింగ్ ప్రజల రాజకీయ చైతన్యాన్ని ప్రతిబింబిస్తోంది. ఎగ్జిట్ పోల్స్ ప్రకారం బీజేపీ అసోం, పుదుచ్చేరి రాష్ట్రాల్లో బలంగా నిలుస్తోంది. తమిళనాడులో డీఎంకే ఆధిక్యం కొనసాగుతుందని అంచనాలు ఉన్నాయి. పశ్చిమ బెంగాల్‌లో టీఎంసీ--బీజేపీ మధ్య పోటీ, కేరళలో ఎల్‌డిఎఫ్--యూడిఎఫ్ మధ్య పోటీ కనిపిస్తోంది.

# ఉత్తర భారతదేశ నాస్తికుడు శబరిమల ఆలయంలోకి ప్రవేశ హక్కును ఎలా పొందగలడు?

ఉత్తర భారతదేశంలోని నాస్తికుడు శబరిమల ఆలయంలోకి ప్రవేశ హక్కును ఎలా పొందగలడని సుప్రీంకోర్టు బుధవారం ప్రశ్నించింది. ఆలయ ప్రవేశ హక్కుకు సంబంధించిన అంశంపై నిర్ణయం తీసుకునేటప్పుడు, ఆ హక్కును కోరుతున్నది భక్తుడా లేదా నాస్తికుడా అనే విషయాన్ని కూడా పరిశీలించాల్సి ఉంటుందని చెప్పింది. కేరళలోని శబరిమల ఆలయం సహా పలు మతపరమైన ప్రదేశాల్లో మహిళలపై వివక్షకు సంబంధించిన పిటిషన్లపై విచారణ సందర్భంగా తొమ్మిది మందితో కూడిన రాజ్యాంగ ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. ఈ ధర్మాసనంలో భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్‌తో పాటు జస్టిస్‌లు బి.వి. నాగారత్న, జస్టిస్ ఎం.ఎం. సుందరేశ్, జస్టిస్ అహ్సానుద్దీన్ అమానుల్లా, జస్టిస్ అరవింద్ కుమార్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మసిహ్, జస్టిస్ ప్రసన్న బి. వరలే, జస్టిస్ ఆర్. మహాదేవన్, జస్టిస్ జోయ్ మాల్య బాగ్చి ఉన్నారు.

2018 నాటి సుప్రీం తీర్పును సమర్థిస్తున్న బిందు అమ్మిని, కనకదుర్గ అనే ఇద్దరు మహిళల తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది ఇందిరా జైసింగ్, పిటిషనర్లలో ఒకరు షెడ్యూల్డ్ కులానికి చెందిన మహిళ అని, ఆమెను ఆలయ సందర్శన నుంచి నిరోధించడం రాజ్యాంగంలోని ఆర్టికల్ 17 (అంటరానితనం నిర్మూలన)ను ఉల్లంఘించడమే అవుతుందని వాదించారు. కులరహిత హిందువులు శబరిమలలోకి ప్రవేశించవచ్చని, కానీ మహిళలు ప్రవేశించలేరని చెబుతున్నారని వాదించారు. కానీ, ఆర్టికల్ 17 కారణంగా కులంతో సంబంధం లేకుండా పురుషులందరూ ప్రవేశించవచ్చని ఆమె కోర్టుకు చెప్పారు. పిటిషన్?దారులు షెడ్యూల్డ్ కులానికి చెందినది కావడం వల్ల నిరోధించలేదని, కానీ ఆమె 10 నుంచి 50 సంవత్సరాల వయస్సు వర్గానికి చెందినది కావడం వల్లే అడ్డుకున్నారని విన్నవించారు. ఆలయంలోకి ప్రవేశించి ఆరాధించే హక్కు, రాజ్యాంగంలోని ఆర్టికల్ 25(1) ప్రకారం ఒక ప్రాథమిక హక్కు అని



పేర్కొన్నారు. 2018 నాటి తీర్పు వెలువడిన తర్వాతే ఇద్దరు మహిళలు ఆలయానికి వెళ్లారని ఆమె గుర్తు చేశారు.

"ఈ కాలంలో ఒక మహిళ హోదా ఏమిటి ఇది అత్యంత సృజనాత్మకమైన, అత్యంత సంతానోత్పత్తి కలిగిన కాలం కాదా మీరు నన్ను సగం జీవితం గడపమని చెప్పలేరు. 10 నుంచి 50 ఏళ్ల మధ్య జీవించడాన్ని మానేసి, కేవలం 10 ఏళ్ల లోపు లేదా 50 ఏళ్ల తర్వాత మాత్రమే జీవించమంటే అది తీవ్రమైన వంచనకు దారితీస్తుంది. వారు బయటకు వచ్చినప్పుడు, కొందరు సంఘ్ నాయకులు 'శుద్ధీకరణ' (పవిత్రీకరణ) గురించి మాట్లాడారు. నేను ఈ కోర్టులో ఒక పిటిషన్ దాఖలు చేశాను. ఆ సమయంలో తీర్పు పూర్తి స్థాయిలో అమలులో ఉంది. ఆలయం పైకి ఎక్కి 'దర్శనం' చేసుకోగలిగిన ఇద్దరు మహిళలు వీరే. అప్పటి నుంచి మరెవరూ దీనిని సాధించలేదు ఎందుకు ఎందుకంటే ప్రభుత్వం వారికి సహకరించలేదు. పైకి వెళ్లడానికి రక్షణ కల్పించడానికి వారు నిరాకరించారు. నేను ఈ కోర్టులో ఒక పిటిషన్ దాఖలు చేసి, అందులో ఆ మహిళలు ఎవరు, వారు భక్తులేనా, వారు ఏ రాష్ట్రానికి చెందినవారు అనే విషయాలతో సహా అన్ని వాస్తవాలను రికార్డులో ఉంచాను" అని న్యాయవాది జైసింగ్? తెలిపారు.

ఈ క్రమంలోనే స్పందించిన న్యాయమూర్తి జస్టిస్? బీవీ నాగరత్న కీలక వ్యాఖ్యలు చేశారు. "ఈ హక్కును ఎవరు కోరుతున్నారు? ఒక భక్తురాలు ఈ హక్కును కోరుతున్నారా? లేక ఎవరి ప్రేరణతోనో ఒక భక్తురాలు కాని వ్యక్తి దీనిని కోరుతున్నారా? ఈ ఆలయంతో ఎటువంటి సంబంధం లేని ఒక వ్యక్తి ఉత్తర భారతదేశంలో ఎక్కడో ఉన్నారు. ఈ ఆలయం దక్షిణ భారతదేశంలో ఉంది. ఇలాంటి సమయంలో ప్రవేశ హక్కును కోరడం అనే అంశాన్ని కూడా మనం పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది" అని అన్నారు. 2018 సెప్టెంబర్లో 4:1 మెజారిటీ తీర్పుతో 10 నుంచి 50 సంవత్సరాల మధ్య వయస్సు గల మహిళలు శబరిమల అయ్యప్ప ఆలయంలోకి ప్రవేశించకుండా నిరోధిస్తున్న నిషేధాన్ని సుప్రీం కోర్టు ఎత్తివేసింది. శతాబ్దాల నాటి ఈ హిందూ మత ఆచారం చట్టవిరుద్ధం, రాజ్యాంగ విరుద్ధం అని ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం పేర్కొంది.

## అండమాన్‌లో జరుగుతున్నది అభివృద్ధి కాదు

అండమాన్ నికోబార్ దీవుల్లో భారీ ఎత్తున భూకబ్జా, పర్యావరణ విధ్వంసం, పరిపాలనా అవినీతి జరుగుతోందని లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ఆరోపించారు. స్థానిక ఆదివాసీలు, పర్యావరణ పరిరక్షణకు విఘాతం కలుగుతోందని ఆయన పేర్కొన్నారు. వలసదారులకు, గిరిజనులకు సరైన పరిహారం అందడం లేదని అన్నారు. విజయపురంలో మీడియాతో మాట్లాడిన రాహుల్ గాంధీ, "మీ భూములను మీ నుంచి తీసుకుని అదానీ వంటి పెద్ద వ్యాపారవేత్తలకు ఇస్తున్నారు. ఇక్కడ అటవీ హక్కుల చట్టం అమలు కావడం లేదు. వలసదారులకు, గిరిజనులకు సరైన పరిహారం అందడం లేదు. నిశ్శబ్దంగా భారతదేశ వారసత్వాన్ని దోచుకుంటున్నారు" అని ఆరోపించారు. అండమాన్ నికోబార్ ప్రజల సమస్యలను దేశ ప్రజలకు తెలియజేస్తామని, వారి హక్కులను కాపాడేందుకు ప్రయత్నిస్తామని ఆయన అన్నారు.

**అక్కడ నీటి సమస్య కూడా**

అండమాన్‌లో పరిపాలనాపరమైన సమస్యలు ఉన్నాయని ఆరోపిస్తూ, నీటి సమస్య కూడా తీవ్రంగా ఉందని రాహుల్ వ్యాఖ్యానించారు. అలాగే లెఫ్టినెంట్ గవర్నర్ వైపు నుంచి అవినీతి పెరిగిపోయిందని విమర్శించారు. "ఇక్కడ లెఫ్టినెంట్ గవర్నర్ రాజులా వ్యవహరిస్తున్నారు. తనకు నచ్చినట్లు చేస్తున్నారు. ఆయన తన ఇల్లు, కార్యాలయానికి 'లోక్ భవన్' అని పేరు పెట్టుకున్నా, ప్రజలను కలవరు. ప్రజల మాట వినాలి, గౌరవించాలి. ఇది నియంతృత్వం కాదు" అని అన్నారు. "నికోబార్, అండమాన్ దీవులలో జరుగుతున్న దాని గురించి నేను మాట్లాడాలనుకుం టున్నాను. ఇక్కడ హార్మ్యాజ్? గురించి ప్రస్తావించాల్సిన అవసరం లేదు. ఇక్కడి ప్రధాన సమస్య పర్యావరణ దొంగతనం. లక్షల కోట్ల రూపాయల విలువైన చెట్లను దొంగిలిస్తున్నారు. భూములను ఆక్రమిస్తున్నారు. ఇదే ఇక్కడి ప్రధాన సమస్య."

**నిరాశ్రయులవుతున్న స్థానిక ప్రజలు**

మరోవైపు గ్రేట్ నికోబార్‌లో కేంద్రం చేపట్టిన అభివృద్ధి పనుల వల్ల భారీ స్థాయిలో పర్యావరణ విధ్వంసం జరుగుతోందని, స్థానిక ప్రజలు నిరాశ్రయులవుతున్నారని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఈ ప్రాజెక్టును దేశ సహజ, గిరిజన వారసత్వ సంపదకు వ్యతిరేకంగా జరుగుతున్న "అతిపెద్ద కుంభకోణాలలో" ఒకటిగా ఆయన అభివర్ణించారు.

**నికోబార్‌కు రాహుల్ పర్యటన**

తాజాగా రాహుల్ గాంధీ గ్రేట్ నికోబార్‌ను సందర్శించినట్లు ఆయన 'ఎక్స్?' వేదికగా తెలిపారు. అలాగే ఆ ప్రాజెక్టుల వల్ల అడవులు, ఆదివాసీ వర్గాలపై పడుతున్న ప్రభావం పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. "నేను ఈరోజు గ్రేట్ నికోబార్‌లో పర్యటించాను. నా జీవితంలో నేను చూసిన అత్యంత అద్భుతమైన అడవులు ఇవి. తరతరాల జ్ఞాపకాలను నిక్షిప్తం చేసుకున్న చెట్లు, ఎన్నో ఏళ్లుగా పెరిగిన అడవులు ఇవి. ఈ ద్వీపంలోని ప్రజలు- అటు ఆదివాసీలు, ఇటు స్థిరపడిన వారు ఎంతో మంచివారు. కానీ వారి హక్కులను దోచుకుంటున్నారు" అని పేర్కొన్నారు.

**గొడ్డలి వేటుకు సిద్ధంగా ఉన్న లక్షలాది చెట్లు**

ప్రభుత్వం దీనిని 'ప్రాజెక్ట్' అని పిలుస్తోందని, కానీ వాస్తవానికి ఇది ప్రకృతి విధ్వంసమని అన్నారు. "ఇది గొడ్డలి వేటుకు సిద్ధంగా ఉన్న లక్షలాది చెట్లకు గుర్తు. 160 చదరపు కిలోమీటర్ల వర్షారణాన్ని నాశనం చేయనున్నారు. స్థానిక ప్రజల అభిప్రాయాలను పట్టించుకోకుండా వారి నివాసాలను లాక్కుంటున్నారు" అని విమర్శించారు. "ఇది అభివృద్ధి కాదు. అభివృద్ధి పేరుతో జరుగుతున్న విధ్వంసం. గ్రేట్ నికోబార్‌లో జరుగుతున్నది మన కాలంలో దేశ సహజ సంపద, గిరిజన వారసత్వానికి వ్యతిరేకంగా జరుగుతున్న అతిపెద్ద కుంభకోణం. ఘోరమైన నేరం. ఇది ఆగాలి. భారతీయులు నిజాన్ని గుర్తిస్తే, దీన్ని ఆపడం సాధ్యమే" అని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు.

## పాత చట్టాలే చాలు

దేశంలో విద్వేష, రెచ్చగొట్టే ప్రసంగాల విషయంలో సుప్రీం కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ తరహా ప్రసంగాల్ని నియంత్రించడానికి కొత్త చట్టాలేమీ అవసరం లేదని, ఇప్పటికే ఉన్న చట్టాలు సరిపోతాయని వ్యాఖ్యానించింది. విద్వేష, రెచ్చగొట్టే ప్రసంగాలను నియంత్రించేందుకు కొత్త మార్గదర్శకాలు విడుదల చేయాలంటూ పిటిషన్ దాఖలైంది. మతపరమైన, రెచ్చగొట్టే కంటెంట్‌ను అడ్డుకునేలా నూతన మార్గదర్శకాలు విడుదల చేయాలని పిటిషన్‌లో కోరారు. దీనిపై జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం బుధవారం విచారణ జరిపి, తాజా వ్యాఖ్యలు చేసింది. విద్వేష ప్రసంగాల్ని ఆపేందుకు కొత్త మార్గదర్శకాలు అవసరం లేదని తెలిపింది. ఈ అంశంలో చట్టబద్ధమైన శూన్యత లేదని అభిప్రాయపడింది. ఇప్పటికే విద్వేష, రెచ్చగొట్టే ప్రసంగాలపై తగిన క్రిమినల్ అభియోగాలు, నేరాలు, శిక్షలు చట్టాల్లో ఉన్నాయని కోర్టు తెలిపింది. ప్రస్తుతం ఉన్న క్రిమినల్ చట్టాల్లో దీనికి తగిన మార్గదర్శకాలు, శిక్షలు ఉన్నాయని, అవి సరిపోతాయని కోర్టు తెలిపింది. ఈ ప్రసంగాల్ని అడ్డుకునేందుకు కొత్త చట్టాలు అవసరం లేదని కోర్టు అభిప్రాయపడింది. అలాగే, ఈ విషయంలో చట్టాలు చేసి, మార్గదర్శకాలు జారీ చేసే అధికారం రాజ్యాంగపరంగా న్యాయవ్యవస్థకు లేదని వెల్లడించింది. ఈ విషయంలో చట్టాలు చేయాలని వ్యవస్థల్ని కోర్టు ఆదేశించగలదు కానీ, అందులోకి దిగి చట్టాలు చేసే అధికారం కోర్టులకు లేదని తెలిపింది. అందువల్ల ఈ విషయంలో నూతన మార్గదర్శకాలు విడుదల చేయలేమని ప్రకటించింది. విద్వేష ప్రసంగాల్ని అడ్డుకునేందుకు చట్టంలో ఐపీసీ సెక్షన్ల ప్రకారం పలు చట్టాలు అమల్లో ఉన్నట్లు కోర్టు తెలిపింది. మతపరమైన, ప్రజా శాంతికి భంగం కలిగించే వాటిని ఆయా చట్టాలు అడ్డుకుంటున్నాయని కోర్టు చెప్పింది. ఇలాంటి కేసుల విషయంలో పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోవడం వంటివి చేస్తే ఫిర్యాదుదారులు పోలీసు ఉన్నతాధికారుల్ని లేదా న్యాయవ్యవస్థను సంప్రదించాలని సూచించింది.

## ఆ తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దు..
## 12వ తరగతి ఫలితాలపై సీబీఎస్ఈ




ఈ సంవత్సరం తొలిసారిగా సీబీఎస్ఈ 12వ తరగతి సమాధాన పత్రాలను డిజిటల్ మూల్యాంకనం చేస్తున్నారు. ఈ క్రమంలో డిజిటల్ మూల్యాంకన ప్రక్రియలో సాంకేతిక లోపం తలెత్తిందని, దాంతో మూల్యాంకనం ఆలస్యమయ్యే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. సాంకేతిక లోపం తలెత్తడంతో మూల్యాంకన ప్రక్రియ ఆలస్యమయ్యే అవకాశం ఉందంటూ జరుగుతున్న ప్రచారాన్ని బోర్డు ఖండించింది. తాము ప్రవేశపెట్టిన ఆన్ స్క్రీన్ మార్కింగ్ విధానంలో మూల్యాంకన ప్రక్రియ సజావుగా జరుగుతోందని సీబీఎస్ఈ స్పష్టం చేసింది. ఈ అంశంపై సీబీఎస్ఈ పరీక్షల కంట్రోలర్ సన్యం భరద్వాజ్ పీటీఐతో మాట్లాడారు. మే మూడో వారం నాటికి ఫలితాలు విడుదల చేసే అవకాశం ఉన్నట్లు తెలిపారు. కొత్తగా ప్రవేశపెట్టిన విధానంలో సాంకేతిక లోపాలను ఎత్తిచూపుతూ వచ్చిన మీడియా కథనం వాస్తవదూరంగా ఉందన్నారు. ఎవాల్యుయేషన్ ప్రక్రియ గతంలో కన్నా అద్భుతంగా జరుగుతోందని తెలిపారు. ఈ విధానంపై టీచర్లు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని, తమకు సెల్ఫీలు, ఫొటోగ్రాఫ్‌లు, మెసేజ్‌లు పంపుతూ కృతజ్ఞతలు చెబుతున్నట్లు పేర్కొన్నారు. ఎవాల్యుయేషన్ షెడ్యూల్ ప్రకారమే జరుగుతోందని, ఫలితాలను మే మూడో వారం నాటికి విడుదల చేసే అవకాశం ఉందని తెలిపారు. కాగా ఈ విద్యా సంవత్సరం నుంచి బోర్డు కీలక సంస్కరణలకు శ్రీకారం చుట్టింది. 12వ తరగతి సమాధాన పత్రాలను సంప్రదాయ పద్ధతిలో కాకుండా.. తొలిసారిగా 'ఆన్-స్క్రీన్ మార్కింగ్' విధానంలో డిజిటల్‌గా మూల్యాంకనం చేస్తున్నారు. ఈ విధానం వల్ల ఫలితాల ప్రక్రియ వేగవంతం కావడమే కాకుండా పారదర్శకత పెరుగుతుందని బోర్డు వర్గాలు చెబుతున్నాయి.

# విలేఖరి జగన్మోహన్ రెడ్డి హత్యకు నిరసన బి జీలుగుమిల్లి పాత్రికేయులు ఐక్యగర్జన



జీలుగుమిల్లిలో నల్ల బ్యాడ్జీలతో పాత్రికేయుల ధర్నా



**విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయినందున యాజమాన్యం ఆ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకోవాలి.**

**మృతుడి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలి.**

**జర్నలిస్టుల రక్షణ కోసం ప్రత్యేకంగా 'జర్నలిస్టుల రక్షణ చట్టం' తీసుకురావాలి.**

**(జీలుగుమిల్లి /ప్రజాజ్యోతి)** చిత్తూరు జిల్లా వి. కోట 'ఆంధ్రజ్యోతి' విలేఖరి జగన్మోహన్ రెడ్డి దారుణ హత్యను నిరసిస్తూ ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండల కేంద్రంలో పాత్రికేయులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద విలేఖరులందరూ నల్ల బ్యాడ్జీలు ధరించి భారీ ధర్నా నిర్వహించారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ బి. వెంకటేశ్వరరావుకు అందజేశారు. పాత్రికేయుల ప్రధాన డిమాండ్లు: ధర్నా సందర్భంగా సీనియర్ పాత్రికేయులు కోలా రాము మాట్లాడుతూ విలేఖరి జగన్మోహన్ రెడ్డిని అతికిరాతకంగా హతమార్చిన నిందితులను వెంటనే గుర్తించి, వారికి కఠిన శిక్ష పడేలా చూడాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు ప్రభుత్వం ముందు పలు కోర్కెలను ఉంచారు.

**రక్షణ చట్టం:**
జర్నలిస్టుల రక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రత్యేక రక్షణ చట్టాన్ని తీసుకురావాలి.

**ప్రభుత్వ సహాయం:**
మృతుడు జగన్మోహన్ రెడ్డి కుటుంబానికి ప్రభుత్వం రూ. 1 కోటి ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని, అలాగే కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలని కోరారు.

**యాజమాన్యం బాధ్యత:**
విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన తమ సహోద్యోగి కుటుంబానికి ఆంధ్రజ్యోతి యాజమాన్యం రూ. 50 లక్షల ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు.

**కఠిన చర్యలు:**
మీడియా ప్రతినిధులపై దాడులకు పాల్పడే వారిని ఉపేక్షించకుండా, సమాజం భయపడేలా కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు.

?"ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభంగా ఉన్న మీడియాపై దాడులు పెరగడం ఆందోళనకరం. జగన్మోహన్ రెడ్డి కుటుంబానికి న్యాయం జరిగే వరకు మా పోరాటం ఆగదు."
--- పాత్రికేయుల ప్రతినిధులు

?ఈ నిరసన కార్యక్రమంలో పాత్రికేయులు బొంతు రామకృష్ణ, నక్క రవి, జెట్టి రామకృష్ణ, క్రొవ్విడి నాగేంద్రప్రసాద్, చేపల లక్ష్మణ్, తలారి సతీష్, దారా మనోజ్, బొంతు రాంబాబు, కడిమి సాయి, ఒరిగేటి బెంజి, బట్టు సందీప్, గెడ్డం జనార్ధన్, కొప్పుల కృష్ణమోహన్, ఓబిలి శెట్టి రవితేజ, చిత్తపుడి పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విలేఖరి జగన్మోహన్ రెడ్డి హత్యకు నిరసనగా ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో ఆర్డీవోకు వినతి



**గుంతకల్లు ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి):** చిత్తూరు జిల్లా వీకోటలో ఆంధ్రజ్యోతి విలేఖరి జగన్మోహన్ రెడ్డి హత్య ఘటనపై గుంతకల్లు ఏపీయూడబ్ల్యూజే జర్నలిస్టులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం గుంతకల్లు ఆర్డీవో కార్యాల యం ఎదుట నిరసన చేపట్టి, అనంతరం ఆర్డీవో శ్రీనివాసు లకు వినతి పత్రం సమర్పించా రు. ఈ సందర్భంగా ఏపీయూ డబ్ల్యూజే నాయకులు మాట్లాడుతూ, సమాజంలో నాలుగో స్తంభంగా భావించే జర్నలిస్టులపై ఇలాంటి దారుణ హత్యలు జరగడం తీవ్రంగా ఖండనీయమన్నా రు. శ్రీగంధం మాఫియా చేత జర్నలిస్ట్ హత్య చేయడం ప్రజాస్వామ్యానికి ముప్పు అని పేర్కొన్నారు. నిందితు లను చట్టపరంగా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా, మృతుడు జగన్మోహన్ రెడ్డి కుటుంబానికి ప్రభుత్వం తక్షణ సహాయం అందించి, వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవా లని కోరారు.ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే నియోజ కవర్గ అధ్యక్షుడు జి.ఎం. రఫీ, ప్రింట్ మీడియా కార్యదర్శి బి. వెంకటరాముడు,ఎలక్ట్రానిక్ మీడియా పట్టణ అధ్యక్షుడు శ్రీనివాసులు, విశాలాంధ్ర రిపోర్టర్ చిన్న, ఏబీఎన్ రిపోర్టర్ జానకి రాముడు, 6టీవీ రిపోర్టర్ కురబ హరి, అక్షర టైమ్స్ గుమ్మనూరు హరి, సూర్య వెలుగు రిపోర్టర్ ఖాజావలి, అక్షర భూమి రిపోర్టర్ సుబ్బయ్య, న్యూస్ రిపోర్టర్ బోనాల ప్రకాష్, వేదశక్తి రిపోర్టర్ నారాయణ జర్నలిస్టులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు దానవీరశూరకర్ణ

**హైదరాబాద్ :** తాను మారిన మనిషినని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెబుతున్నారని, అయితే ఆయన చెప్పినదాంట్లో నిజం ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఎన్నికలకు ముందు ఆయన దానవీరశూరకర్ణ అయితే, ఎన్నికల తర్వాత కుంభకర్ణుడు అయ్యాడని ఎద్దేవా చేశారు. కల్వకుర్తి నియోజకవర్గానికి చెందిన పలువురు కాంగ్రెస్, బీజేపీలకు నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారుఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, ఎన్నికలకు ముందు ఆయన పాలమూరు బిడ్డ, ఇప్పుడు కనీసం పాలమూరు ప్రాజెక్టును పట్టించుకోని బిడ్డ అని ఎద్దేవా చేశారు. నాగర్ కర్నూలు, పాలమూరులలోనే రైతులు రోడ్డెక్కి ఆందోళనలు చేస్తుంటే సిగ్గనిపించడం లేదా అని మండిపడ్డారు. విద్యుత్ ఇవ్వడం లేదని, గురుకులాల్లో విద్యార్థులు చనిపోతున్నారని, రైతు బంధు ఖాతాల్లో పడటం లేదని, వీటికి ఆయనకు సిగ్గని పించడం లేదా అని ధ్వజమెత్తారు.బీఆర్ఎస్ నాయకులు తిడుతుంటే తనకు పైశాచిక ఆనందం వస్తుందని రేవంత్ రెడ్డి చెబుతుంటే విడ్డూరంగా ఉందని అన్నారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తమ గ్రామాలు, మండలాల్లో ఉండే సమస్యలపై పోరాటం చేయాలని సూచించారు. మరో సంవత్సరం తర్వాత రేవంత్ రెడ్డి చెబితే, కూర్చున్న కుక్క కూడా లేవదని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

## విలేఖరి జగన్మోహన్ రెడ్డి హత్యకు నిరసనగా ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో ఆర్డీవోకు వినతి

**గుంతకల్లు ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి):** చిత్తూరు జిల్లా వీకోటలో ఆంధ్రజ్యోతి విలేఖరి జగన్మోహన్ రెడ్డి హత్య ఘటనపై గుంతకల్లు ఏపీయూడబ్ల్యూజే జర్నలిస్టులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం గుంతకల్లు ఆర్డీవో కార్యాల యం ఎదుట నిరసన చేపట్టి, అనంతరం ఆర్డీవో శ్రీనివాసు లకు వినతి పత్రం సమర్పించా రు. ఈ సందర్భంగా ఏపీయూ డబ్ల్యూజే నాయకులు మాట్లాడుతూ, సమాజంలో నాలుగో స్తంభంగా భావించే జర్నలిస్టులపై ఇలాంటి దారుణ హత్యలు జరగడం తీవ్రంగా ఖండనీయమన్నా రు. శ్రీగంధం మాఫియా చేత జర్నలిస్ట్ హత్య చేయడం ప్రజాస్వామ్యానికి ముప్పు అని పేర్కొన్నారు. నిందితు లను చట్టపరంగా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా, మృతుడు జగన్మోహన్ రెడ్డి కుటుంబానికి ప్రభుత్వం తక్షణ సహాయం అందించి, వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవా లని కోరారు.ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే నియోజ కవర్గ అధ్యక్షుడు జి.ఎం. రఫీ, ప్రింట్ మీడియా కార్యదర్శి బి.



వెంకటరాముడు,ఎలక్ట్రానిక్ మీడియా పట్టణ అధ్యక్షుడు శ్రీనివాసులు, విశాలాంధ్ర రిపోర్టర్ చిన్న, ఏబీఎన్ రిపోర్టర్ జానకి రాముడు, 6టీవీ రిపోర్టర్ కురబ హరి, అక్షర టైమ్స్ గుమ్మనూరు హరి, సూర్య వెలుగు రిపోర్టర్ ఖాజావలి, అక్షర భూమి రిపోర్టర్ సుబ్బయ్య, న్యూస్ రిపోర్టర్ బోనాల ప్రకాష్, వేదశక్తి రిపోర్టర్ నారాయణ జర్నలిస్టులు పాల్గొన్నారు.

# కవిత మర్యాదను పొగట్టుకొన్నారు.



**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర సేన అధ్యక్షురాలు కవిత తన తండ్రి కేసీఆర్‌ను విమర్శించి మర్యాద పోగొట్టుకున్నారని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. కేసీఆర్ ఉద్యమకారుడని, అలాంటి వ్యక్తిని తన మొదటి సమావేశంలోనే విమర్శించడం బాధేసిందని అన్నారు. కవిత తన పార్టీ ప్రకటన సమయంలో పలుమార్లు తనను తాను అమ్మగా చెప్పుకున్నారని, కానీ తండ్రికి విలువ ఇవ్వని ఆమె తెలంగాణకు అమ్మ ఎలా అవుతారని ప్రశ్నించారు.బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, డబ్బులు ఉంటే పార్టీ పెట్టడం పాన్ షాప్ పెట్టినంత సులభమైపోయిందని వ్యాఖ్యానించారు. కవితతో "ఊరు కాలదు, పీరు లేవదు" అని తెలంగాణలోని నానుడిని పేర్కొన్నారు. అన్నమీద ఉన్న కోపాన్ని కవిత తన తండ్రి మీద చూపించడం సరికాదని అన్నారు. ఉద్యమకారుడి బిడ్డగా కవితకు గుర్తింపు ఉందని, కానీ ఆమె పోటీ చేస్తే డిపాజిట్ కూడా రాదని అన్నారు.టీఆర్ఎస్ పేరు మీదే పార్టీ పెట్టడం హాస్యాస్పదమని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో కవితకు క్లీన్ చిట్ రాలేదని ఆయన తెలిపారు. తనకు మంత్రి పదవి అంశంపై కూడా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పందించారు. అధిష్ఠానం తనకు హామీ ఇచ్చిందని అన్నారు. తనను మంత్రివర్గంలోకి తీసుకుంటే ఆ పదవికి తప్పకుండా న్యాయం చేస్తానని అన్నారు.

# నకిలీ విత్తనాలు, నిషేధిత గడ్డి మందుపై ప్రతిష్టమైన చర్యలు.

**ఆదిలాబాద్ :** స్థానిక పోలీస్ ఏఆర్ హెడ్ క్వార్టర్స్ సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ సిబ్బంది అందరితో నెలవారీ నేర సమీక్ష సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో జిల్లా వ్యాప్తంగా నమోదైన నేరాలపై సమగ్రంగా సమీక్ష చేపట్టి, శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకోవలసిన చర్యలపై అధికారులకు జిల్లా ఎస్పీ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ఎండాకాలం నేపథ్యంలో చెరువులు, వాగులు, నదుల వద్ద ఈతకు వెళ్లే యువతకు భద్రతా సూచనలు విస్తృతంగా చేరేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. లోతు తెలియని ప్రదేశాల్లో ఈతకు దిగకూడదని, మద్యం సేవించి నీటిలోకి వెళ్లడం వంటి ప్రమాదకర చర్యలను పూర్తిగా నివారించేలా ప్రజలకు చైతన్యం కల్పించాలని తెలిపారు.నకిలీ విత్తనాలు, నిషేధిత గడ్డి మందుల విక్రయాలపై కఠినంగా పర్యవేక్షణ కొనసాగించాలని, రైతులను మోసం చేసే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భూ వివాదాలకు సంబంధించి సమగ్ర అవగాహనతో, చట్టబద్ధంగా పరిష్కారాలు చూపేలా సిబ్బందికి శిక్షణ అందించారు. పోలీస్ స్టేషన్లలో సిబ్బంది పనితీరు మెరుగుపడేలా ఎస్హెచ్ఓలు పర్యవేక్షణ పెంచాలని, ప్రతి ఒక్కరికీ సమాన విధులు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీటర్లపై నిరంతర నిఘా కొనసాగిస్తూ, నేరాల నియంత్రణలో కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే రాత్రి సమయాల్లో గస్తీ మరింత బలోపేతం చేసి, అసాంఘిక కార్యకలాపాలు, గ్యాంబ్లింగ్ వంటి చట్టవిరుద్ధ చర్యలను, నేరాలను, ఆర్థిక నేరాలను అడ్డుకునేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్లలో సిసిటిఎన్ఎస్, సిడ ఓ, డయల్-100, బ్లూ కోర్ట్, స్టేషన్ రైటర్, రికార్డులు పెండిం గ్స్ లేకుండా సమయానుకూలంగా నవీకరించాలన్నారు. నేరస్తుల ఫింగర్ ప్రింట్లను సేకరించి ఆన్లైన్‌లో నమోదు చేయడం ద్వారా కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలని సూచించారు. గ్రామాల్లో సిసిటివి కెమెరాల ఏర్పాటు కోసం ప్రజలను ప్రోత్సహిస్తూ, వాటి ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. సెక్షన్ ఇన్‌చార్జిల విధులు సక్రమంగా అమలవుతున్నాయో లేదో సీఐ స్థాయి అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. అదనపు ఎస్పీలు (పరిపాలన) పి. మౌనిక , బి. సురేందర్ రావు ఓఎస్డీ, ఉట్నూర్ ఏఎస్పీ రుత్వీక్ సాయి కొట్టే , శిక్షణ ఐపీఎస్ రాహుల్ కాంత్, డీఎస్పీలు పోతారం శ్రీనివాస్, ఎల్. జీవన్ రెడ్డి, కమతం ఇంద్రవర్ధన్ మరియు సిఐలు, ఆర్ ఐ లు, ఎస్ఐలు, డి సి ఆర్ బి, ఎన్ఐబి, ఐటి కోర్, పోలీసు కార్యాలయ సిబ్బంది, జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గన్నవరం ధర్మయ్య సెంటర్‌లో చలివేంద్రం ప్రారంభం

గ్రామపంచాయతీ యంత్రాంగం ఆధ్వర్యంలో ఏర్పాటు




**ఎటపాక, ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి):** రాష్ట్రవ్యాప్తంగా ఎండలు మండుతున్న వేళ అగ్నిగుండంలా మారుతున్న వాతావరణం నుంచి ప్రజలకు ఉపశమనం కల్పించేందుకు ఎటపాక మండలం గన్నవరం గ్రామపంచాయతీ ముందడుగు వేసింది. గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి బి. నాగమణి దిశానిర్దేశంలో బుధవారం గన్నవరం ధర్మయ్య సెంటర్‌లోని సిద్ధి వినాయక ఆలయ ప్రాంగణంలో సచివాలయ సిబ్బంది చలివేంద్రాన్ని అట్టహాసంగా ప్రారంభించారు. వేసవి తీవ్రత దృష్ట్యా గ్రామాల్లో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా, బాటసారులు మరియు కూలీల దాహార్తిని తీర్చడమే లక్ష్యంగా ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. పెరుగుతున్న ఉష్ణోగ్రతల నేపథ్యంలో ప్రజలు వడదెబ్బకు గురికాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సచివాలయ సిబ్బంది కోరారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ జయ, కృష్ణవరం సెక్రటరీ విజయ, వెటర్నరీ అసిస్టెంట్ వెంకన్నబాబు, డిజిటల్ అసిస్టెంట్ అనిల్ కుమార్, పారిశుద్ధ్య కార్మికుడు దుర్గాప్రసాద్‌తో పాటు గ్రామస్తులు కారం జయమ్మ, ఎం. శేఖరం, కె. నరేష్, ఐ. రఘునాథ్, నాగేశ్వరరావు, సావిత్రి తదితరులు పాల్గొన్నారు. వేసవి కాలంలో మూగజీవాలు మరియు బాటసారులకు మంచినీరు అందించడం గొప్ప సేవ అని, గన్నవరం పంచాయతీ తీసుకున్న ఈ చొరవ ఇతర గ్రామాలకు ఆదర్శమని స్థానికులు అభినందించారు.

## మున్సిపల్ సిబ్బందితో కలిసి ఎస్ ఎస్ ట్యాంకును పరిశీలించిన గుమ్మనూరు నారాయణస్వామి



**గుంతకల్లు ఏప్రిల్ 29 ప్రజా జ్యోతి):** గుంతకల్లు తాగునీటి సమస్యపై గుమ్మనూరు నారాయణస్వామి స్పందించి గుంతకల్లు పట్టణంలోని ఎస్ఎస్ ట్యాంక్‌ను మున్సిపల్ అధికారులతో కలిసి స్వయంగా గుమ్మనూరు నారాయణస్వామి పరిశీలిం చారు. ఇటీవలి రోజుల్లో ఎస్ఎస్ ట్యాంక్ ద్వారా వచ్చే త్రాగునీరు ఎర్రగా కనిపిస్తోం దని ప్రజల్లో ఆందోళన వ్యక్త మైన నేపథ్యంలో, సమస్యను సీరియస్‌గా తీసుకుని నేరుగా అక్కడికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. పరిశీలనలో భాగంగా చేసిన పరీక్షల ప్రకారం, నీటి రంగు మారడా నికి కారణం తీవ్ర ఎండలు మరియు శుభ్రపరిచే ప్రక్రియ లో ఉపయోగించే క్లోరిన్ అని అధికారులు వివరించారు. ఈ నీరు పూర్తిగా సురక్షితమైంద ని, తాగడానికి ఎలాంటి హానీ లేదని స్పష్టం చేశారు. ప్రజల తో నేరుగా మాట్లాడిన గుమ్మనూరు నారాయణ స్వామి వారి సందేహాలను నివృత్తి చేస్తూ, మున్సిపాలిటీ అందిస్తున్న త్రాగునీరు పరిశు భ్రంగానే ఉందని భరోసా కల్పించారు. మరికొద్ది రోజుల్లో మరింత శుభ్రంగా, పారదర్శ కంగా నీరు అందించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వేసవి కాలం నేపథ్యంలో ప్రజలు త్రాగునీ టిని జాగ్రత్తగా వినియోగిస్తూ, నీటిని పొదుపు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో మున్సిపాలిటీ అధికారు లు, పట్టణ నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## లోకేష్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే నరేంద్ర వర్మ



**బాపట్ల ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** నాయకత్వం కొత్త దిశలో అడుగులు వేస్తున్న వేళ పార్టీకి నూతన ఊపిరి నింపే బాధ్యతలు స్వీకరించిన నారా లోకేష్ కు బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు శుభాకాంక్షలు తెలిపారు.మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన భేటీలో ఎమ్మెల్యే మర్యాదపూర్వకంగా కలుసుకుని పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా లోకేష్ నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని, యువతలో నూతన ఉత్సాహం నింపుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.రాష్ట్రవ్యాప్తంగా పార్టీ కార్యక్రమాలు మరింత చురుకుగా సాగి ప్రజలకు దగ్గరవుతాయని పేర్కొన్నారు. నాయకత్వానికి తగిన విధంగా కృషి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు.

# పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలి

**– తూర్పుకాపు రాష్ట్ర అధ్యక్షులు, జనసేన నాయకులు మక్కా సాయిబాబునాయుడు**

**– ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు**

**జి.సిగడాం,ప్రజాజ్యోతి న్యూస్ :**ప్రజల కోసం నిరంతరం శ్రమించే నాయకుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ తూర్పుకాపు రాష్ట్ర అధ్యక్షులు, జనసేన నాయకులు మక్కా సాయిబాబు నాయుడు ఆధ్వర్యంలో బుధవారం ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పవన్‌కళ్యాణ్ శస్త్రచికిత్స అనంతరం వేగంగా కోలుకోవాలని సాయిబాబా నాయుడు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మొదలుకొని పలువురు జాతీయ స్థాయి నేతలు, సీఎం చంద్రబాబు నాయుడు సహా ఏపీ మంత్రివర్గం వంటి నేతలు ఆరా తీశారని వివరించారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం శ్రమిస్తున్న పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకుని మరింత ఉత్సాహంతో ప్రజలకు సేవలందించాలని భగవంతుణ్ణి ప్రార్థించారు. గ్రామాలే దేశానికి వెన్నెముక అని నమ్మి గ్రామపంచాయతీల బలోపేతంతోనే నిజమైన అభివృద్ధి సాధ్యమని గ్రామాల అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్న పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో గ్రామ పాలనకు కొత్త దిశ, కొత్త శక్తి లభిస్తోందని వివరించారు. గ్రామాల్లో రహదారులు, తాగునీటి సదుపాయం, పారిశుద్ధ్యం, వీధి దీపాలు వంటి మౌలిక వసతులను విస్తృతంగా అభివృద్ధి చేస్తూ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తున్న గొప్ప పరిపాలనాదక్షుడు పవన్ కళ్యాణ్ అని కొనియాడారు. ప్రజలకు చేరువైన పరిపాలనతో గ్రామ స్వరాజ్య లక్ష్యాన్ని సాధించడానికి కృషి చేస్తూ, ప్రతి గ్రామం అభివృద్ధి పథంలో ముందుకు సాగేందుకు అహర్నిశలు శ్రమిస్తున్న గొప్ప మానవతావాది పవన్ కళ్యాణ్ అని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధి పట్ల ఆయనకు ఉన్న అంకితభావం, దూరదృష్టి నిజంగా ఆదర్శప్రాయమైనవని, ప్రజానాయకుడిగా పవన్ కళ్యాణ్ గ్రామీణ భారతానికి మార్గదర్శిగా నిలుస్తున్నారని గర్వంగా చెప్పుకోవచ్చునని సాయిబాబునాయుడు స్పష్టం చేశారు. పవన్‌కళ్యాణ్ సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి ప్రజల్లోకి రావాలని కోరుతూ 101 టెంకాయలు కొట్టి ఆంజనేయస్వామికి పవన్ కళ్యాణ్ పేరిట ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.




# వీధి కుక్కల దాడిలో 40 గొర్రెలుమృతి, రైతుకు భారీనష్టం



**రామాపురం ఏప్రిల్ 29 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా రామాపురం మండలం సరస్వతిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని హరిజనవాడలో విషాద ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన పిల్లిండ్ల ఆంజనేయులు కుటుంబానికి చెందిన గొర్రెల మందపై వీధి కుక్కల గుంపు దాడిచేసి సుమారు 40 గొర్రెలను చంపివేసింది. గ్రామస్తుల సమాచారం మేరకు ఈ ఘటన రాత్రి సమయంలో జరిగింది. ఒక్కసారిగా కుక్కల గుంపు గొర్రెల మందపై దాడి చేయడంతో పశువులు తీవ్రంగా గాయపడి మృతి చెందాయి. ఉదయం రైతులు గమనించే సరికి 40 గొర్రెలు చనిపోయినట్లు గుర్తించారు. ఈ ఘటనలో గొర్రెల యజమాని పిల్లిండ్ల ఆంజనేయులుకు భారీ ఆర్థిక నష్టం వాటిల్లింది. మృతి చెందిన గొర్రెల విలువ సుమారు రూ. 4 లక్షల నుండి రూ. 5 లక్షల వరకు ఉంటుందని బాధితుడు వాపోయాడు. ఇటీవల గ్రామీణ ప్రాంతాల్లో వీధికుక్కల దాడులు పెరుగుతున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వరుసగా పశువులపై దాడులు జరుగుతుండటంతో తమ జీవనోపాధి ప్రమాదంలో పడుతోందని వారు చెబుతున్నారు. ఈ ఘటనపై గ్రామస్తులు సంబంధిత అధికారులకు సమాచారం అందించి, వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. సంఘటనా స్థలాన్ని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం అన్నమయ్య జిల్లా కార్యదర్శి వంగమల్ల రంగారెడ్డి సందర్శించి బాధితులతో మాట్లాడి జరిగిన విషయం తెలుసుకోవడమైనది. సంఘటనపై రంగారెడ్డి స్పందిస్తూ పేదరైతులకు ఇది కోలుకోలేని దెబ్బ అన్నారు. ఈ దారుణ సంఘటనను మంత్రి రాంప్రసాద్ రెడ్డి, అన్నమయ్య జిల్లా కలెక్టరుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరుగునట్లు చూస్తామన్నారు. స్థానిక అధికారులు పూర్తినష్టాన్ని నివేదికలు తయారుచేసి పైఅధికారులకు పంపాలని, అలాగే బాధిత రైతుకు తక్షణ నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు అన్నయ్య, కదిరప్ప, బాబు, చిన్నప్ప, నాగులయ్య, స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

## చీకట్లో మగ్గుతున్న నెల్లిపాక వీధిలైట్లు వెలగక గ్రామస్తుల అవస్థలు



**ఎటపాక, ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి)** ఎటపాక మండలం నెల్లిపాక గ్రామంలో వీధిలైట్లు మొరాయించడంతో రాత్రివేళ గ్రామం మొత్తం చీకటిమయంగా మారుతోంది. సాయంత్రం 6 గంటలు దాటితే చాలు గ్రామ వీధుల్లో నడవాలంటేనే ప్రజలు జంకుతున్నారు. గత కొన్ని వారాలుగా ఈ సమస్య వేధిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అంధకారంలో ప్రధాన వీధులు గ్రామంలోని ప్రధాన రహదారితో పాటు అంతర్గత రోడ్లలో ఉన్న విద్యుత్ స్తంభాలపై లైట్లు వెలగకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా సాయంత్రం వేళల్లో పిల్లలు, వృద్ధులు, మహిళలు బయటకు రావాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకోవాల్సి వస్తోందని వారు వాపోతున్నారు. చీకటిని ఆసరాగా చేసుకుని అసాంఘిక కార్యకలాపాలు పెరిగే అవకాశం ఉందని, దొంగల భయం కూడా వెంటాడుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాములు, తేళ్ల భయం.. అధికారుల నిర్లక్ష్యం!"స్తంభాలు ఉన్నాయి కానీ లైట్లు వెలగడం లేదు. చీకటి కారణంగా రాత్రిపూట వీధుల్లో పాములు, తేళ్లు తిరుగుతున్నా కనబడటం లేదు. అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా ఫలితం శూన్యం" అని స్థానిక రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులు చదువుకోవడానికి, కూలీలు పనుల నుండి ఇంటికి రావడానికి, అత్యవసర సమయాల్లో ఆసుపత్రికి వెళ్లాలన్నా కనీసం దారి కనిపించని పరిస్థితి నెలకొంది. త్వరలో వర్షాకాలం ప్రారంభం కానున్న నేపథ్యంలో, ఈ సమస్య మరింత జటిలం కాకముందే గ్రామ పంచాయతీ అధికారులు, విద్యుత్ శాఖ సిబ్బంది స్పందించాలని స్థానికులు కోరుతున్నారు. తక్షణమే మొరాయిస్తున్న వీధిలైట్లకు మరమ్మతులు చేపట్టి, గ్రామాన్ని అంధకారం నుండి విముక్తి చేయాలని నెల్లిపాక గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## పాత్రికేయుడి హత్యపై ఆగ్రహం బాపట్లలో జర్నలిస్టుల నిరసన



**బాపట్ల ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి)** చిత్తూరు జిల్లా వి.కోటలో ఏబీఎన్ ఆంధ్రజ్యోతి విలేఖరి జగన్మోహనరెడ్డి హత్యను తీవ్రంగా ఖండిస్తూ బాపట్లలో పాత్రికేయులు బుధవారం ఆందోళనకు దిగారు. ఈ ఘటనను అత్యంత దారుణంగా పేర్కొంటూ, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు రాంబాబు ఆధ్వర్యంలో, బాపట్ల జర్నలిస్టు వెల్ఫేర్ అసోసియేషన్ సహకారంతో నిర్వహించిన నిరసన ర్యాలీలో పలువురు పాత్రికేయులు పాల్గొన్నారు. పట్టణంలోని ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించి, నినాదాలు చేస్తూ సంఘటనపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ డా. వి. వినోద్ కుమార్, ఎస్పీ బి. ఉమామహేశ్వర్లకు వేర్వేరుగా వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ, దేశంలో జర్నలిస్టులపై దాడులు పెరుగుతున్న నేపథ్యంలో ప్రత్యేక రక్షణ చట్టం అవసరమని అన్నారు. జగన్మోహనరెడ్డి హత్య కేసులో నిందితులను వెంటనే అరెస్ట్ చేసి, కఠిన శిక్షలు విధించాలని డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శి మేదా శ్రీనివాసరావు మాట్లాడుతూ, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. పాత్రికేయుల భద్రతకు స్పష్టమైన విధానాలు తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఎస్పీలు స్పందిస్తూ, పాత్రికేయులకు భద్రత కల్పించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని, ఏ సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని హామీ ఇచ్చారు. ఈ నిరసనలో ఐజేయూ సభ్యుడు సురేష్, గౌరవాధ్యక్షుడు ఉమామహేశ్వరరావు, పాత్రికేయులు వెంకట్, బాబు, రెడ్డి సుబ్బారావు, నవీన్, ధనరాజు, చెన్నకేశవరెడ్డి, ఉదయచంద్రరావు, వెంకట్రావు, రాజా అంబేద్కర్, శ్రీకాంత్, గణేష్ శ్యామ్, చందీ, ప్రతాప్, స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు. పాత్రికేయుల ఐక్యతతో న్యాయం సాధిస్తామని, ఇలాంటి దాడులకు కట్టడి చేయాలని పాల్గొన్నవారు స్పష్టం చేశారు.

## మే 5వ తేదీన రణస్థలంలో మెగా జాబ్ మేళా.



**ప్రజాజ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్. పాతపట్నం** శ్రీకాకుళం,రణస్థలం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మే 5వ తేదీన రణస్థలంలోని శ్రీ సాయి డిగ్రీ కళాశాల ప్రాంగణంలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎచ్చెర్ల నియోజకవర్గ పరిధిలో జరిగే ఈ మేళాలో టాటా ఎలక్ట్రానిక్స్, స్నైడర్ ఎలక్ట్రిక్, మ్యాన్‌కైండ్ ఫార్మా వంటి 14 ప్రముఖ ప్రైవేట్ కంపెనీలు పాల్గొని సుమారు 675 ఖాళీలను భర్తీ చేయనున్నాయి. పదో తరగతి నుంచి డిగ్రీ, బీటెక్ చదివిన 18–30 ఏళ్ల మధ్య వయసున్న యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఎంపికైన వారికి శ్రీకాకుళం, విశాఖపట్నం, హైదరాబాద్, చెన్నై వంటి నగరాల్లో ఉద్యోగ అవకాశాలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు. అభ్యర్థులు ముందుగా వెబ్‌సైట్‌లో పేరు నమోదు చేసుకోవాలని, ఇంటర్వ్యూ రోజున ఉదయం 9 గంటలకే విద్యార్హత పత్రాలు, ఆధార్, రెజ్యూమే, ఫోటోలతో హాజరుకావాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఉరిటి సాయికుమార్ సూచించారు. ఎంపికైన వారికి పోస్టును బట్టి నెలకు రూ. 10,000 నుండి రూ. 25,000 వరకు వేతనం ఉంటుందని, కొన్ని కంపెనీలు ఉచిత వసతి, భోజన సౌకర్యాలు కూడా కల్పిస్తాయని తెలిపారు. ఇతర వివరాలకు 8317652552 నంబరును సంప్రదించాలని కోరారు.

## సిపిఎస్ విధానాన్ని రద్దు కొరకు మహా సంకల్ప గర్జనను విజయవంతం చేయండి

**రాష్ట్ర రాష్ట్ర మైనారిటీ కన్వీనర్ మజ హరుల్ హక్ పిలుపు**



**కడప ఏప్రిల్ 29 ప్రజా జ్యోతి** సిపిఎస్ రద్దు కోరుతూ పాత పెన్షన్ పునరుద్ధరణ చేయాలని ఏకైక డిమాండ్ తో మే ఒకటిన నిర్వహించ తలపెట్టిన మహాసంకల్ప గర్జనను ప్రగతిశీల రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం నాయకులు అందరూ జయప్రదం చేయాలని రాష్ట్ర రాష్ట్ర మైనారిటీ కన్వీనర్ మజ హరుల్ హక్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర రాష్ట్ర మైనారిటీ కన్వీనర్ మజ హరుల్ హక్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఒక సంవత్సరం లోపల సిపిఎస్ విధానానికి విధానాన్ని రద్దుచేసి సమస్యకు పరిష్కారం చూపగలమని ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టి నేటికీ సిపిఎస్ అంశం తెలియనట్లు నటిస్తున్నారని అన్నారు. అందుకనే మే ఒకటిన ఉదయం 9.30 నిముషములకు కడప ఎర్రముక్కపల్లి వాజపేయి సర్కిల్ నుండి మొదలయ్యే ర్యాలీకి పెద్దఎత్తున ఉద్యోగ ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. రాష్ట్ర రాష్ట్ర మైనారిటీ కన్వీనర్ మజ హరుల్ హక్ ప్రగతిశీల రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం

## నవ శకానికి నాంది శ్రీ నారా లోకేష్ బాబు

**ప్రజల పక్షాన పోరాడుతూ ప్రజలే నా సర్వస్వం నా ప్రాణాలే ప్రజల కోసం అని ముందుకు వెళు_న్న భావితరాల భవిష్యత్తు నాయకుడు. శ్రీ నారా లోకేష్ బాబు**

**తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు మధ్య వారధిగా కార్యనిర్వాహక అధ్యక్ష స్థానంలో యువ సారథిగా బాధ్యతలు స్వీకరిస్తున్న శ్రీ నారా లోకేష్ బాబు గారికి హృదయపూర్వక శుభాకాంక్షలు**

**గాజుల ఖాదర్ బాషా.తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు**



**రాయచోటి ఏప్రిల్ 29 ప్రజా జ్యోతి** విద్య విలువలు తెలిసిన మంత్రివర్యులు ఆంధ్ర రాష్ట్ర ప్రజల ఆశాజ్యోతి యువతకు రథసారథి ప్రజా సంక్షేమమే పరమావధిగా నిరంతరం శ్రమిస్తున్న నాయకుడు విద్యార్థుల భవిష్యత్తు కొరకు నిరుద్యోగుల భవిష్యత్తు కొరకు వారు సంతోషంగా ఉండాలని ఎనలేని కృషి చేస్తున్న నాయకుడు నవ శకానికి నాంది పలుకుతున్న నాయకుడు శ్రీ నారా లోకేష్ బాబు అని గాజుల ఖాదర్ బాషా పేర్కొన్నారు. ఈరోజు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు తీసుకుంటున్న మా ప్రియతమ నాయకులు నారా లోకేష్ బాబు గారికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

## వీకోట ఆంధ్రజ్యోతి విలేకరి జగన్మోహన్ రెడ్డి గారి హత్య అత్యంత పాషవికం

**జగన్మోహన్ రెడ్డి నిందితులను తెలుగుదేశం ప్రభుత్వం వదిలిపెట్టదు**

**జగన్మోహన్ రెడ్డి కుటుంబాన్ని ప్రభుత్వం అండగా ఉంటుంది**

**గాజుల ఖాదర్బాషా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు**




**రాయచోటి ఏప్రిల్ 29 ప్రజా జ్యోతి** వీ.కోట ఆంధ్రజ్యోతి జగన్మోహన్ రెడ్డి గారి హత్య అత్యంత పాశవికమని గాజుల ఖాదరబాషా పేర్కొన్నారు బుధవారం నాడు పాత్రికేయుల ఆధ్వర్యంలో జరిగిన క్యాండిల్ ర్యాలీలో పాల్గొని గాజుల ఖాదర్ బాషా మాట్లాడుతూ.. పలమనేరు నియోజకవర్గ వీకోట మండల ఆంధ్ర జ్యోతి విలేకరి జగన్మోహన్ రెడ్డి గారు దారుణ హత్యకు గురి కావడం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభం విలేకరి అని జరిగిన హత్యకు గాజుల ఖాదర్ బాషా తీవ్రంగా ఖండించారు నిందితులు ఎంతటి వారైనా కూడా తెలుగుదేశం ప్రభుత్వం వెంటనే వారిని కఠినంగా శిక్షించాలని పోలీసులకు ఆదేశించడం కూడా జరిగిందని తెలిపారు వారి కుటుంబానికి తెలుగుదేశం ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు జగన్ గారి కుటుంబ సభ్యులకు గాజుల ఖాదర్బాషా ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# నంద్యాల జిల్లా పట్టణ కేంద్రంలో అర్ధరాత్రి ఆకస్మిక తఖీలు చేసిన జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాణ్ ఐపియస్

## అసాంఘిక ,చట్ట వ్యతిరేక కార్యకలాపాల నియంత్రణే లక్ష్యం

## నిరంతరం అప్రమత్తంగా ఉంటూ గస్తీ నిర్వహించాలని సిబ్బందికి ఆదేశాలు జారీ

**నంద్యాల ఎప్రిల్ = 29 ప్రజాజ్యోతి** నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాణ్ ఐపియస్ జిల్లా పట్టణ కేంద్రంలో ఆకస్మికంగా తనిఖీలు చేపట్టడం జరిగింది. నంద్యాల జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా, అసాంఘిక కార్యకలాపాల కు అడ్డుకట్ట వేయడమే లక్ష్యంగా అర్ధరాత్రి పట్టణంలోని బొమ్మలసత్రం,రైల్వే స్టేషన్, నూనెపల్లి, సాయిబాబా నగర్, గవర్నమెంట్ హాస్పిటల్ పరిసర ప్రాంతాలలో,హరిజనవాడ రైల్వే ట్రాక్, ఆటోనగర్ మొదలగు ప్రాంతాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.

**క్షేత్రస్థాయి పరిశీలన:** అర్ధరాత్రి వేళలో పట్టణంలోని ప్రధాన కూడళ్లు, అనుమానిత ప్రాంతాలు మరియు శివారు ప్రాంతాలను ఎస్పీ గారు స్వయంగా సందర్శించి భద్రతా పరిస్థితులను సమీక్షించారు.

చట్టవ్యతిరేక, అసాంఘిక పనులకు పాల్పడే వారిపై మరియు మాదకద్రవ్యాల పై నిఘా ఉంచుతూ రాత్రి వేళల్లో అనవస రంగా తిరిగే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. నేరాల నియంత్రణలో భాగంగా విస్తృత తనిఖీలు చేపట్టడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.ప్రజలకు ఎలాంటి భయం లేకుండా పోలీసులు నిరంతరం ప్రజలకు అందుబాటు లో ఉంటూ రక్షణ కల్పించాలని అధికారులను ఆదేశించారు.



**సిబ్బందికి దిశానిర్దేశం:** విధుల్లో అలసత్వం వహించకూడదని, గస్తీని మరింత ముమ్మరం చేయాలని, క్షేత్రస్థాయిలో రౌడీ షీటర్లు, నేరచరిత్ర గల వారి కదలికలపై తనిఖీలు నిర్వహించాలని, ముఖ్యమైన ప్రాంతాలలో ఏర్పాటుచేసిన పాయింట్ లలో సంతకాలు చేయడంతో పాటు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ గస్తి నిర్వహించాలని అధికారులకు మరియు పోలీస్ సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.జిల్లాలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారు ఎంతటి వారైనా వదిలిపెట్టబోమని, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

## ఉద్యోగ మేళాకు సంబంధించి గోడ ప్రతులను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్.



**నిర్మల్ :** ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా, యువతకు ఉద్యోగ కల్పన కొరకు ఏర్పాటు చేసిన జాబ్ మేళా గోడ ప్రతులను జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో, బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 6వ తేదీన ఆదిలాబాద్ లో ఏర్పాటు చేయనున్న జాబ్ మేళాలో అర్హులైన నిరుద్యోగ యువత పాల్గొనవచ్చునని అన్నారు. పోస్టర్ లోని క్యూఆర్ కోడ్ స్కాన్ చేయడం ద్వారా లేదా వెబ్ సైట్ ద్వారా తమ పేరును నమోదు చేసుకోవచ్చునని అన్నారు. నిరుద్యోగ యువతి, యువకులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ గోడప్రతుల ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల మేనేజర్ నరసింహారెడ్డి, యువజన క్రీడల అధికారి శ్రీకాంత్ రెడ్డి, ఉపాధి కల్పన అధికారి విజయలక్ష్మి, తదితరులు ఉన్నారు.

## ధాన్యం కొనుగోలు సెంటర్‌ను ఆకస్మితంగా తనిఖీ చేసిన అదనపు జిల్లా కలెక్టర్

**మెదక్ :** పక్కాగా జనగణన జరగాలని , ధాన్యం సేకరణ సజావుగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ నగేష్ సిబ్బందికి సూచించారు. బుధవారం రోజున నిజాంపేట మండల కేంద్రంలో జనగణన తీరును డోర్ టు డోర్ తిరిగి పరిశీలించారు. అనంతరం ప్యాక్స్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నాగేష్ మాట్లాడుతూ.. జనగణను పూర్తిస్థాయిలో నిర్వహించి ప్రజల నుంచి పూర్తి సమాచారాన్ని రాబట్టాలని, జనగణనలో ప్రజలందరినీ భాగస్వామ్యం చేయాలని సిబ్బందికి సూచించారు. అనంతరం ప్యాక్స్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి తూకం ప్రక్రియను పరిశీలించారు. సరిగా తూకం వేయాలని, సజావుగా ధాన్యం కొనుగోలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## డ్రగ్స్‌కు దూరంగా.. చదువుకు దగ్గరగా ఉండాలి

**ఆదిలాబాద్ :** బాలల రక్షణ, వారి ఉజ్వల భవిష్యత్తును కాపాడటం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ రాజర్షి షా స్పష్టం చేశారు. మంగళవారం జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయంలో 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా టీనేజ్ గర్భాల నివారణ, ఎలోప్‌మెంట్, డ్రగ్స్ నివారణ పై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, యువత "డ్రగ్స్‌కు దూరంగా – చదువుకు దగ్గరగా" ఉంటూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు.

## తెలుగుదేశం పార్టీ పొలిటి బ్యూరో సభ్యునిగా బీసీ జనార్ధన్ రెడ్డి ప్రమాణస్వీకారం



**నంద్యాల( బనగానపల్లె ) ప్రజాజ్యోతి** తెలుగుదేశం పార్టీ పొలిటి బ్యూరో సభ్యునిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మౌలిక సదుపాయాలు పెట్టుబడులు మరియు రోడ్లు భవనాల శాఖ మాత్యులు, మరియు బనగాన పల్లె శాసనసభ్యులు అయినా శ్రీ బీసీ, జనార్ధన్ రెడ్డి గారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవనీయులు పెద్దలు శ్రీ నారా చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీలో పోలిటి బ్యూరో సభ్యునిగా నియమించి ప్రమాణ స్వీకారం చేయించడం పట్ల నంద్యాల జిల్లా విజిలెన్స్ అండ్ కమిటీ సభ్యులు కోవెలకుంట్ల మండలం భీమునిపాడు గ్రామ నివాసి అయినా భో ధనం బాల నాగన్న హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ బీసీ జనార్ధన్ రెడ్డి 2011 నవంబర్ నెలలో పార్టీలో చేరి, పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడంతో బనగానపల్లె నియోజకవర్గం లో తెలుగుదేశం జెండా 2014 మరియు 2024 లో పార్టీ అఖండ మెజార్టీ తీసుకురావడానికి ప్రధాన కారకుడు అయ్యాడని భో జనం బాల నాగన్న అన్నారు. అంతేకాకుండా పార్టీలో క్రమం తప్పకుండా అహర్నిశలు పార్టీ పెద్దల కోసం మరియు పార్టీల కోసం తన సొంతం డబ్బులు వెచ్చించి ముందుండి నిలిచిన మహానుభావుడని ఆయన కొనియా డారు. తెలుగుదేశం పార్టీకి ఇలాంటి నాయకులు ఉండడం పట్ల పార్టీకి నష్టం ఉండదని కూడా ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# హోళగుంద వ్యక్తిని కర్ణాటకలో హత్య చేసిన దుండగులు





**హోళగుంద, ఏప్రిల్ 29, ప్రజా జ్యోతి న్యూస్ –** హోళగుంద గ్రామానికి చెందిన జప్రుల్లా అనే వ్యక్తి అదృశ్యం కేసు విషాదాంతమైంది. గత కొన్ని రోజులుగా కనిపించకుండా పోయిన జప్రుల్లాను కొందరు వ్యక్తులు పథకం ప్రకారం బళ్లారికి పిలిపించి హత్య చేసినట్లు పోలీసుల విచారణలో తేలింది. ఈ కేసుకు సంబంధించి ఆలూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రవిశంకర్ రెడ్డి తెలిపిన వివరాల మేరకు హోళగుందకు చెందిన జప్రుల్లా కనిపించడం లేదని అతని తల్లి ప్యారిమా ఫిర్యాదు చేయడంతో, ఈ నెల 21న హోళగుంద పోలీస్ స్టేషన్‌లో 'మ్యాన్ మిస్సింగ్' కేసు నమోదైందన్నారు. అప్పటి నుండి పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారన్నారు.దర్యాప్తులో భాగంగా పోలీసులు ఈ నెల 28 న కె.షారుఖ్ ఖాన్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించగా విస్తుపోయే నిజాలు బయటపడ్డాయన్నారు.ఈ నెల 7వ తేదీనే జప్రుల్లాను నిందితులు బళ్లారికి పిలిపించుకున్నారనీ,బళ్లారి ఊరి బయట ఉన్న హోస్పేట రోడ్డులోని మహదేవా డాబా సమీపంలో గల చెట్ల పొదల్లో జప్రుల్లాను దారుణంగా హత్య చేశారని తెలిపారు.ప్రాథమిక విచారణ ప్రకారం, డబ్బు లావాదేవీలు మరియు ఇతర వ్యక్తిగత కారణాల వల్లే ఈ హత్య జరిగినట్లు ప్రాథమిక విచారణలో తేలిందని తెలిపారు.ఈ కేసులో ప్రధాన నిందితుడైన షారుఖ్ ఖాన్‌ను అరెస్ట్ చేసి,29 న కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించామన్నారు.ఈ హత్యలో ఇంకా కొంతమంది పాల్గొన్నట్లు సమాచారం ఉండటంతో, మిగిలిన నిందితులను కూడా త్వరలోనే అదుపులోకి తీసుకుంటామని,వారందరినీ అరెస్ట్ చేసిన తర్వాత ఈ హత్యకు సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడిస్తామని ఆలూరు సి.ఐ.రవిశంకర్ రెడ్డి మీడియాకు తెలియజేశారు.

## ఎదురురు ప్రతాప్ రెడ్డి ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే వై. వెంకటరామి రెడ్డి



**గుంతకల్లు ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి):** అనంతపురం టౌన్ 5వ క్రాస్ లో ఉన్న పావని హిస్పిటల్ లో పామిడి మండ లంకు సంబందించిన వైస్సార్సీపీ నాయకులు ఎదురురు ప్రతాప్ రెడ్డి బైక్ ప్రమాదంలో గాయపడి ఐసీయూ లో చికిత్స పొందు తూన్న విషయం తెలుసుకున్న వైస్సార్సీపీ గుంతకల్లు నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు వై.వెంకటరామి రెడ్డి బుధవారం అనంతపురం పావని హాస్పిటల్ కు వెళ్లి ఎదురురు ప్రతాప్ రెడ్డి ని పరామ ర్శించటం జరిగింది. అదేవిదంగా వారి కుటుంబ సభ్యులతో మాట్లాడం జరిగింది. అనంతరం డాక్టర్ తో మాట్లాడి మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు.

## భాస్కరరావుకు కోన ఘన నివాళులు



**బాపట్ల ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల పట్టణం భీమవారిపాలెం సెంటర్‌లో నిర్వహించిన కీర్తిశేషులు పర్వతరెడ్డి భాస్కరరావు (బాపట్ల కాపు సేవా సంఘం గౌర వాధ్యక్షులు) సంతాప సభలో ప్రముఖులు పాల్గొని ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి స్వర్గీయ భాస్కరరావు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, ఆయన సేవలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో బాపట్ల వైస్సార్సీపీ పట్టణ అధ్యక్షుడు కాగిత సుధీర్ బాబు, మండల అధ్యక్షుడు మరుప్రోలు ఏడుకొండల రెడ్డి, సీనియర్ నాయకులు ఇనపగోళ్ళ రంగారావు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తాంద్ర సాంబశివరావు, సీనియర్ నాయకుడు ఉమ్మారెడ్డి వెంకట రామారావు, బాపట్ల కాపు సేవా సంఘం అధ్యక్షుడు ఇక్కుర్తి శ్రీనివాసరావు, కాపు పెద్దలు సుంకర శేషగిరి రావు, చలికొండ వెంకట కృష్ణారావు, దూళ్ళ వెంకటేశ్వర్లు, పసుపులేటి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.వక్తలు మాట్లాడుతూ భాస్కరరావు సామాజిక సేవలో విశిష్ట పాత్ర పోషించారని, కాపు సంఘ అభివృద్ధికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగడం ద్వారానే నిజమైన నివాళి అవుతుందని పేర్కొన్నారు.

## దేవర మహోత్సవంలో పాల్గొన్న కాటసాని రామిరెడ్డి



**బనగానపల్లె( సంజామల) ప్రజాజ్యోతి** సంజామల మండలం నొస్సం గ్రామ దేవర మహోత్సవ కార్యక్రమానికి హాజరు అయి అమ్మవారిని దర్శించు కుని విందు కార్యక్రమానికి హాజరు అయిన బనగానపల్లె మాజీ శాసన సభ్యులు కాటసాని రామిరెడ్డి అవుకు మండలం వైఎస్ఆర్సిపి కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి పాల్గొన్న జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ మల్కిరెడ్డి వెంక టసుబ్బారెడ్డి, గుండం సూర్యప్రకాశ్ రెడ్డి, సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, పోచా శీలా రెడ్డి, సంజామల మండలం ఎంపీపీ పోచా రమాదేవి, అంబటి రవి రెడ్డి, భీమిరెడ్డి ప్రతాపరెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు

## పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాసిన విద్యార్థులకు ముందస్తుగా శుభాకాంక్షలు తెలిపిన ఎంఈఓ లు

**గుంతకల్లు ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి):** నేడు ఉదయం 11 గంటలకు పదవ తరగతి పరీక్ష ఫలితాలు వెలువడనున్న నేపథ్యంలో ఫలితాలు ఎలా ఉన్నా మార్కులు తక్కువ వచ్చిన విద్యార్థులు ఎవరూ కూడా ఆందోళన చెందవలసిన అవసరం లేదు. ఫలితాలలో పాసైన ఫెయిల్ అయిన స్వీకరించడానికి మానసికంగా సిద్ధంగా ఉండండి అని ఎంఈఓ మస్తాన్ రావ్, సుబ్బరాయు డు విద్యార్థులకు తెలిపారు. వారు మాట్లాడుతూ విద్యార్థి దశలో పరీక్షలు కేవలం ఒక భాగం మాత్రమే. ఇవే జీవితం కాదు కనుక ఫెయిల్ అయిన టువంటి విద్యార్థులు కూడా ఆందోళన చెందకుండా వెంటనే సప్లమెంటరీ పరీక్షలు ఉంటాయి. కనుక వాటికి సంసిద్ధులు కావాల్సిందిగా తెలియజేస్తున్నారు. ఇదే విషయాన్ని ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు కూడా విద్యార్థులకు తెలియజేసి వారిలో మనోధైర్యాన్ని కలిగించ వలసిందిగా తెలిపారు.

## డ్రగ్స్‌కు దూరంగా.. చదువుకు దగ్గరగా ఉండాలి

**ఆదిలాబాద్ :** బాలల రక్షణ, వారి ఉజ్వల భవిష్యత్తును కాపాడటం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ రాజర్షి షా స్పష్టం చేశారు. మంగళవారం జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయంలో 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా టీనేజ్ గర్భాల నివారణ, ఎలోప్‌మెంట్, డ్రగ్స్ నివారణ పై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, యువత "డ్రగ్స్‌కు దూరంగా – చదువుకు దగ్గరగా" ఉంటూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. మత్తు పదార్థాల సరఫరాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. టీనేజ్ గర్భాలు, బాల్య వివాహాల వల్ల బాలికల ఆరోగ్యం, భవిష్యత్తు దెబ్బతింటుందని, ఇలాంటి అనర్థాలపై గ్రామ స్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థులు ప్రేమ వ్యవహారాలు, కేసుల బారిన పడకుండా పాఠశాలల్లో ప్రత్యేక కౌన్సెలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆపదలో ఉన్న బాలల కోసం 24 గంటలూ అందుబాటులో ఉండే 1098 చైల్డ్ హెల్ప్‌లైన్‌ను వినియోగించుకోవాలని కోరారు. అనంతరం ఇంటర్మీడియేట్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కలెక్టర్ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి మిల్కా, రిమ్స్ డైరెక్టర్.డా.జైసింగ్ రాథోడ్, డా. సాధన,ప్రిన్సిపల్ లలిత, ఇతర అధికారులు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## భైంసాలో చలివేంద్రం ప్రారంభం

**నిర్మల్–భైంసా :** వేసవి వేడి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించే ఉద్దేశంతో పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్ రావుల సువర్ణ పోశెట్టి ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వేసవిలో ప్రజలకు చల్లని తాగునీరు అందించడం సేవా కార్యక్రమాల్లో అత్యంత ముఖ్యమని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దత్తాత్రి,కౌన్సిలర్లు,స్థానిక నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణాను పూర్తి స్థాయిలో నిర్మూలించాలి

### జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

**నిర్మల్ :** ఇసుక అక్రమ రవాణాను పూర్తి స్థాయిలో నిర్మూలించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఇసుక అక్రమ రవాణా సహా పలు రెవెన్యూ అంశాలపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో ఇసుక అక్రమ త్రవ్వకాలు, రవాణాను అరికట్టాలన్నారు. అధికారులు ఇసుక అక్రమ రవాణాపై నియంత్రణ ఉంచాలని పేర్కొన్నారు. నిబంధనల ప్రకారం మాత్రమే ఇసుక అమ్మకాలు జరగాలని అన్నారు.

# రాష్ట్రస్థాయిలో మెరిసిన ఏజెన్సీ ఆణిముత్యం మోదుగు జయరామకృష్ణ

**సీబీఎస్ఈ ఫలితాల్లో 'స్టేట్ ఫస్ట్' ర్యాంక్**

**విద్యార్థికి లాప్‌టాప్ అందజేసిన జిల్లా కలెక్టర్, చింతూరు ఐటీడీఏ పీఓ**

**ఆర్థిక సాయం ప్రకటించిన ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి**








**ఎటపాక, ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి):** మారుమూల ఏజెన్సీ ప్రాంత విద్యార్థులు సంకల్పం చేస్తే అసాధ్యం ఏదీ లేదని పోలవరం జిల్లా ఎటపాక మండలం గన్నవరం గ్రామానికి చెందిన విద్యార్థి మోదుగు జయరామకృష్ణ నిరూపించాడు. తాజాగా విడుదలైన సీబీఎస్ఈ పదో తరగతి ఫలితాల్లో ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థిగా రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం సాధించి అద్భుత ప్రతిభ కనబరిచాడు. గన్నవరం గ్రామానికి చెందిన మోదుగు పెరమయ్య, రజిత దంపతుల కుమారుడైన జయరామకృష్ణ చిన్ననాటి నుంచే చదువుపై ఆసక్తి పెంచుకొని కష్టపడి ఈ విజయాన్ని అందుకున్నాడు. రాష్ట్రస్థాయి ఏకలవ్య పాఠశాలల విభాగంలో స్టేట్ ఫస్ట్ సాధించడమే కాకుండా, జిల్లా వ్యాప్తంగా ఉన్న సీబీఎస్ఈ పాఠశాలలన్నింటిలో జిల్లా టాపర్‌గా నిలిచి ప్రత్యేక గుర్తింపు పొందాడు. విద్యార్థి సాధించిన ఈ అసాధారణ విజయాన్ని గుర్తించి పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్, చింతూరు ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ శుభం నోక్వాల్ ప్రత్యేకంగా అభినందించారు. ఏజెన్సీ ప్రాంతం నుంచి ఇలాంటి ప్రతిభావంతులు రావడం గర్వకారణమని వారు కొనియాడారు. ఈ సందర్భంగా జయరామకృష్ణ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షిస్తూ, కలెక్టర్ మరియు పీఓ చేతుల మీదుగా విద్యార్థికి హెచ్‌పి లాప్‌టాప్‌ను బహుమతిగా అందజేశారు. ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి విద్యార్థిని స్వయంగా రంపచోడవరం పార్టీ కార్యాలయంలో కలిసి అభినందించారు. జయరామకృష్ణ ప్రతిభను మెచ్చుకుంటూ తక్షణ సాయంగా నగదు బహుమతిని అందజేశారు. పైచదువుల కోసం ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు వచ్చినా నేరుగా సంప్రదించవచ్చని, ప్రభుత్వం మరియు తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని ఆమె భరోసా ఇచ్చారు. తమ కుమారుడి ప్రతిభను గుర్తించి ప్రోత్సహించిన జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీఓ మరియు ఎమ్మెల్యేలకు జయరామకృష్ణ తల్లిదండ్రులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# జర్నలిస్టు హత్య ఖండనీయం





**నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి: ఆర్ఎస్ఓ**

**మైలవరం, ఏప్రిల్ 29 ప్రజా జ్యోతి** చిత్తూరు జిల్లా వీకోట మండలంలో పనిచేస్తున్న ఆంధ్రజ్యోతి విలేఖరి జగన్మోహన్ రెడ్డి హత్య ఘటనపై రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ (ఆర్ఎస్ఓ) రాష్ట్ర అధ్యక్షుడు జగన్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన స్పందించారు. ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే పాత్రికేయుడిని దారుణంగా హత్య చేయడం ప్రజాస్వామ్యంపై దాడితో సమానమని పేర్కొన్నారు. సమాజానికి కళ్లు, చెవులుగా పనిచేసే విలేఖరులపై ఇలాంటి దాడులు జరగడం అత్యంత బాధాకరమని అన్నారు. ఈ ఘటన వెనుక ఉన్న అసలు నిందితులను వెంటనే అరెస్ట్ చేసి, చట్టపరంగా కఠిన శిక్షలు విధించాలని డిమాండ్ చేశారు. కేసును సీరియస్‌గా తీసుకుని ప్రత్యేక దర్యాప్తు బృందం (ఎస్ ఐ టి)తో విచారణ జరపాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో జర్నలిస్టుల భద్రతపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. హత్యకు గురైన జగన్మోహన్ రెడ్డి కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించడంతో పాటు కుటుంబ సభ్యుల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. నిందితులపై చట్ట ప్రకారం వేగంగా చర్యలు తీసుకుని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని ఆర్ఎస్ఓ నేతలు కోరారు.

# ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు








**చాగలమర్రి , ఏప్రిల్ 29( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** నంద్యాల జిల్లా గుండా సాగే జాతీయ రహదారులైన 40-44 లో రహదారులపై రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకో నున్నట్లు జాతీయ రహదారి ప్రాజెక్ట్ డైరెక్టర్ అశోక్ కుమార్ , ఆళ్ళగడ్డ డీఎస్పీ శ్రీనివాసరావు , ఆర్.యం రజియసుల్తానా , ఆర్ అండ్ బి ఈఈ శ్రీధర్ రెడ్డిలు తెలియజేశారు.జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా , ఎస్పి సునీల్ షోరాన్ , జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీకాంత్ ల ఆధ్వర్యములో ఆదేశాల మేరకు బుధవారం జాతీయ రహదారి 40పై తొమ్మిది ప్రమాద కేంద్రాలైన బ్లాక్ స్పాట్లను రోడ్డు భద్రతలో భాగంగా బ్లాక్ స్పాట్ల పరిశీలన బస్సు యాత్ర సందర్భంగా వారు పరిశీలించారు.ఈ సంధర్భంగా జిల్లా సరిహద్దు అయిన చాగల మర్రి మండలంలోని మద్దూరు మెట్ట వద్ద గల వారు పరిశీలించారు.అనంతరం స్థానిక టోల్ ప్లాజా వద్ద వారు మాట్లా డుతూ నంద్యాల జిల్లా గుండా సాగే 40 జాతీయ రహదారి పై తొమ్మిది 44 వ జాతీయ రహదారి పై 16 ప్రమాద కేంద్రాలైన బ్లాక్ స్పాట్లను గుర్తించడం జరిగిందన్నారు. ప్రమాద కారణాలను తెలుసుకొని అక్కడ ప్రమా దాలు జరగకుండా నిరోధించడానికి అన్ని శాఖల అధికారులు , ప్రజాభిప్రాయ సేకరణ చేసి వాటి నివారణకు సంబంధిం చినటువంటి నివేదికలను జిల్లా కలెక్టర్ కు అందజేస్తామన్నారు. ప్రజలు కూడా రహదారి భద్రత నియమాలను పాటిస్తూ ప్రమాదాలకు జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకొని అధికారులకు సహకరించాలన్నారు.వారి వెంట తహశీల్దారు ఫణీంద్రుడు , స్థానిక ఎస్సై రాజారెడ్డి , టోల్ ప్లాజా ప్రాజెక్ట్ హెడ్ మద నోమోహన్ రావు, ఎజిఎం శ్రీనివాస రావు , రూట్ ఆఫీసర్ కుతుబుద్దిన్, ఆర్ఓయం నరేశ్వర్ రెడ్డి , నిర్వాహక మేనేజర్ సుబ్బ య్య , తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు ఉల్లంగిస్తే కఠిన చర్యలు తప్పవు

## తహసిల్దార్ బడే పాపారావు



**లిమెలియాపుట్టి (ప్రతినిది)ప్రజా జ్యోతి ఏప్రిల్ 29** లిమెలియాపుట్టి ఏప్రిల్29 (బుధవారం) శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సంబంధిత అధికారులు మండలలో గల పెట్రోల్ బంకులపై కఠిన చర్యలు చేపడుతున్నారు. వాహనాలతో వచ్చే వినియోగదారులకు మాత్రమే పెట్రోలు, డీజల్ విక్రయించాలని క్యాన్లు, బాటిల్స్ వంటివి తీసుకువచ్చే వారికి ఇంధనం ఇవ్వకూడదని తాహసిల్దార్ బడే పాపారావు స్పష్టం చేశారు. బుధవారం నాడు ఆయన చాపర ప్రాంతంలోని పెట్రోల్ బంకులను అకాస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బంక్ యాజమాన్లకు ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని హెచ్చరించారు. ముఖ్యంగా భద్రత కారణాల దృష్ట్యా క్యానల్లో ఇంధనం విక్రయించరాదని ఇది ప్రమాదాలకు దారి తీయవచ్చని తెలిపారు. మెలియాపుట్టి మండలంలో ప్రస్తుతం రెండు పెట్రోల్ బంక్ లు ఉన్నాయని వీటి కార్యకలాపులపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. వినియోగదారులకు ఎ లాంటి ఇబ్బందులు కలిగిన అధిక ధరలకు విక్రయించిన లేదా నిబంధనలు ఉల్లంఘించిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా బంక్ వద్ద భద్రత ప్రమాణాలు పాటించడంతోపాటు క్యూలైన్ ను సక్రమంగా నిర్వహించాలని వినియోగదారులతో మర్యాదగ వ్యవహరించాలని సూచించారు. అక్రమంగా ఇంధనం నిల్వ చేయడం లాంటివి లేదా అనుమానాస్పద విక్రయాలు జరిగితే అధికారులకు సమాచారం ఇవ్వాలిని సూచించారు.

## జాతీయ మానవ హక్కుల పరిరక్షణ సంస్థ మండల అధ్యక్షునిగా గుండుమోగుల.



**పాలకొల్లు. ప్రజాజ్యోతి ప్రతినిధి కొట్టి రామం. ఏప్రియల్ 29.** జాతీయ మానవ హక్కుల పరిరక్షణ సంస్థ పోడూరు మండలం ప్రెసిడెంట్ గా గుండుమోగుల వీరాస్వామి నియమితులయ్యారు. ఈ మేరకు జాతీయ మానవ హక్కుల పరిరక్షణ సంస్థ నుండి ఆయన నియమాక పత్రం అందుకున్నారు. పోడూరు మండలం మట్టపర్రు కు చెందిన గుండుమోగుల వీరాస్వామి రోటరీ క్లబ్ నందు పలు సంఘాలలోనూ సభ్యునిగా కొనసాగుతూ పాలకొల్లు, పోడూరు మండలాలలో సామాజిక సేవాలందించటంలో ముందు ఉంటున్నారు. ఇప్పుడు జాతీయ మానవ హక్కుల పరిరక్షణ సంస్థ లో పోడూరు మండల ప్రెసిడెంట్ గా నియమితులైన సందర్భంగా రోటరీ క్లబ్ గవర్నర్ డాక్టర్ ముచ్చర్ల సంజయ్ యునైటెడ్ కాపు క్లబ్ గవర్నర్ పెనుమాక రామచంద్రరావు పాలకొల్లు చాంబర్ ఆఫ్ కామర్స్ సెక్రెటరీ కటారి నాగేంద్ర కుమార్ పోకల రాము కానూరి ప్రభాకర్ రావు మానవ హక్కుల పరిరక్షణ సమితి జిల్లా కార్యదర్శి వినుకొండ శేషాద్రి కొమ్ముల మురళి జక్కంపూడి మదన్ రావూరి అప్పారావు మద్దాల వాసు మండల ఫణి కుమార్ బోనం నాగబాబు ఎడ్ల మురళీకృష్ణ తోలేటి వేణు యర్రంశెట్టి పద్మారావు వీర గొమ్ముల బుజ్జి గుండుమోగుల రామచందర్రావు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## జిన్నూరు వేసవి విజ్ఞాన శిబిరంలో విద్యార్థులచే యోగాసనాలు.



**పాలకొల్లు. ప్రజాజ్యోతి ప్రతినిధి కొట్టి రామం. ఏప్రియల్ 29.** జిన్నూరు శాఖా గ్రంథాలయంలో బుధవారం జరిగిన వేసవి విజ్ఞాన శిబిరంలో 31 మంది విద్యార్థులు పాల్గొన్నారు జిన్నూరు ఆయుర్వేద ఆసుపత్రి ఆయుర్వేద వైద్యులు దుర్గా మల్లేశ్వరి విద్యార్థుల చేత యోగాసనాలు వెయ్యించి యోగాసనాల ప్రాముఖ్యత ప్రయోజనాలను వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అభివృద్ధి కమిటీ కార్యదర్శి తాళాబత్తుల వెంకటేశ్వరరావు విద్యార్థులకు బాలమిత్ర చందమామ కథలు, జనరల్ నాలెడ్జికి సంబంధించి జాతీయ అంతర్జాతీయ విషయాలు చెప్పారు. మరియు మరియు బాల సంస్కార్ సెంటర్ మేడం భగవద్గీత శ్లోకాలు మరియు వేమన పద్యాలు చెప్పడం జరిగింది. తాళబత్తుల వీరభద్ర కుమారి గారు విద్యార్థులకు వాటర్ బాటిల్స్ తో రకరకాల ఐటమ్స్ నేర్పించారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిణి బి జోగారత్నం గ్రంథాలయ అభివృద్ధి కమిటీ ఉపాధ్యక్షులు బి కృష్ణ పెనుమత్స గోపాలకృష్ణ పాల్గొన్నారు.

## జర్నలిస్టు హత్య ఖండనీయం.

**నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి: ఆర్ఎస్ఓ**



**మైలవరం, ఏప్రిల్ 29 ప్రజా జ్యోతి** చిత్తూరు జిల్లా వీకోట మండలంలో పనిచేస్తున్న ఆంధ్రజ్యోతి విలేఖరి జగన్మోహన్ రెడ్డి హత్య ఘటనపై రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ (ఆర్ఎస్ఓ) రాష్ట్ర అధ్యక్షుడు జగన్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన స్పందించారు. ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే పాత్రికేయుడిని దారుణంగా హత్య చేయడం ప్రజాస్వామ్యంపై దాడితో సమానమని పేర్కొన్నారు. సమాజానికి కళ్లు, చెవులుగా పనిచేసే విలేఖరులపై ఇలాంటి దాడులు జరగడం అత్యంత బాధాకరమని అన్నారు. ఈ ఘటన వెనుక ఉన్న అసలు నిందితులను వెంటనే అరెస్ట్ చేసి, చట్టపరంగా కఠిన శిక్షలు విధించాలని డిమాండ్ చేశారు. కేసును సీరియస్‌గా తీసుకుని ప్రత్యేక దర్యాప్తు బృందం (ఎస్ ఐ టి)తో విచారణ జరపాలని ప్రభుత్వాన్ని కోరారు.రాష్ట్రంలో జర్నలిస్టుల భద్రతపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. హత్యకు గురైన జగన్మోహన్ రెడ్డి కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించడంతో పాటు కుటుంబ సభ్యుల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

# కూటమి ప్రభుత్వం.... క్యూ లైన్ల పాలన

## కూటమి పాలనలో మద్యం ఫుల్.. పెట్రోల్ నిల్

## వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు యస్.కె. గిరి

## పెట్రోల్, డీజిల్ కొరతపై వైఎస్సార్‌సీపీ నిరసన

**హోళగుంద, ఏప్రిల్ 28, ప్రజా జ్యోతి న్యూస్:-** రాష్ట్రంలో నెలకొన్న పెట్రోల్, డీజిల్ కొరతను నిరసిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపా ధ్యక్షుడు యస్.కె. గిరి ఆధ్వర్యంలో ఎల్లార్తి గ్రామంలోని పెట్రోల్ బంక్ వద్ద బుధవారం నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పెట్రోల్ బంక్ వద్ద ఖాళీ బాటిళ్లు, వాహ నాలతో నిరసన తెలుపుతూ ప్రభుత్వ తీరుపై ధ్వజమెత్తారు. మద్యం పుష్కలం.. పెట్రోల్ శూన్యం అంటూ యస్.కె. గిరి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రజలు ప్రతి దానికీ క్యూలైన్లలో నిల బడాల్సిన పరిస్థితి ఏర్పడిందని మండిపడ్డారు. గ్యాస్ సిలిండర్, రేషన్ బియ్యం, యూరియా కోసం ఎదు రుచూసిన ప్రజలు.. ఇప్పుడు పెట్రోల్, డీజిల్ కోసం గంటల తరబడి బంకుల వద్ద వేచి ఉండాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. డీజిల్ దొరక్క సాగు పనులు ఆగిపోయి రైతులు తీవ్రంగా నష్టపో తున్నారని, పొరుగు రాష్ట్రాలైన కర్ణాటక, తమిళనాడులో ఇంధనం అందుబాటులో ఉన్నా మన రాష్ట్రంలోనే ఎందుకు కొరత ఏర్పడిందని ప్రశ్నించారు. ఆయిల్ కంపెనీలతో కూటమి ప్రభుత్వం కుమ్మక్కై సామాన్య ప్రజల నుంచి దోచుకుంటోందని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో "మద్యం ఫుల్.. పెట్రోల్ నిల్" అన్నట్లుగా పరి స్థితి తయారైందని ఎద్దేవా చేశారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని వెంటనే పెట్రోల్, డీజిల్ కొరతను తీర్చాలని, లేనిపక్షంలో నిర సనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో వైఎస్సార్‌సీపీ నాయ కులు గంగాధర్, ఖాసీం, మల్లయ్య మరియు పార్టీ కార్యకర్తలు, స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ప్రమాణ స్వికారం లో

**నారా లోకేష్ బాబుకి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే ఎంజీఆర్.**

**తేది. 29/04/2026**



**ప్రజాజ్యోతి రిపోర్టర్ :-** యం. నరేష్.పాతపట్నం తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నేడు మంగళగిరి లోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో జాతీయ అధ్యక్షులు,రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో ప్రమాణ స్వీకారం చేసి పదవీ బాధ్యతలను చేపట్టిన రాష్ట్ర విద్యా శాఖామాత్యులు నారా లోకేష్ బాబు ని కలిసి పుష్పగుచ్చం ఇచ్చి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసిన పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు,అసెంబ్లీ ప్రివిలేజ్ కమిటీ మెంబర్ మామిడి గోవిందరావు.

# "మలేరియా రహిత సమాజమే లక్ష్యం మలేరియా అధికారి కొండారెడ్డి"

**మలేరియా నిర్మూలనకు క్షేత్రస్థాయిలో చర్యలు**

**ఎటపాక, ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి):** ఎటపాక మండలంలో మలేరియా నిర్మూలన ధ్యేయంగా అధికారులు కదంతొక్కారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మలేరియా నివారణ చర్యలను క్షేత్రస్థాయిలో వేగవంతం చేయాలని అధికారుల బృందం ఆదేశించింది. బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మలేరియా అధికారి, రాష్ట్ర కన్సల్టెంట్ ఎంటమాలజిస్టు పి. కొండారెడ్డి మండలంలోని పలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించి కొనసాగుతున్న పనులను సమీక్షించారు. గౌరీదేవిపేట, కూనవరం పీహెచ్‌సీల పరిధిలో జరుగుతున్న ఇండోర్ రెసిడ్యుయల్ స్ప్రేయింగ్ (దోమల మందు పిచికారీ) కార్యక్రమాన్ని ఆయన స్వయంగా పరిశీలించారు. ప్రతి ఇంటిని కవర్ చేస్తూ స్ప్రేయింగ్ నిర్వహించాలని, ఎక్కడా నిర్లక్ష్యం వహించకూడదని సిబ్బందిని ఆదేశించారు. గృహాలను సందర్శించి పిచికారీ నాణ్యతను తనిఖీ చేశారు. జ్వర లక్షణాలు కనిపిస్తే ప్రజలు వెంటనే సమీప ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు. అనంతరం గౌరీదేవిపేట





పీహెచ్‌సీ ల్యాబ్ రికార్డులను తనిఖీ చేసిన కొండారెడ్డి, వివరాల నమోదులో స్పష్టత ఉండాలని ఆదేశించారు. రోగుల పరీక్షలు, ఫలితాల నమోదులో జాప్యం జరిగితే సహించేది లేదని స్పష్టం చేశారు. డేటాను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ఈ పర్యవేక్షణ కార్యక్రమంలో ఎస్‌యూఓ ఎం. సమ్మయ్య, ఎంసీటీఎస్ కే. రాజేష్‌తో పాటు హెల్త్ అసిస్టెంట్లు సత్తిబాబు, శ్రీను, గంగాధర్, ఏఎన్‌ఎమ్ పుష్ప, స్థానిక ఆశా కార్యకర్తలు మరియు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా డాక్టర్ సంజీవ్ కుమార్

**హర్షం వ్యక్తం చేసిన టిడిపి నాయకుడు జె.ఆంజనేయులు**


**హోళగుంద, ఏప్రిల్ 28, ప్రజా జ్యోతి న్యూస్:-** తెలుగుదేశం పార్టీ నూతన రాష్ట్ర కమిటీలో రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పద్మశాలి డాక్టర్ సంజీవ్ కుమార్ ను నియమించడం హర్షణీయమని హోళగుంద మండల టీడీపీ సీనియర్ నాయకులు జె.ఆంజనేయులు అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సంజీవ్ కుమార్కు ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. జె.ఆంజనేయులు మాట్లాడుతూ.. రాష్ట్ర కమిటీలో పద్మశాలీలకు సముచిత ప్రాధాన్యత కల్పిస్తూ పొలిట్ బ్యూరోలోనూ స్థానం కల్పించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సామాజిక సమీకరణాలను గౌరవిస్తూ పద్మశాలీలకు ప్రాధాన్యతనిచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువ నాయకులు, మంత్రి నారా లోకేష్ బాబు, అలాగే రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు లకు పద్మశాలి కులస్తుల తరఫున ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. డాక్టర్ సంజీవ్ కుమార్ ఆధ్వర్యంలో పార్టీ బలోపేతానికి, పద్మశాలీల సంక్షేమానికి మరింత కృషి జరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.





## రామాలయ విగ్రహ ప్రతిష్టకు ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే పుట్టా

**బ్రహ్మంగారిమఠం- ప్రజా జ్యోతి ఏప్రిల్ 29** మండల పరిధిలోని మద్దిరెడ్డిపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ రామాలయ విగ్రహ ప్రతిష్టా మహోత్సవానికి బుధవారం మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు మేళ తాళాలతో పూల వర్షం కురిపిస్తూ ఊరి గవిని నుంచి రామాలయం వరకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన నూతన రామాలయాన్ని పరిశీలించి చాలా సంతోషం వ్యక్తం చేశారు. మైదుకూరు నియోజకవర్గం లో ఇంత సువిశాలంగా ఎక్కడ రామాలయం కట్టిన సందర్భాలు లేవని ఎమ్మెల్యే చాలా ఆనందం వ్యక్తం చేశారు. ఈ రామాలయం కు గాను ఇదే గ్రామానికి చెందిన ఎల్వి రమణారెడ్డి వారి కుటుంబం 14 సెంట్లు భూమి ఇవ్వడం అనేది చాలా గొప్ప విషయం అన్నారు. గ్రామానికి పోవు ప్రధాన రహదారిలో ఉన్న విలువైన స్థలాన్ని ఇవ్వడం అనేది చాలా గర్వించదగ్గ విషయమని ఎమ్మెల్యే రమణారెడ్డిని కొనియాడారు. గ్రామంలో అందరూ కలిసికట్టుగా ఉండి ఇంత పెద్ద రామాలయం నిర్మించుకోవడం చాలా సంతోషదాయకమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వీరనారాయణరెడ్డి, మండల టిడిపి అధ్యక్షుడు సుబ్బారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు కానాల మల్లికార్జున రెడ్డి, ఎమ్మెల్యే తమ్ముడు ప్రభాకర్ యాదవ్, జిల్లా టిడిపి కార్యదర్శి మాచుపల్లి రమేష్ నాయుడు, ఎస్సార్ శ్రీనివాసులురెడ్డి, కాంట్రాక్టర్ ఎస్సార్ సుబ్బారెడ్డి, సొసైటీ అధ్యక్షులు సాంబశివారెడ్డి, స్థానిక ఎంపీడీవో రామచంద్ర రెడ్డి, టిడిపి ఉపాధ్యక్షుడు నరసింహ గౌడ్, మద్దిరెడ్డిపల్లెకు చెందిన ఎల్వి రమణారెడ్డి, భూమిరెడ్డి రమణారెడ్డి, పెసల రమణారెడ్డి, సిద్ధారెడ్డి(జెసిబి), పెట్రోల్ బంక్ వీరారెడ్డి, పూజ శివయ్య, గంగరాజు, సూరి, సన్న బోయిన శీను మద్దిరెడ్డిపల్లె గ్రామస్తులు, తదితరులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ శివప్రసాద్ ఆధ్వర్యంలో పర్యవేక్షించారు



## చెత్తాచెదారం లేకుండా చేయడమే లక్ష్యం .......



**చాగలమర్రి, ఏప్రిల్ 29( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** మండలంలోని గ్రామాలను మరియు రహదారులను చెత్త చెదారం లేకుండా చేయడమే స్వచ్ఛ పథం లక్ష్యమని జిఎస్డబ్ల్యూఎస్ డిప్యూటీ ఎంపిడిఓ తారకేశ్వరి తెలిపారు. మండలంలోని రాంపల్లె , మద్దూరు , పెద్దబోధనం మెట్టల నుండి గ్రామంలోకి వెళ్ళే రహదారుల వద్ద స్వచ్ఛ పథం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం సాసా కార్యక్రమంలో భాగంగా ప్రతి బుధవారం స్వచ్ఛపథం రోజుగా ప్రభుత్వం ప్రకటించిందన్నారు .గ్రామ పంచాయతీల పరిధిలోనీ ప్రధాన రహదారులు , అంతర్గత రోడ్లు మరియు పబ్లిక్ ప్రదేశాలను శు భ్రపరచడంతో పాటు మురికి కాలువలలో అడ్డంకులను తొలగించడం జరుగుతుందన్నారు .ఈ కార్యక్రమంలో యం సి ఓ రాజ్ కుమార్ , పంచాయతీ కార్యదర్శులు చిన్నబ్బి , రాజేష్ , వెంకటేశ్వర్లు , ఆయ సచివాలయాల సిబ్బంది , పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## మేడే వేడుకలను ఘనంగా నిర్వహించాలి :సిపిఐ మండల కార్యదర్శి బాడిశ రాము



**వేలేరుపాడు :29 ఏప్రిల్ వేలేరుపాడు :ప్రజాజ్యోతి రిపోర్టర్ (శివరామ్ )** మండలంలో ని అన్ని శాఖలలో మేడే సందర్భంగా జండా ఆవిష్కరణలు చేసి వేడుకలను ఘనంగా నిర్వహించాలని సిపిఐ మండల కార్యదర్శి బాడిశ రాము కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. బుధవారం బుర్రతోగు గ్రామంలో సిపిఐ ముఖ్య కార్యకర్తల సమావేశం పిట్టా,ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో బాడిశ రాము మాట్లాడుతూ ఎనిమిది గంటల పనిదినం కోసం చికాగో వీధుల్లో కార్మికులు చిందించిన రక్తతర్పణం ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది శ్రామికులకు స్ఫూర్తిదాయకంగా మారిందన్నారు. ఆనాడు అనేక పోరాటాలతో సాధించుకున్న కార్మిక చట్టాలను ప్రభుత్వాలు తుంగలో తొక్కుతున్నాయన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కనువిప్పు కలిగేల మేడే నిర్వహించాలన్నారు.మే డే సందర్భంగా ర్యాలీలు కార్మిక వర్గ ఐక్యతను చాటేలా నిర్వహించాలన్నారు. సదస్సులు: ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, కార్మిక చట్టాల సవరణలు, అసంఘటిత రంగ కార్మికుల సమస్యలపై చర్చించి పోరాడాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక, కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ఎర్రజెండా నీడన శ్రామిక లోకాన్ని ఏకం చేయడం మనందరి కర్తవ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కారం దారయ్య,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సిపిఐ సీనియర్ నాయకులు సన్నేపల్లి సాయిబాబు,, సీపీఐ నాయకులు బంధం అర్జున్, కరటం వెంకటేశ్వర్లు, కరటం సీతామహాలక్ష్మి,తోడ మారయ్య సరియం నాగులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ హత్య... హేయమైన చర్య

**నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి**

**ఏపీయూడబ్ల్యూజే మండల కమిటీ డిమాండ్**



**హోళగుంద, ఏప్రిల్ 28,ప్రజా జ్యోతి న్యూస్-** చిత్తూరు జిల్లా వి.కోటలో 'ఆంధ్రజ్యోతి' విలేకరి జగన్మోహన్ రెడ్డి హత్యను ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ హోళగుంద మండల కమిటీ తీవ్రంగా ఖండించింది. శ్రీగంధం మాఫియాపై వార్తలు రాసినందుకు ఒక జర్నలిస్ట్‌ను దారుణంగా చంపడం అమానుషమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై బుధవారం మండల కమిటీ సభ్యులు స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ లక్ష్మికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జర్నలిస్ట్ జగన్మోహన్ రెడ్డి హత్యకు కారణమైన నిందితులను వెంటనే కఠినంగా శిక్షించాలని అన్నారు. జర్నలిస్టులపై వరుసగా జరుగుతున్న దాడులను అరికట్టేందుకు ప్రభుత్వం తక్షణమే 'జర్నలిస్టుల ప్రత్యేక రక్షణ చట్టాన్ని' అమలులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. సమాజానికి, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ నిస్వార్థంగా పని చేస్తున్న విలేకరులకు భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే మండల అధ్యక్షుడు నాగరాజు, గౌరవ అధ్యక్షుడు అమీర్ సాబ్, సభ్యులు నాగప్ప, విరుపాక్షి, నాగరాజు, సంజయ్ కృష్ణ, ముదస్సర్, తాహెర్, మంజునాథ్ తదితరులు పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారు.

## నేడు వేములకొండ అచ్చమ్మ గారి పెద్దకర్మ కార్యక్రమం..!!

**జి.కొండూరు :( ఏప్రిల్ 29,ప్రజా జ్యోతి బ్యూరో భట్టిప్రోలు నాగేశ్వరరావు):** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం జి. కొండూరు గ్రామానికి చెందిన వేములకొండ సాంబశివరావు,వేములకొండ రామారావు,వేములకొండ రాంబాబు,అమ్మ గారు వేములకొండ అచ్చమ్మ పెద్దకర్మ కార్యక్రమం గురువారం జరుపబడునని పత్రికా ముఖంగా తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మాకు జన్మనిచ్చి, ప్రయోజకులుగా తీర్చిదిద్ది, క్రమశిక్షణతో కూడిన మార్గాన్ని చూపించి, మా గుండెల్లో చెరగని జ్ఞాపకంగా మిగిలిపోయిన మా అమ్మ వేములకొండ అచ్చమ్మ అన్నారు. మా తల్లి గారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ వారి "పెద్ద కర్మ" కార్యక్రమం (గురువారం ) జి.కొండూరులోని మా స్వగృహం నందు జరుపబడునని తెలిపారు. ఈ కార్యక్రమానికి అందరు తప్పనిసరిగా రావాల్సిందిగా కోరుతున్నామన్నారు.



# బాల్యం నుంచి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

## పిల్లలను సన్మార్గంలో నడిపించాలి
## సందడిగా విబిఎస్ శిక్షణ తరగతులు
## ఆటపాటలతో అలరించిన చిన్నారులు
## పాస్టర్ హెప్సిబ లాజరస్, సెల్వీ వెస్లీ





**ఎటపాక, ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి):** పిల్లలు బాల్య దశ నుంచి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, దురలవాట్లకు బానిసలైతే సమాజానికి హానికరమని బైబిల్ సారాంశాన్ని వివరించాలని తద్వారా భావి తరాలు సన్మార్గంలో ఉంటాయని తెలంగాణ రాష్ట్ర భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు హౌస్ ఆఫ్ హోప్ పాస్టర్ సెల్వీ వెస్లీ అన్నారు. ఎటపాక మండలం మేడువాయి యేసుక్రీస్తు సీయోను మినిస్ట్రీస్ చర్చి ఆవరణంలో బుధవారం వెకేషనల్ బైబిల్ క్లాసెస్ (విబిఎస్) పాస్టర్ హెప్సిబ లాజరస్ ఆధ్వర్యంలో శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణలో ముఖ్య అతిథిగా సెల్వీ వెస్లీ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పసి వయసు నుంచి పిల్లలకు మంచి విషయాలపై అవగాహన కల్పించాలన్నారు. సమాజంలో మంచిని పెంచేందుకు బైబిల్ బోధనలు దోహదప డతాయన్నారు. నేటి సమాజంలో చెడు ప్రభావం అధికంగా ఉందని, దానికి ప్రధానకారణం పిల్లలపై చరవాణి ప్రభావం పడటమే అన్నారు. ఇందులో భాగంగా పిల్లలకు బైబిల్ లో మిషనరీల జీవిత చరిత్రలు, నీతి కథలు, క్రాఫ్ట్, బొమ్మలు గీయడం నృత్యాలు చేయడం నేర్పించారు. అనంతరం పప్పెట్ షో అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమం లో ఒనేసిము, తిమోతి, రవికాంత్, గిధోను, పీటర్ బాబు, శ్రీజా, సరిత, ఒబధ్యా, సందేశ్ తదితరులు పాల్గొన్నారు.

# హిందూ వారసత్వ పరిరక్షణకు సంఘటితం కావాలి

**నందిగామలో ఘనంగా చింతూరు ఖండస్థాయి ధార్మిక సమావేశం నిర్వహణ**

**ఎటపాక, ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి):** మన పూర్వీకులు అందించిన హిందూ వారసత్వాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని గోదావరి జోన్ కన్వీనర్ బండ్ల రామ్ శంకర్ పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని నందిగామ గ్రామంలో వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో పోలవరం జిల్లా చింతూరు (డివిజన్) ఖండ స్థాయి ధార్మిక సమావేశం ఘనంగా జరిగింది. చింతూరు, వి.ఆర్.పురం, కూనవరం, ఎటపాక మండలాలకు చెందిన మండల, మహిళా, ఖండ కమిటీలు మరియు గ్రామ ధార్మిక జట్లు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా రామ్ శంకర్ మాట్లాడుతూ ధర్మ రక్షణ కోసం ప్రతి ఒక్కరూ రోజుకు కనీసం ఒక గంట సమయం కేటాయించాలని కోరారు. “కులం గడప లోపలే... గడప దాటితే మనమంతా హిందువులమే” అనే నినాదంతో ముందుకు సాగాలని ఉద్బోధించారు. కుల, ప్రాంత విభేదాలు వీడి ఒకే పెద్ద హిందూ కుటుంబంగా సంఘటితం కావాలని పిలుపునిచ్చారు. వచ్చే ఏడాది ధర్మనిధి సేకరణను సులభతరం చేయడానికి ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. ప్రతి కార్యకర్త కనీసం 20 మంది వ్యక్తుల వివరాలు నమోదు చేసుకుని నెలకు ఒకసారి సమావేశాలు నిర్వహిస్తూ ధార్మిక బంధాన్ని బలపరచాలని తెలిపారు. ముఖ్యంగా “ఆత్మీయ బంధువుల”ను కలుస్తూ హిందూ ధర్మ విశిష్టతను చాటిచెప్పాలని కోరారు. ధర్మనిధి సేకరణలో విశేషంగా కృషి చేసిన కార్యకర్తలు తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ సమావేశంలో చింతూరు ఖండ సమరసత సేవ ఫౌండేషన్ ధర్మ ప్రచారకులు కరి చిన్న శ్రీనివాస్, రమాదేవి (చింతూరు), గంధం జయమ్మ (ఎటపాక), ఎసుపాక వెంకటేశ్వర్లు (అర్చకులు) పోలవరం జిల్లా సహా కన్వీనర్ కర్రి సన్యాసి రెడ్డి పాల్గొని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. చివరగా “భారత్ మాతా కి జై” నినాదాలతో కార్యక్రమం ముగిసింది.



# వికోట పత్రికా విలేకరిని హత్య చేసిన హంతకులని కఠినంగా శిక్షించాలి





**చింతూరు ఏప్రిల్ 29 ప్రజాజ్యోతి** చిత్తూరు జిల్లా వికోట మండల ఆంధ్రజ్యోతి రిపోర్టర్ జగన్మోహన్ రెడ్డిని హత్య చేసిన దుండగులను తక్షణమే అరెస్ట్ చేసి హంతకులను కఠినంగా శిక్షించాలని పోలవరం (రంపచోడవరం ) జిల్లా ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు మాసినేని చంద్రశేఖర్ (చంటి ), ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి పరిటాల వెంకట్ లు డిమాండ్ చేశారు. బుధవారం ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో చింతూరు డివిజన్ కేంద్రంలో ఆంధ్రజ్యోతి రిపోర్టర్ హత్య ఘటనపై నిరసన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా లారీ యూనియన్ కార్యాలయం నుండి చింతూరు పోలీస్ స్టేషన్ వరకు జర్నలిస్టు అందరు కలసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం చింతూరు ఐటీడీఏ పీవోకి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ చిత్తూరు జిల్లా వికోట మండలంకి చెందిన ఆంధ్రజ్యోతి రిపోర్టర్ జగన్మోహన్ రెడ్డిని శ్రీ గంధం మాఫియా దారుణంగా హత్య చేశారన్నారు. ఉదయం వాకింగ్కి వెళ్లిన సమయంలో కత్తులతో దాడి చేసి అత్యంత దారుణంగా హత్య చేశారని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నమన్నారు. జర్నలిస్టుని అత్యంత దారుణంగా హత్య చేయడం హెయమైన చర్యన్నారు. సమాజంలో నాలుగో స్తంభమైన జర్నలిస్టులను హత్య చేయడం, భయభ్రాంతులకు గురిచేయాలని సంఘ విద్రోహ శక్తులు బరితెగించడం క్షమించరాని నేరమని, నిందితులను చట్టపరంగా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. వాస్తవాలను రాసిన జర్నలిస్టులపై దాడులకు పాల్పడం, హత్యలు చేయడం అత్యంత దారుణమని, జర్నలిస్టులు వృత్తి ధర్మాన్ని నిర్వహించిన సందర్భంలో వారి పైన చర్యలు తీసుకోవడానికి చట్టపరంగా వెళ్లొచ్చని, సంబంధిత యాజమాన్యాలకు తెలియజేయవచ్చని, అలా కాకుండా పట్టపగలు నడిరోడ్డు పైన కిరాతకంగా హత్యలకు పాల్పడటం హేయమైన చర్యగా భావిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, పోలీస్ యంత్రాంగం నిందితులను కఠినంగా శిక్షించి భవిష్యత్తులో ఇలాంటి దురాగతాలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు. జర్నలిస్టులో వార్తలు రాయడం సహజమని, ప్రజాప్రయోజనాలు దృష్ట్యా వృత్తి ధర్మాన్ని నిర్వర్తిస్తుంటారని, అటువంటి వారిని చట్టబద్ధంగా ఎదుర్కోకుండా, సంఘవిద్రోహసక్తులు హత్యోదంతాలకు పాల్పడం క్షమించరాని నేరం. వీకోట ఘటనలో హంతకులను తక్షణమే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని, జర్నలిస్టుల రక్షణకు సరైన చట్టాలు తేవాలని కోరారు. జగన్మోహన్ రెడ్డి హత్యపై సిఐడితో ఎంక్వయిరీ జరిపించాలని డిమాండ్ చేశారు శ్రీ. రాష్ట్రంలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చట్టపరంగా నిందితులకు కఠిన శిక్షలు వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వసంతాల శివ కుమార్, మసకపల్లి సత్తిబాబు, బెజ్జంకి శ్రీనివాస్, సహాయ కార్యదర్శులు షాకత్, జీవన్ కుమార్, పిడియాల మోహన్, గంజి కృష్ణ, కమిటీ సభ్యులు మునగంటి భాస్కరాచారి , సుధాకర్, వివిఎస్టీ శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్ట్ విజయ్ కుమార్, బావి నాగేశ్వరావు, ఆంధ్రజ్యోతి రిపోర్టర్స్ మంత్రి సత్యనారాయణ, ముత్యాలరావు, షబ్బీర్, సభ్యులు రియాజ్, రాజేష్ రెడ్డి, రాజు, రామారావు, వెంకన్న, ఫిరోజ్, ఖాసీ, జల్లి నరేష్, కాక సీతారామయ్య, శీలం తమ్మయ్య, శ్రీను, వికాస్, అహ్మద్, సుందరం, నర్సింహా రావు, భాషా, మురళి, శ్రీనివాస్, సతీష్, రామారావు, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేడే 10వ తరగతి ఫలితాలు

**విద్యార్థులు,తల్లిదండ్రులు ధైర్యంగా ఉండాలి --- మండల విద్యాధికారులు**

**హోళగుంద, ఏప్రిల్ 28, ప్రజా జ్యోతి న్యూస్ -** నేడు విడుదల కానున్న 10వ తరగతి ఫలితాల నేపథ్యంలో విద్యార్థులు ఆందోళన చెందవద్దని హోళగుంద మండల విద్యాధికారులు సూచించారు. మార్కులు జీవితాన్ని నిర్ణయించవని, ఫలితాలు ఎలా ఉన్నా ధైర్యంగా స్వీకరించాలని కోరారు. తక్కువ మార్కులు వచ్చినా లేదా ఫెయిల్ అయినా అది ఓటమి కాదని, మరో ప్రయత్నానికి నాంది అని గుర్తుచేశారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఇతరులతో పోల్చకుండా, వారికి అండగా నిలిచి ఆత్మస్థైర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఏదైనా ఇబ్బంది ఉంటే ఉపాధ్యాయులతో లేదా స్నేహితులతో మాట్లాడి సహాయం కోరాలని విద్యార్థులకు సూచించారు.ష్ట్రిజూం://తీవంబశ్రీం.ఎంవ.ఖజూ.స్త్రశీజ.ఱఅ/ మరియు ష్ట్రిజూం://ఎంవ.ఖజూ.స్త్రశీజ.ఱఅ/ వెబ్సైట్లలో ఫలితాలు చూసుకోవచ్చని తెలిపారు.

# రాష్ట్ర కార్యదర్శి గా అంకెం ఇందిరా ప్రియదర్శిని...!!



**జి.కొండూరు :( ఏప్రిల్ 29,ప్రజా జ్యోతి బ్యూరో భట్టిప్రోలు నాగేశ్వరరావు):** మైలవరం నియోజకవర్గం జి. కొండూరు గ్రామానికి చెందిన మైలవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ రైతు ప్రధాన కార్యదర్శి అంకేం సురేష్ సతీమణి అంకెం ఇందిరా ప్రియదర్శిని రాష్ట్ర కార్యదర్శి గా పార్టీ అధిష్టానం నియమించారు. ఈ సందర్బంగానే మంగళగిరి తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు బుధవారం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో జరిగిన పార్టీ కమిటీల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో అంకేం ఇందిరా ప్రియదర్శి పాల్గొని ముఖ్యమంత్రి చంద్రబాబు కమిటీ లో చేత ప్రమాణం చేయించగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గా అంకెం ఇందిరా ప్రియదర్శిని మిగిలిన కార్యవర్గ సభ్యులతో కలిసి ప్రమాణ స్వీకారం చేశారు.ముందుగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం పలువురు ఎమ్మెల్యేలు, ఎంపిలు, మంత్రులు, పార్టీ నాయకులను ఇందిరా ప్రియ దర్శిని కలిశారు.పార్టీ తన మీద ఉంచిన విశ్వాసాన్ని, నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆమె తెలిపారు.

# కూనవరం మేజర్ పంచాయతీకి శాశ్వత లైన్మెన్ నియామకం చేయాలి

**గ్రామ శాఖ అధ్యక్షులు హెచ్ రవి విద్యుత్ ఇబ్బందులపై ఐటిడిఏ పీఓకు వినతి**



**కూనవరం ఏప్రిల్ 29 ప్రజా జ్యోతి** ఆంధ్రప్రదేశ్ పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం కూనవరం మేజర్ పంచాయతీ పరిధిలోని సచివాలయంలో లైన్మెన్ లేకపోవడం వల్ల కూనవరం, టేకుల బోరు, గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యుత్ సంబంధిత చిన్నా పెద్ద సమస్యలు వచ్చినప్పుడల్లా వెంటనే స్పందించే సిబ్బంది లేకపోవడంతో గ్రామస్తులు రోజువారీ జీవితంలో అనేక కష్టాలు పడుతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యేకంగా ట్రాన్స్ఫార్మర్ లోపాలు, విద్యుత్ సరఫరా అంతరాయాలు, వైర్లు తెగిపోవడం, ఫ్యూజ్ సమస్యలు వంటి వాటికి వెంటనే పరిష్కారం లభించకపోవడంతో గ్రామాల్లో ప్రజలకు ఇబ్బందులు మరింత పెరిగాయి. ఈ నేపథ్యంలో కూనవరం మేజర్ పంచాయతీకి శాశ్వత లైన్మెన్ను వెంటనే నియమించాలని కోరుతూ పోలవరం గ్రామ శాఖ అధ్యక్షులు హెచ్. రవి ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి కి లిఖితపూర్వకంగా వినతిపత్రం సమర్పించారు. ఈ సమస్యను వివరంగా విన్న ఐటిడిఏ పీఓ సానుకూలంగా స్పందిస్తూ, కూనవరం మేజర్ పంచాయతీ ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని త్వరలోనే లైన్మెన్ నియామకంపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దీంతో స్థానిక ప్రజలు కొంత ఊరట వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ సేవలు నిరంతరంగా అందాలంటే సంబంధిత శాఖ అధికారులు త్వరితగతిన స్పందించి శాశ్వత సిబ్బంది నియామకం చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. కూనవరం, టేకుల బోరు గ్రామాల ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు మాట నిలబెట్టుకోవాలని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# ఇరాన్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి తీవ్ర హెచ్చరిక

**న్యూ ఢిల్లీ :** ఇరాన్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి తీవ్ర హెచ్చరిక చేశారు. ఇరాన్ అణు కార్యక్రమానికి సంబంధించి దౌత్య మార్గంలో త్వరితగతిన పరిష్కారం లభించకుంటే అమెరికా కఠిన వైఖరిని తీసుకుంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈమేరకు సొంత సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్‌లో ట్రంప్ ఒక పోస్ట్ పెట్టారు. ట్రంప్ అసాల్ట్ రైఫిల్‌ను పట్టుకున్న సీన్‌తో పాటు ‘నో మోర్ మిస్టర్ నైస్ గై’ (ఇకపై మంచివాడిలా ఉండను) నినాదం కలిగిన ఫొటోను తన పోస్ట్‌కు జతపరిచారు. ఇరాన్–అమెరికా చర్చల ప్రక్రియలో వేగం లోపించడంపై ట్రంప్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇరాన్ కలిసికట్టుగా నిర్ణయాలను తీసుకోలేకపోతోందని ఆయన మండిపడ్డారు. అమెరికాతో ఒప్పందాన్ని ఖరారు చేసే సమర్థత ఇరాన్ పాలకుల్లో లేదని విమర్శించారు. అణు నిరాయుధీకరణ ఒప్పందంపై ఎలా సంతకం చేయాలో కూడా ఇరాన్ పాలకులకు తెలియదని ట్రంప్ ఎద్దేవా చేశారు. ఇరాన్‌ను పాలిస్తున్న వాళ్లు త్వరగా బుద్ధి తెచ్చుకుంటే మంచిదని హితవు పలికారు.అమెరికా ప్రతిపాదనలను వ్యతిరేకిస్తే తీవ్ర పర్యవసానాలుఅమెరికా చేస్తున్న ప్రతిపాదనలను వ్యతిరేకించడాన్ని ఇరాన్ కొనసాగిస్తే తీవ్ర పర్యవసానాలు ఉంటాయనే సంకేతాలను ఇచ్చేలా ట్రంప్ తాజా హెచ్చరిక ఉందని పరిశీలకులు అంటున్నారు.

# 'ముఖ హాజరు'తో ఉపాధి కూలీల బతుకులు ఆవిరి

## గిరిజన ప్రాంతాల్లో నెట్‌వర్క్ కష్టాలు..

## ఎండ తీవ్రతతో నమోదు కాని హాజరు

## తక్షణమే ప్రత్యామ్నాయ మార్గాలు అమలు చేయాలి: సిపిఎం డిమాండ్

**కూనవరం, ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి):** ఉపాధి హామీ పథకంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన 'ముఖ హాజరు'(ఎన్ఎంఎంఎస్) విధానం గిరిజన ప్రాంతాల్లోని పేద కూలీల పాలిట శాపంగా మారిందని సిపిఎం పోలవరం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్ మండిపడ్డారు. సాంకేతికత పేరిట పేదల పొట్ట కొట్టడం రాజ్యాంగ విరుద్ధమని ఆయన ధ్వజమెత్తారు. బుధవారం కూనవరంలో మేకల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సిపిఎం మండల కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. నెట్‌వర్క్ లేక.. ఎండకు తాళలేక.. పోలవరం జిల్లా పరిధిలోని 12 గిరిజన మండలాల్లో నెట్‌వర్క్ సమస్య తీవ్రంగా ఉందని, 4జి/5జి సిగ్నల్స్ లేని ప్రాంతాల్లో కూలీలు అష్టకష్టాలు పడుతున్నారని కిరణ్ ఆవేదన వ్యక్తం చేశారు.అడవి ప్రాంతాల్లో పని చేసే కూలీలు ఉదయం, మధ్యాహ్నం ఫోటోలు అప్‌లోడ్ చేయాలంటే కిలోమీటర్ల కొద్దీ ప్రయాణించి నెట్‌వర్క్ ఉన్న చోటుకు వెళ్లాల్సి వస్తోందని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉష్ణోగ్రతలు 45డిగ్రీ దాటుతున్నాయని, ఎండ తీవ్రత వల్ల మొబైల్ కెమెరాలు మొరాయిస్తున్నాయని అన్నారు. గ్లేర్ కారణంగా ముఖ గుర్తింపు సరిగ్గా జరగక హాజరు నమోదు కావడం లేదని, దీనివల్ల రోజంతా కష్ట పడినా కూలీ రాకుండా పోతోందని విమర్శించారు. ప్రభుత్వం మొండి వైఖరి వీడి, క్షేత్రస్థాయి పరిస్థితులకు అనుగుణంగా మార్పులు చేయాలని కోరుతూ పలు డిమాండ్లను ఉంచారు. ఆఫ్‌లైన్ మోడ్ ఎన్ఎంఎంఎస్ యాప్‌లో ఆఫ్‌లైన్ ఫోటో క్యాప్చర్ సదుపాయం కల్పించాలి. నెట్‌వర్క్ ప్రాంతానికి వచ్చి నప్పుడు డేటా ఆటోమేటిక్ గా సింక్ అయ్యేలా సాఫ్ట్‌వేర్ మార్చాలి. మాన్యు వల్ మస్టర్ నెట్‌వర్క్ లేని డెడ్ జోన్లలో ఫీల్డ్ అసిస్టెంట్ల ద్వారా మాన్యువల్ మస్టర్ తీసుకునే 'గ్రేస్ పీరియడ్' ఇవ్వాలి.ఒకే ఫోటో విధానం వేసవి దృష్ట్యా మధ్యాహ్నం 12 గంటలకే పనులు ముగించేలా వెసులు బాటు ఇచ్చి, రెండో ఫోటో నిబంధనను రద్దు చేయాలి. మేట్ లకు నాణ్యమైన హై-ఎండ్ మొబైల్స్ లేదా టాబ్ లను ప్రభుత్వం అందించాలని అన్నారు. జిల్లా కలెక్టర్, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పర్యటించి, నెట్ వర్క్ లేని గ్రామాల జాబి తాను సిద్ధం చేయా లని డిమాండ్ చేశారు. అటు వంటి గ్రామా లకు ముఖ హాజరు నుండి మినహాయింపు ఇచ్చి పాత పద్ధతిలోనే హాజరు తీసుకోవాలన్నారు. లేని పక్షంలో కూలీల పక్షాన పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహి స్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి బాబు బొర్రయ్య, జిల్లా కమిటీ సభ్యులు పాయం సీతారామయ్య, మడకం నాగ మణి, ఉపేంద్ర, పాయం సత్యం, తెల్లం తమ్మయ్య, శ్రీను తదిత రులు పాల్గొన్నారు



# పిఠాపురం నియోజవర్గంలో రెచ్చిపోతున్న మట్టి మాఫియా





**రాపర్తి చెరువులో మట్టి అక్రమ తవ్వకాలను పరిశీలించిన పిఠాపురం వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ వంగ గీతా విశ్వనాథ్.**

**పిఠాపురం నియోజవర్గం లో మట్టి తవ్వకాలు వెంటనే ఆపాలి. పిఠాపురం వైస్సార్సీపీ ఇంచార్జ్ వంగా గీత.**

**కాకినాడ జిల్లాపిఠాపురం నియోజవర్గం ( ప్రజా జ్యోతి) బోర శివారెడ్డి.** పిఠాపురం పవన్ కళ్యాణ్ ఇలా ఖాలో మట్టి తవ్వకాలు వెంటనే ఆపాలని పిఠాపురం వైస్సార్సీపీ ఇంచార్జ్ వంగా గీత ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ మట్టిమాఫియాకి విరుద్ధమని అధి కారంలోకి వచ్చారో అదే మట్టిని పిఠాపురం నియోజకవర్గం రాపర్తి,రాయవరం గ్రామాల్లో యధేచ్ఛగా దోచుకుంటున్నారని రైతుల పేరుతో అనుమతులు పొంది చెరువులో మట్టిని తవ్వి తరలిస్తుందని. ఈ అక్రమ మట్టి రవాణా వెంటనే ఆపాలని లేదంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున పోరాటం చేస్తామని వంగా గీత తెలిపారు. ఈ సందర్భంగా వంగా గీత మాట్లాడుతూ దీనిపై పవన్ కళ్యాణ్ స్పందించి చర్యలు తీసుకోవాలని పవన్ కళ్యాణ్ పిఠాపురం నియోజవర్గం రాపర్తి చెరువు లో మట్టి' మాఫియా మాయాజాలం. నాడు పవన్ కళ్యాణ్ గర్జన.. నేడు పిఠాపురంలో అదే 'మట్టి' దందా నడు స్తుందని అధికారుల కళ్లు గప్పి రూల్స్ బ్రేక్ చేస్తున్న రని. పిఠాపురం నియోజకవర్గం రాపర్తి గ్రామ శివారు . గత ప్రభుత్వ హయాంలో చెరువు మట్టిని అమ్ము కుంటున్నారని ఒక్కో రోజుకి రూ. 2 కోట్లు దోచుకుం టున్నారని అప్పటి జనసేన అధినేత ప్రస్తుత డిప్యూటీ సీఎం పవన్ కళ్యా ణ్ గళమెత్తారు. కానీ ఇప్పుడు ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం గడ్డపైనే మట్టి మాఫియా పడగ విప్పుతోందని . నిబంధనల సాక్షిగా అక్రమ దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతుందని పిఠాపురం నియోజకవర్గ పరిధిలో రాపర్తి గ్రామ చెరువు లో రైతు వారి పర్మిషన్ పేరుతో అనుమతులు పొంది, నిలువు దోపిడీకి తెరలేపారు అని తెలియజేశారు. అదేవిధంగా మట్టి రవాణా పవన్ కళ్యాణ్ స్పందించి వెంటనే ఆపాలని లేదంటే వైఎస్ఆర్సిపి ప్రభు త్వం తరపున పోరాటం చేస్తామని వంగా గీత తెలియ జేశారు. ఈ కార్య క్రమం లో వైస్సా ర్సీపీ నాయకులు పాల్గొన్నారు

# గొల్లప్రోలు స్వచ్ఛరత్ స్వచ్ఛ రధం కార్యక్రమం

**ముఖ్యఅతిథిగా కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్.**

**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి,)ప్రతినిధి. బోర శివారెడ్డి.** పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు ఎండిఓ ఆఫీస్ వద్ద బుధవారం స్వచ్ఛ రథం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగేళ్ల ఉదయ శ్రీనివాస్ విచ్చేశారు అనంతరం మహనీయ ఫోటోలకి దండలు వేసి నివాళులర్పించారు . అనంతరం స్వచ్ఛరదం వాహనాన్ని ఒక కిలోమీటర్ మేర నడిపి కార్యకర్తలను ఆకట్టుకున్నారు. ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రతిష్టాత్మకంగా నిర్మించిన వృథా అయిన వస్తువులిస్తే నిత్యావసరాలు - రోజుకు రెండు గ్రామాలకు స్వచ్ఛ రథం శుభ్రమైన పల్లెలే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం స్వచ్ఛ రథాలకు స్వీకారం - ప్రజలకు ఇంటివద్దే వస్తు మార్పిడి విధానంలో నిత్యావసరాలు శుభ్రమైన పల్లెలే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం స్వచ్ఛ రథాలకు స్వీకారం చుట్టింది. ఇంటిలో నెలల తరబడి ఎందుకూ పనికిరాకుండా పడి ఉండే వస్తువులను తీసుకుని వాటికి బదులు నిత్యావసరాలను నేరుగా ఇంటివద్దే అందజేస్తారని . స్వచ్ఛ రథం రోజుకు రెండు గ్రామాలకు వెళ్లేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. మార్కెట్ ధరకు అనుగుణంగా: గొల్లప్రోలు మండలలో కేటాయించిన స్వచ్ఛరథాన్ని ఇటీవలే ఈ వాహనంలో ప్లాస్టిక్ వ్యర్థాలు, లోహపు వస్తువులు తీసుకొని మార్కెట్ ధరకు అనుగుణంగా నగదు అందజేస్తారని.నగదు వద్దంటే నిత్యావసర వసువులను అందిస్తారు. ఈ విధానం వల్ల గ్రామాల్లో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాల సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంది. ప్రభుత్వం మంజూరు చేసిన స్వచ్ఛరథం షెడ్యూల్ ప్రకారం నిర్దేశించిన రోజుల్లో ఆయా గ్రామాల్లో పర్యటిస్తుందిని. గ్రామాలను శుభ్రంగా ఉంచే ప్రక్రియలో ఇదో ముందడుగుగా నిలుస్తుందని తెలిపారు. స్వచ్ఛ రథం నిర్వహణకు ప్రభుత్వం నెలకు రూ. 25 వేల చొప్పున అందిస్తుంది. నిర్వాహకులు కేజీ పాత ఇనుము రూ. 20, పేపర్లు రూ.15, పుస్తకాలు రూ. 10, అట్టపెట్టెలు రూ.10, ప్లాస్టిక్ సీసాలు రూ. 20, స్టీలు వస్తువులు రూ. 20, అల్యూమినియం రూ. 120, గాజుసీసా రూ. 2 చొప్పున కొనుగోలు చేస్తున్నారు. వస్తుమార్పిడి విధానం కావాలని కోరుకునే వారికి కొబ్బరినూనె, సబ్బులు, ఉల్లిపాయలు, కందిపప్పు, గోధుమపిండి ఇలా పలురకాల నిత్యావసర సరకులు అందిస్తున్నారు. పలు జిల్లాల్లో ప్రయోగాత్మకంగా ప్రారంభించిన ఈ స్వచ్ఛ రథాలతో మంచి ఫలితాలు రావడంతో రాష్ట్రవ్యాప్తంగా వీటిని ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రజలు తమ ఇళ్లలోని ప్లాస్టిక్ వ్యర్థాల మొదలు పాత పుస్తకాల వరకూ స్వచ్ఛ రథాలకు ఇచ్చి, అవసరమైన నిత్యావసరాలు తీసుకెళ్లొచ్చు. గ్రామాల్లో పారిశుద్ధ్య సమస్య పరిష్కారం కోసం ఈ విధానాన్ని పరిష్కారం: ప్రజలు మురుగు కాలువల్లో పడేస్తున్న పాడైన ప్లాస్టిక్ వస్తువులు, పాత పుస్తకాలు, పేపర్లు, కాపర్, అల్యూమినియం, ఐరన్ తదితర వస్తువులను సేకరించి నిత్యావసరాలను స్వచ్ఛ రథాల ద్వారా అందిస్తున్నారు. నాలుగు నెలల్లో ఆరు జిల్లాల్లో కలిపి మొత్తం 1.92 లక్షల కిలోల ఘన వ్యర్థాలు సేకరించి రూ.2.95 కోట్ల విలువైన నిత్యావసరాలు ప్రజలకు అందించారు. స్వచ్ఛ రథాలు ఏర్పాటు చేసిన పంచాయతీల్లో పారిశుద్ధ్య సమస్య కూడా పరిష్కారమైనట్లు అధికారులు గుర్తించారు. ప్రత్యేకించి మురుకు కాలువల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు, ఇతర ఘన వ్యర్థాలు పారబోసే విధానానికి పరిష్కారం లభించింది. అన్ని జిల్లాల్లోనూ ఈ స్వచ్ఛ రథాలు ప్రవేశపెట్టారు ప్రభుత్వ ఆదేశాలతో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ 100 వాహనాలు సిద్ధం చేస్తోంది. అందుకు సంబంధించి ఆ శాఖ అధికారులు ప్రత్యేక మార్గదర్శకాలు జారీ చేశారు. వాటికి అనుగుణంగా స్వచ్ఛ రథాలు ప్రారంభించాలని జిల్లా అధికారులను ఆదేశించారు. ఇప్పటి వరకు కొన్ని సేకరించిన ప్లాస్టిక్ వస్తువులు, పేపర్లు ఇతర ఘన వ్యర్థాల వివరాలు ఆరు జిల్లాల్లో ప్రస్తుతం తిప్పుతున్న స్వచ్ఛ ఇప్పటివరకు ఘన వ్యర్థాలు 1,92,448 కిలోలు సేకరించగా, ప్రజలకు రూ.2.95 కోట్ల విలువైన నిత్యావసరాలు అందజేశారని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జ్యోతుల శ్రీనివాస్ ,ఎంపీడీవో సైలట్ రాజు , తహసిల్దార్ రాంగోపాల్ , జనసేన నాయకులు, కార్యకర్తలు ,పాల్గొన్నారు.




## పోలవరంలో సందడిగా 'ఓనీల' పండుగ ముఖ్య అతిథిగా శాప్ డైరెక్టర్ జగదీశ్వరి

(పోలవరం ప్రతినిధి ప్రజాజ్యోతి) పోలవరం మండల కేంద్రంలో శుక్రవారం నాడు 'ఓనీల'



(లంగా-ఓణీ) పండుగ అత్యంత వైభవంగా, కన్నులపండువగా జరిగింది. స్థానిక డిప్యూటీ ఎంపీడీవో విజయ్ కుమారి మరియు రఫీ దంపతుల కుమార్తెల ఓనీల వేడుకకు పోలవరం వాసులు, బంధుమిత్రులు భారీగా తరలివచ్చారు. ముఖ్య అతిథిగా శాప్ డైరెక్టర్ సందడి ఈ వేడుకకు ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ (శాప్) డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆమె రాకతో వేడుక ప్రాంగణంలో సరికొత్త ఉత్సాహం, సందడి నెలకొంది. చిన్నారులతో ఎంతో సాన్నిహిత్యంగా మాట్లాడిన జగదీశ్వరి, వారి ముచ్చట్లను అడిగి తెలుసుకుని అందరినీ అలరించారు. చిన్నారులకు ఆశీర్వాదం సాంప్రదాయ నూతన వస్త్రాలు ధరించి మెరిసిపోతున్న చిన్నారులను ఆమె ప్రత్యేకంగా అభినందించారు. వారికి శుభాకాంక్షలు తెలుపుతూ, ఉజ్వలమైన భవిష్యత్తు ఉండాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు. అనంతరం విజయ్ కుమారి-రఫీ దంపతులను మరియు వారి కుటుంబ సభ్యులను కలిసి శుభాకాంక్షలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బంధుమిత్రులు, మండల అధికారులు మరియు స్థానిక ముఖ్య నాయకులు పాల్గొన్నారు. చిన్నారుల చిరునవ్వులు, పెద్దల దీవెనలు, అతిథుల సందడి మధ్య ఈ 'ఓనీల' వేడుక అత్యంత ఘనంగా ముగిసింది.

## డా. బి. ఆర్. అంభేద్కర్ కోనసీమ జిల్లా, ముమ్మిడివరం :-

**వివాహిత అనుమాదాస్పద మృతి..**



**కాట్రేనికోన ప్రజాజ్యోతి** డా బి ఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండలం పల్లంకుర్రు పంచాయతీ పరిధిలో తమ్ముయిచెరువు గ్రామంలో వివాహేతారా మృతురాలు స్వర్ణ కుమారి(22) కుటుంబ సభ్యులు పిర్యాదు మేరకు కేసునమోదుచేసి దర్యాప్తు చేస్తున్న కాట్రేనికోన పోలీసులు తెలిపారు జి. వేమవరం గ్రామానికి చెందిన స్వర్ణ కుమారి పల్లంకుర్రు కు చెందిన బందువు దాసరి దనుంజయ్ తో సంవత్సరం క్రితం వివాహం జరిగింది మంగళవారం మద్యాహ్నం భర్త దనుంజయ్ ఉపాదికోసం బయటకు వెళ్లిన తరువాత స్వర్ణకుమారి ఇంట్లోనే మేడ మీద తమ గదిలో ఉంది. ఎంతకూ బయటకు రాకపోవడం కుటుంబ సభ్యులు పిలిచినా రాకపోవడం, ఫోన్ చేసినా స్పందిచక పోవడం తో, తలుపు తీసి చూస్తే స్వర్ణకుమారి ఉరేసుకుని ఉండటం గమనించి ఆసుపత్రికి తరలించారు.. అయితే అప్పటికే ఆమె మృతి చెందినట్లు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు తెలిపారు భార్యా భర్తల మద్య చిన్న చిన్న మనస్పర్థలకే స్వర్ణ కుమారి ఆత్మహత్యకు పాల్పిందని అత్తింటివారు పేర్కొంటుండగా, అత్తింటి వారి వేదింపులవలనే తమ కుమార్తె మృతి చెందిందని మృతురాలు పుట్టింటివారు ఆరోపిస్తూ పోలీసులుకు పిర్యాదు చేశారు..

## దేవర మహోత్సవంలో పాల్గొన్న

**కాటసాని రామిరెడ్డి**





**బనగానపల్లె( సంజామల) ప్రజాజ్యోతి** సంజామల మండలం నొస్సం గ్రామ దేవర మహోత్సవ కార్యక్రమానికి హాజరు అయి అమ్మవారిని దర్శించుకుని విందు కార్యక్రమానికి హాజరు అయిన బనగానపల్లె మాజీ శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డి అవుకు మండలం వైఎస్ఆర్సిపి కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి పాల్గొన్న జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ మల్కిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, గుండం సూర్యప్రకాశ్ రెడ్డి, సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, పోచా శీలా రెడ్డి, సంజామల మండలం ఎంపీపీ పోచా రమాదేవి, అంబటి రవి రెడ్డి, భీమిరెడ్డి ప్రతాపరెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు

# కోరసవాడలో సెంటూరియన్ యూనివర్సిటీ విద్యార్థుల సందడి

**రైతులకు ఆధునిక వ్యవసాయంపై అవగాహన**

**(పోలవరం ప్రతినిధి ప్రజాజ్యోతి)** గ్రామీణ వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులను రైతులకు చేరువ చేస్తూ, ఒడిశా రాష్ట్రంలోని సెంటూరియన్ యూనివర్సిటీ వ్యవసాయ విద్యార్థులు ప్రశంసనీయమైన కార్యక్రమాన్ని నిర్వహించారు. తమ గ్రామీణ వ్యవసాయ పనుల అనుభవ కార్యక్రమం లో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లోని కోరసవాడ గ్రామాన్ని సందర్శించి, రైతులతో ముఖాముఖి చర్చలు జరిపారు. ?క్షేత్రస్థాయిలో సమస్యల పరిశీలన ?విద్యార్థులు రైతుల పొలాలను సందర్శించి, ప్రస్తుత సాగులో వారు ఎదుర్కొంటున్న సవాళ్లు, వాతావరణ మార్పుల ప్రభావం మరియు పురుగుల ఉధృతి గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం రైతులకు మేలైన యాజమాన్య పద్ధతులపై తగిన సలహాలు సూచించారు. కీటక నియంత్రణపై ప్రత్యక్ష ప్రదర్శన ముఖ్యంగా పంటలను ఆశించే పురుగుల నివారణకు తక్కువ ఖర్చుతో కూడిన పద్ధతులను విద్యార్థులు వివరించారు. పసుపు స్టిక్కీ ట్రాప్స్: పసుపు అంటుకునే ఉచ్చుల ప్రాముఖ్యతను, వాటిని ఎలా ఏర్పాటు చేసుకోవాలో రైతులకు ప్రత్యక్షంగా చూపిస్తూ వివరించారు. మొక్కజొన్నలో రక్షణ: మొక్కజొన్న పంటను ఆశించే కీటకాలను అరికట్టడానికి కేవలం రసాయనాలపైనే

ఆధారపడకుండా, సాంస్కృతిక మరియు జీవ నియంత్రణ పద్ధతుల ద్వారా పంటను ఎలా కాపాడుకోవాలో అవగాహన కల్పించారు. ఉత్కల్ కృషి మేళాపై ప్రచారం యూనివర్సిటీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే 'ఉత్కల్ కృషి మేళా' గురించి రైతులకు వివరిస్తూ.. ఈ మేళాలో



ప్రదర్శించే ఆధునిక వ్యవసాయ యంత్రాలు, కొత్త రకపు వంగడాలు మరియు శాస్త్రవేత్తలతో చర్చించే అవకాశాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతు దినోత్సవ వేడుకలు జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా గ్రామంలో రైతులతో కలిసి వేడుకలు నిర్వహించి, అన్నదాతల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విద్యార్థులు భవ్య, శ్రావ్య, ఝాన్సీ, ప్రణతి, శరణ్య పాల్గొని, రైతులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిస్తూ తమ వంతు సహకారాన్ని అందించారు. విద్యార్థుల చొరవను గ్రామ రైతులు మరియు పెద్దలు అభినందించారు.

# ఆర్ అండ్ బి కొబ్బరి చెట్లు మాయం

**కాట్రేనికోన ప్రజాజ్యోతి** డా బి ఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండలం అడిగేవాడు లేకపోతే అధికారులకు కూడా తెలియదు అన్నట్లు ప్రభుత్వానికి చెందిన కొబ్బరి చెట్లను ఒక అక్రమార్కుడు రాత్రికి రాత్రి మాయం చేశాడు. కాట్రేనికోన మండలం చెయ్యేరు పంచాయతీ పరిధిలోని గొరగన మూడి వద్ద ఆర్ అండ్ బి రోడ్డు పక్కన ఉన్న కొబ్బరి చెట్లను ఒక అక్రమార్కుడు మంగళవారం రాత్రి వేళ్ళతో సహా పెకలించి వేశాడు. గతంలో వీటిని చెట్టు పట్టా పథకం కింద ఎస్సీ సామాజిక వర్గానికి ప్రభుత్వం ఇచ్చింది. ఇదే గ్రామానికి చెందిన ఒక వ్యక్తి వీటిని లీజుకు తీసుకున్నాడు. ఈ చెట్లు వెనకాల ఉన్న వరి చేనును కప్పే ప్రయత్నం చేస్తున్నారు. అందుకు ఈ చెట్లు అడ్డంకిగా మారాయి. కొబ్బరి చెట్లు తొలగిస్తే రూ 50 వేలు ఇచ్చేందుకు ఒప్పందం కుదిరినట్లు సమాచారం. దీంతో రాత్రికి రాత్రే జెసిబి సహాయంతో వేళ్ళతో సహా ఈ కొబ్బరి చెట్లను పెకలించేశారు. ఆర్ అండ్ బి సిబ్బంది ఏం చేస్తున్నారు తమ శాఖకు చెందిన కొబ్బరి చెట్లు మాయం చేస్తున్నారన్న సంగతి ముందే సమాచారం ఉన్నప్పటికీ ఆర్ అండ్ బి సిబ్బంది స్పందించలేదు. గతంలో ఇదే ప్రాంతంలో ఒక నిద్ర గన్నేరు చెట్టుని సైతం పట్టపగలు నరికి ట్రాక్టర్ల పై తరలించి అమ్ముకున్నారు.అయితే ఇందులో వీరికి కూడా వాటాలు ఉండడం వలన స్పందించి ఉండకపోవచ్చునన్న అనుమానాలు స్థానికుల్లో వ్యక్తం



అవుతున్నాయి. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేయనున్నట్లు గ్రామస్తులు ఒకరు తెలిపారు. ఈ విషయమై ఆర్ అండ్ బి జే రమేష్ ను వివరణ కోరగా విచారించి సంబంధిత వ్యక్తులకు నోటీసులు జారీ చేసి నష్టాన్ని భర్తీ చేస్తామని, సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని అన్నారు.

# జలధార--జలహారతి వేగవంతం చేయాలి... ప్రతి గ్రామంలో నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం: కలెక్టర్ డా. వినోద్ కుమార్

**బాపట్ల ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల జిల్లా వ్యాప్తంగా నీటి సమస్యల నివారణకు ప్రభుత్వం చేపట్టిన జలధార,జలహారతి కార్యక్రమాన్ని సమగ్రంగా అమలు చేసి ప్రతి గ్రామంలో నీటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. వినోద్ కుమార్ వాసుదేవ అధికారులను ఆదేశించారు. వేమూరు మండలం అబ్బనగూడవల్లి గ్రామంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని పనులను ప్రారంభించారు.గ్రామంలోని పెద్ద చెరువు వద్ద మొక్క నాటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన కలెక్టర్, చెరువు పరిసరాల్లో నాటిన మొక్కల సంరక్షణపై అధికారులను ప్రశ్నించారు. చెట్లను స్థానికులకు దత్తతగా ఇచ్చి వాటి సంరక్షణ బాధ్యత అప్పగించాలని సూచించారు.వర్షపు నీరు వృథా కాకుండా భూగర్భ జలాల పెంపుకు చర్యలు అవసరమని పేర్కొంటూ, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఇంకుడు గుంత నిర్మాణ పనులను ప్రారంభించారు. ఏప్రిల్ నుంచి జూన్ వరకు 100 రోజులపాటు అమలు చేస్తున్న ఈ కార్యక్రమంలో భాగంగా కాలువల మరమ్మత్తులు, చెరువుల ఆధునీకరణ, భూగర్భ జలాల పెంపు, చెట్ల పెంపకం వంటి పనులు చేపడుతున్నట్లు తెలిపారు.అబ్బనగూడవల్లిలో ఉన్న 8 కాలువల్లో 3 పనులు ప్రారం భమయ్యాయని, మిగిలిన పనులకు త్వరలో అనుమతులు ఇస్తామని చెప్పారు. ఉపాధి హామీ పథకం కింద గ్రామస్తులు పెద్దఎత్తున పాల్గొనాలని సూచించారు. అధిక ఉష్ణోగ్రతల నేపథ్యంలో పనులను ఉదయం 6 నుంచి 10 గంటల మధ్య నిర్వహించాలని, పనిస్థలాల్లో తాగునీరు, షెడ్లు, మెడికల్ కిట్లు అందు బాటులో ఉంచాలని ఆదే శించారు. ప్రతి ఇంటికి సోక్ పిట్లు ఏర్పాటు చేసి వృథా నీటిని భూగర్భ జలాల పెంపుకు వినియోగిం చాలని, ఇందుకు ప్రభుత్వం రూ. 6,000 సాయం అందిస్తోందని తెలిపారు. గ్రామస్తులు నీటి, విద్యుత్ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, కృష్ణానది కాలువకు సంవ త్సరాలుగా నీరు రాకపోవడంపై అధికారులను వివరణ కోరారు. చెక్ డ్యామ్ మరమ్మతులు కారణమని



తెలియడంతో, అవసరమైన నిధులు కేటాయించి సమస్యను పరి ష్కరించాలని ఆదేశిం చారు.వ్యవసాయంలో మార్పులు అవసరమని సూచిస్తూ, తక్కువ నీరు అవసరమయ్యే ఉద్యానవన పంటలు, ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించాలని రైతులకు సూచించారు. కార్యక్రమం అనంతరం వేమూరు రహదారిపై ఉన్న నయారా పెట్రోల్ బంక్‌ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి, ఇంధన నిల్వలు, సరఫరా విధానంపై వివరాలు తెలుసుకున్నారు. అనంతరం వెల టూరు,తెనాలి మార్గంలో ప్రమాదాలు ఎక్కువగా జరు గుతున్న ప్రాంతాన్ని పరిశీలించి రహదారి భద్రత చర్యలు చేపట్టాలని ఆర్ అండ్ బి అధి. కారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో రేపల్లె ఆర్డీవో శ్రీదేవి, డ్వామా పీడీ విజయలక్ష్మి, ఉద్యానవన శాఖ అధికారి ఖలీమ్, చిన్న నీటిపారుదల పీడీ వెంకటరమణ, ఎంపీడీవో రవికుమార్, తహసీల్దార్ నాగ రాజారావు తదితరులు పాల్గొన్నారు.

భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమానికి 4 పథకాల పునరుద్ధరణ

అర్హులైన కార్మికులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ డా. ఎ. సిరినంద్యాల( కర్నూలు) ప్రజాజ్యోతి ఎప్రిల్ = 29 జిల్లాలోని భవన మరియు ఇతర నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, గౌరవనీయులైన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వారి ఆదేశాల మేరకు నాలుగు ముఖ్యమైన సంక్షేమ పథకాలను పునరుద్ధరించడంతో పాటు 01-03-2026 నుండి అమల్లోకి తీసుకువచ్చినట్లు జిల్లా కలెక్టర్ డా. ఎ. సిరి బుదవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...భవన మరియు ఇతర నిర్మాణ రంగంలో పనిచేసే కార్మికుల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నదన్నారు. ఈ పథకాల ద్వారా వివాహ కానుకగా రూ. 20,000/-, ప్రసూతి సహాయంగా రూ. 20,000/-, సహజ మరణానికి రూ. 60,000/- మరియు అంత్యక్రియల ఖర్చులకు రూ. 20,000/- ఆర్థిక సహాయం అందజేయబడుతుందని వివరించారు. ఈ ప్రయోజనాలు పొందాలంటే భవన మరియు ఇతర నిర్మాణ కార్మికులకు గుర్తింపు కార్డు తప్పనిసరిగా ఉండాలని, అర్హులైన కార్మికులు తమ దరఖాస్తులను తమ పరిధిలోని డిజిటల్ అసిస్టెంట్ లేదా వార్డు ఎడ్యుకేషన్ ు డెవలప్‌మెంట్ సెక్రటరీ ద్వారా లో నమోదు చేసుకోవాలని సూచించారు. అలాగే, ఇంకా నమోదు చేయించుకోని కార్మికులు తప్పనిసరిగా ఆంధ్రప్రదేశ్ భవన మరియు ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డులో లబ్ధిదారులుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ పథకాల ద్వారా కార్మికుల జీవనోపాధి భద్రత మరింత బలోపేతం అవుతుందని ఆమె పేర్కొన్నారు.



జిల్లాలోని అన్ని అర్హులైన కార్మికులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను పొందాలని జిల్లా కలెక్టర్ డా. ఎ. సిరి ఆకాంక్షించారు.

## డ్రైనేజీల్లో షిల్టు తొలగింపు



**కాట్రేనికోన ప్రజాజ్యోతి** డా బి ఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా కాట్రేనికోన మండలం కాట్రేనికోన పంచాయతీ పరిధిలోని డ్రైనేజీల్లో పేరుకుపోయిన షిల్టును గత నాలుగు రోజులుగా ప్రత్యేక కార్మికులతోతొలగిస్తున్నారు. రానున్న వర్షాకాలం దృష్ట్యా షెల్టును తొలగిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి జే వి వి సత్యనారాయణ తెలిపారు. గ్రామంలోని డ్రైనేజీ సౌకర్యం ఉన్న ప్రజానీకం డ్రైనేజీలను సక్రమ పద్ధతిలో వినియోగించుకోవాలని ఆయన కోరారు. కొబ్బరి బొండాలు, ఇతర చెత్తాచెదారం వేయడం వల్ల నీరు సక్రమంగా ప్రవహించదని, తరచూ పూడికలు ఏర్పడతాయని ఆయన అన్నారు.

## పనుల్లో వేగం పెంచాలి...
## సమన్వయం కీలకం - ఆర్డీఓ



**బాపట్ల ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం ఆర్డీఓ, ఈఆర్ఓ పి. గ్లోరియా ఆధ్వర్యంలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో విస్తృత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ, నమోదులో ఖచ్చితత్వం, పారదర్శకత వంటి అంశాలపై సవివరంగా చర్చించారు. బాపట్ల పరిధిలో జరుగుతున్న మ్యాపింగ్ పనుల పురోగతిపై అధికారులు వివరాలు అందించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ జి. రఘునాథ రెడ్డి, తహసీల్దార్లు సలీమా, శ్రీదేవి సహా అన్ని ఏఈఆర్ఓలు (ఏఈఆర్వోస్) సమావేశానికి హాజరై తమ తమ పరిధిలో చేపట్టిన చర్యలను వివరించారు. సమావేశంలో కర్లపాలెం మండలంలోని కొన్ని పంచాయతీల్లో వార్డుల విభజన ప్రక్రియలో ఒకటవకలు ఉన్నాయని రాజకీయ పార్టీల ప్రతినిధులు ఆర్డీఓ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన ఆర్డీఓ సంబంధిత జిల్లా పంచాయతీ అధికారికి విషయాన్ని తెలియజేసి తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అలాగే బాపట్ల పట్టణంలో ఓటర్ల మ్యాపింగ్ శాతం తక్కువగా ఉన్నదని గుర్తించిన ఆర్డీఓ, ప్రక్రియను వేగవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్‌కు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. మ్యాపింగ్ ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా, ఖచ్చితత్వంతో నిర్వహించాల్సిన అవసరాన్ని కూడా ఆమె నొక్కిచెప్పారు. సమావేశంలో పాల్గొన్న అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ అభిప్రాయాలు, సూచనలు వెల్లడించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తే మ్యాపింగ్ ప్రక్రియ మరింత సమర్థవంతంగా పూర్తవుతుందని ఆర్డీఓ సూచించారు..

## కరాటే పోటీలో మెరిసిన
## ఆణిముత్యం కౌశిక్ సాయి గౌడ్



**బ్రహ్మంగారిమఠం - ప్రజా జ్యోతి ఏప్రిల్ 29** మండల కేంద్రానికి చెందిన కౌశిక్ సాయి గౌడ్ (13)ఢిల్లీలో జరిగిన కరాటే పోటీలలో బంగారు పతకం సాధించడంతో వారి తల్లిదండ్రులు మరియు గౌడ బంధువులు హర్షం వ్యక్తం చేసి కౌశిక్ సాయి గౌడ్ ను ఘనంగా సన్మానించారు. పూర్తి వివరాల్లోకి వెళితే మండల కేంద్రంలో ఉన్న ఎస్.వి.బి హోటల్, ఎస్.వి.బి స్వీట్ స్టాల్,ఎస్.వి.బి సూపర్ మార్కెట్ అధినేత ఇటుకల ప్రసాద్ గౌడ్ తమ్ముడు భాస్కర్ గౌడ్ కుమారుడైన కౌశిక్ సాయి (13) పోరుమామిళ్లలోని వైష్ణవి స్కూల్ లో9వ తరగతి చదువుతూ,స్థానికంగా ఉన్న కరాటే గురువు గుర్రం శార్వాణి వద్ద శిక్షణ పొందుతూ ఒంగోలులో జరిగిన కరాటే పోటీలలో పాల్గొని సిల్వర్ పతకాన్ని సాధించడం జరిగింది.అనంతరం తన గురువుగారి పట్టుదలతో ఢిల్లీలో జరిగిన కరాటే పోటీలలో పాల్గొని బంగారు పతకాన్ని సాధించడం జరిగింది.అలాగే నార్వే లో జరిగే కరాటే పోటీలకు కూడా ఈ బాలుడు సెలెక్ట్ కావడం మఠం మండల ప్రజలందరికీ గర్వించదగ్గ విషయం.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల ఉపాధ్యక్షులు మరియు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శీలం నరసింహులు గౌడ్, ఇటుకల ప్రసాద్ గౌడ్, ఇటుకల రవికుమార్ గౌడ్, ఇటుకల విజయ్ కుమార్ గౌడ్, ఇటుకల రామ్మోహన్ గౌడ్,ఇటుకల శివ సాయి గౌడ్, జగిలేటి కుల్లాయి స్వామి గౌడ్, ఇటుకల ఈశ్వరయ్య గౌడ్, దొంతి హరి గౌడ్, ఇటుకల కుమార్ గౌడ్, ఇటుకల వివేక్ గౌడ్, మహేందర్ గౌడ్ మరియు వీరి బంధువులు పాల్గొన్నారు.

## జనాగ్రహసభకు బారీ ప్రణాళిక

**హైదరాబాద్ :** మే 10వ తేదీన ప్రధాని మోదీ తెలంగాణలో పర్యటంచనున్నారు. కేంద్రంలో మూడోసారి బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రధాని తొలిసారిగా తెలంగాణకు వస్తుండటంతో, దీనిని ఒక చారిత్రాత్మక విజయ సంకేతంగా మలిచేందుకు రాష్ట్ర బీజేపీ సర్వశక్తులూ ఒడ్డుతోంది.సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు 'జనాగ్రహ సభ'గా రాష్ట్ర బీజేపీ నేతలు నామకరణం చేశారు.రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, విపక్ష బీఆర్ఎస్ వైఫల్యాలపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను (ఆగ్రహాన్ని) ఓట్లుగా మలుచుకోవాలన్నది బీజేపీ ఉద్దేశ్యం.ఈ సభను రాష్ట్రంలో మునుపెన్నడూ లేని విధంగా నిర్వహించేందుకు బీజేపీ నేతలు సన్నద్ధమవుతున్నారు.

# హోటల్లలో మున్సిపల్ హెల్త్ ఇన్స్పెక్టర్ కళ్యాణ్ చక్రవర్తి తనిఖీలు





**అపరిశుభ్రంగా హోటల్లు నిర్వహిస్తే చర్యలు తప్పవు: కళ్యాణ్ చక్రవర్తి**

**గుంతకల్లు ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి):** అపరిశుభ్రంగా హోటల్లు నిర్వహిస్తే చర్యలు తప్పవని గుంతకల్లు మున్సిపల్ హెల్త్ ఇన్స్పెక్టర్ కళ్యాణ్ చక్రవర్తి హెచ్చరించా రు. బుధవారం గుంతకల్లు మున్సిపాలిటీ లో రైల్వే స్టేషన్ రోడ్డు నందుగల పవిత్ర వెజ్ రెస్టారెంట్, భవాని టిఫిన్ సెంటర్, వెంక టరమణ హోటల్స్ నందు కిచెన్ ప్రాంతం ను మున్సిపల్ హెల్త్ ఇన్స్పెక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, సెంట్రీ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ముమ్మరం గా తనిఖీలు నిర్వహించి, కిచెన్ లో రిఫ్రిజిరేటర్ లో ఉన్న వస్తువులను పరిశీలించారు. ఈ సందర్భంగా కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని హోటల్ లు, టిఫిన్ సెంటర్ లు నిర్వహిస్తున్న నిర్వాహకు లు హోటల్ లోని కిచెన్ లో ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని, హోటల్స్ నందు సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడరాదని నిర్వాహకులకు హెచ్చరించా రు. మటన్, చికెన్ వంటి ఆహార పదార్థాలు ఏ రోజుకు ఆ రోజే తీసుకొని వండాలని అన్నారు. మటన్, చికెన్ తీసుకొచ్చి రిఫ్రి జిరేటర్ లో పెట్టి రోజుల తరబడి ఉంచి వండితే అవి తిన్న ప్రజలు అనారోగ్యాల బారిన పడే అవకాశం ఉందన్నారు. ఈ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, హోటల్లో నిబం ధనలు పాటిం చకుండా హోటల్ నిర్వహిస్తే మరోసారి తనిఖీలలో పట్టుబడితే హోటల్ లను సీజ్ చేయడం జరుగు తుందన్నారు. హోటల్ లో ఉన్న వ్యర్థాలను చెత్తను ఏ రోజుకు ఆరోజే మున్సిపాలి టీ నుంచి వచ్చిన వాహనా లలో వేసి శుభ్రంగా ఉంచు కోవాలన్నారు. ప్రజలు మున్సిపాలిటీ పరిధిలో ఎక్కడ ఏ హోటల్ లో కూడా అపరిశుభ్రంగా ఉన్న ఎలాంటి ఇబ్బందులు ఉన్న నేరుగా మున్సిపల్ కారా ్యలయంలో ఫిర్యాదు చేయాలన్నారు. ఈ కార్య క్రమంలో మున్సిపల్ సిబ్బంది, సచివా లయం సానిటరీ సెక్రటరీ పాల్గొన్నారు.

# మేడేను జయప్రదం చేయండి

## : సిఐటియు పిలుపు

## ప్రపంచ కార్మికులారా ఐక్యమవ్వండి.. హక్కుల కోసం పోరాడండి!

**పోరుమామిళ్ల, అర్బన్ ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** ప్రపంచ కార్మిక దినోత్సవం (మేడే) సందర్భంగా మే ఒకటో తేదీన నిర్వహించే కార్యక్రమాలను కార్మికులందరూ కలిసికట్టుగా జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి యన్. భైరవప్రసాదు పిలుపునిచ్చారు. బుధవారం ఉదయం స్థానిక సిఐటియు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పోరాడి సాధించుకున్న హక్కులను కాపాడుకుందాం ఈ సందర్భంగా భైరవప్రసాదు మాట్లాడుతూ.. 1886లో అమెరికాలోని చికాగో నగరంలో ఎనిమిది గంటల పని దినం కోసం కార్మికులు జరిపిన వీరోచిత పోరాట ఫలితమే నేటి మేడే అని గుర్తుచేశారు. లక్షలాది మంది కార్మికుల త్యాగాలు, చిందిన ఎర్ర రక్తంతోనే ఎర్రజెండా ఆవిర్భవించిందని, ఆ స్ఫూర్తితోనే ఎనిమిది గంటల పని హక్కును సాధించుకున్నామని తెలిపారు. అనంతరం ఆయన కేంద్ర ప్రభుత్వ తీరును ఎండగట్టారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని మార్చి, బిజెపి ప్రభుత్వం 12 గంటల పని దినాలుగా ప్రకటించడం దారుణమన్నారు. కార్మికుల హక్కులను ఉక్కుపాదంతో తొక్కుతున్నారని మండిపడ్డారు. చికాగో పోరాట స్ఫూర్తితో కార్మికులందరూ ఐక్యమై హక్కుల సాధన కోసం ముందుకు సాగాలని ఆయన కోరారు. పోరుమామిళ్లలో నిర్వహించే మేడే ఉత్సవాలకు అంగన్వాడీలు, ఆశా కార్యకర్తలు, భవన నిర్మాణ కార్మికులు, ఉపాధి హామీ కూలీలు, ఆటో డ్రైవర్లు, హమాలీలు, శానిటేషన్ వర్కర్లు, హాస్పిటల్ సిబ్బంది మరియు అన్ని వర్గాల కార్మికులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి ప్రకాష్, అధ్యక్షులు సోమయ్య,




ఐద్వా జిల్లా కార్యదర్శి షేక్ గౌసియాబేగం, జిలానీ భాష, బడేపీరా, జమాల్, ఓబులయ్య, రత్నం, అలీ భాష, హంద్రయ్య, బీబి, మేరీ, వెంకటసుబ్బమ్మ, వెంకటమ్మ, లక్ష్మి, ఫాతిమా తదితరులు పాల్గొన్నారు

## ఆర్టీసీ బస్సు ఢీకొని ద్విచక్ర వాహనదారుడు మృతి




**తాళ్లపూడి, ఏప్రియల్ 29, ప్రజాజ్యోతి న్యూస్** ఆర్టీసీ బస్సు ఢీకొని అక్కడికక్కడే మృతి చెందిన ద్విచక్ర వాహనదారుడు మలకపల్లి గ్రామానికి చెందిన గెడ్డం రాజు (63)బుధవారం ఉదయం టీవీఎస్ ఎక్సెల్ పై పెద్దేవం వైపు వెళుతుండగా రావూరుపాడు బస్టాండ్ కూడలి వద్ద ఆర్టీసీ బస్సు ఢీకొన్న సంఘటనలో ప్రమాద స్థలంలోనే మృతి మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై టి రామకృష్ణ తెలిపారు

## అమెరికా పర్యటనకు వెళ్తున్న ఎమ్మెల్యే సత్యప్రభకు శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ నాయకులు

ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి,పర్వత సురేష్,అంబటి బుజ్జి,వెలుగుల నాని



**కాకినాడ జిల్లా ఏప్రిల్ 29( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ప్రత్తిపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా అమెరికా పర్యటనకు వెళుతున్న సందర్భంగా కాకినాడ జిల్లా ఎంపీపీ సమాఖ్య సంఘ అధ్యక్షులు,ఏలేశ్వరం ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి,రాష్ట్ర టీడీపీ కార్యదర్శి, అన్నవరం దేవస్థానం పాలకమండలి సభ్యులు పర్వత సురేష్, ప్రత్తిపాడు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ అభివృద్ధి కమిటీ చైర్మన్ వెలుగుల నాని,యువ నాయకులు అంబటి బుజ్జి,దలే నవీన్,అంబటి రాంబాబు,బొల్లు మనోజ్ తదితరుల శుభాకాంక్షలు తెలియచేశారు.అమెరికా పర్యటనకు వెళుతున్న సందర్భంగా భాగంగా ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభను హైదరాబాద్ ఎయిర్ పోర్టులో కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు.

## ఎంఎంఆర్ మల్టీ సూపం స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణంనకు

శంకుస్థాపన చేస్తున్న ముదునూరి



**కాకినాడ జిల్లా ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** జగ్గంపేట నేషనల్ హైవే ని అనుకొని వీ.వీ.= మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణంలో శంకుస్థాపన చేస్తున్న హాస్పిటల్ అధినేత ముదునూరి మురళికృష్ణం రాజు వారి సతీమణి మాజీ జెడ్పిటిసి ముదునూరి లోవలక్ష్మి ఈ కార్యక్రమంలో ముదునూరి సీతారామరాజు ,వారి కుటుంబ సభ్యులు,స్నేహితులు,తదితరులు పాల్గొన్నారు

## జబ్బార్ కాలనీలో విస్తృత తనిఖీలు



**బాపట్ల ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** జిల్లాలో నేరాల నియంత్రణకు పోలీసులు మరింత దూకుడు పెంచారు. జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్, ఐపీఎస్ ఆదేశాల మేరకు చీరాల సబ్‌డివిజన్ పరిధిలో వేటపాలెం పోలీస్ స్టేషన్‌లోని జబ్బార్ కాలనీలో బుధవారం భారీ స్థాయిలో కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించారు.ఈ తనిఖీలను చీరాల డీఎస్పీ ఎం.డి. మోయిన్ ఆధ్వర్యంలో, చీరాల 1టౌన్, 2టౌన్, రూరల్ సీఐలు, సబ్‌డివిజన్ పరిధిలోని ఎస్‌ఐలు మరియు సుమారు 100 మంది పోలీస్ సిబ్బంది పాల్గొని చేపట్టారు. కాలనీలోని ప్రతి ఇంటిని క్షుణ్ణంగా పరిశీలిస్తూ, గుర్తింపు పత్రాల ఆధారంగా అనుమానితులపై ఆరా తీశారు.తనిఖీలలో భాగంగా సరైన పత్రాలు లేని వాహనాలపై ప్రత్యేక దృష్టి సారించిన పోలీసులు, అనుమానాస్పదంగా గుర్తించిన 4 ఆటోలు, 30 మోటార్ సైకిళ్లను సీజ్ చేశారు.ఈ సందర్భంగా డీఎస్పీ ఎం.డి. మోయిన్ మాట్లాడుతూ, జిల్లాలో శాంతిభద్రతలను కాపాడటం, నేరాలను అరికట్టడం లక్ష్యంగా ఇలాంటి తనిఖీలు కొనసాగుతాయని తెలిపారు. ముఖ్యంగా యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచిస్తూ, గంజాయి వంటి మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని, ఎక్కడైనా అనుమానాస్పద కార్యకలాపాలు గమనించినట్లయితే వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ లేదా 112 అత్యవసర నెంబర్ కు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఆయన స్పష్టం చేశారు.జిల్లాలో నేరాల నియంత్రణకు పోలీసుల ప్రత్యేక దృష్టి కొనసాగుతుందని అధికారులు తెలిపారు.

## వెంటిపల్లి వారి ఒణీ ఫంక్షన్ వేడుక లో పాల్గొన్న మురళి రాజు



**కాకినాడ జిల్లా ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామంలో వెంటిపల్లి జయబాబు కుమార్తె చాందిని ప్రియ ఒణీ ఫంక్షన్ వేడుకకు హాజరై చిన్నారిని ఆశీర్వదించిన ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు ఢ నరసాపురం పార్లమెంటు పరిశీలకులుఢ ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో కోలా తాతబాబు ,జువ్వల దొరబాబు ,దోమలంక బాబ్జి ,దాడి పుత్రయ్య ,యాళ్ల ఏసు ,తోట భాస్కరరావు ,ఒబా దాసు ,వెంటిపల్లి త్రిమూర్తులు ,జువ్వల రాజు ,వెంటిపల్లి కుటుంబ సభ్యులు,ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## హస్కీ కుక్కల్ని పెంచి రోడ్డున వదిలేశారు

**హైదరాబాద్ :** నగర శివార్లలోని శంకర్ పల్లి-పటాన్‌చెరు రహదారిపై అత్యంత దారుణమైన జంతు హింస వెలుగుచూసింది. మంచు ప్రదేశాల్లో పెరిగే అత్యంత ఖరీదైన సైబీరియన్ హస్కీ జాతికి చెందిన సుమారు 40 కుక్కలను గుర్తుతెలియని వ్యక్తులు ఒక ట్రక్కులో తీసుకువచ్చి నిర్మానుష్య ప్రాంతంలో వదిలేశారు. తీవ్రమైన ఎండలు, ఆహారం, నీరు లేక ఆ మూగజీవాలు అల్లాడిపోయాయి. ఈ విషయం తెలిసిన స్వచ్ఛంద సంస్థల సభ్యులు తక్షణమే రంగంలోకి దిగి రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు.

## బద్వేల్ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ నారిశెట్టి సుప్రజ మర్యాదపూర్వక భేటీ

పోరుమామిళ్ల అర్బన్ ఏప్రిల్ 29(ప్రజా జ్యోతి ప్రతినిధి) కడప నగరంలోని స్టేట్ గెస్ట్ హౌస్‌లో ఆంధ్రప్రదేశ్ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్. మాధవ్ గారిని, ప్రభుత్వ విప్ మరియు జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి గారిని బద్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ నారిశెట్టి సుప్రజ, నాగేంద్ర గారు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారు రాష్ట్ర నేతలకు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ భేటీలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి వంగల శశిభూషణ్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు వెంకట సుబ్బారెడ్డి కూడా పాల్గొన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేయాలిఈ సందర్భంగా నేతలు సుప్రజ గారితో మాట్లాడుతూ.. బద్వేల్ తాలూకాలోని రైతుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని, రైతులకు మార్కెట్ యార్డ్ ద్వారా మెరుగైన సేవలు అందేలా చూడాలని సూచించారు. పార్టీ మద్దతు బద్వేల్ నియోజకవర్గ అభివృద్ధికి మరియు రైతుల సంక్షేమానికి పార్టీ తరపున పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని రాష్ట్ర అధ్యక్షుడు భరోసా ఇచ్చారు.కృషి నిబద్ధ తతో పనిచేసి ప్రభుత్వ పథకాలను రైతులకు చేరవేయాలని సూచించారు.సమన్వయం పార్టీ శ్రేణులతో కలిసి సమన్వ యంతో ముందుకు సాగాలని



కోరారు.ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంధన దాహం.. జల వినాశం!

భారతదేశం ఇంధన స్వయంసమృద్ధి దిశగా వేగంగా అడుగులు వేస్తోంది. పెట్రోల్‌లో ఇథనాల్‌ను కలిపి విదేశీ ముడి చమురు దిగుమతులను తగ్గించుకోవాలనేది కేంద్ర ప్రభుత్వ లక్ష్యం. అయితే, ఈ గ్రీన్ ఎనర్జీ ప్రస్థానం దేశాన్ని మరో పెను ప్రమాదంలోకి నెట్టేస్తోందా? అనే ప్రశ్న ప్రస్తుతం పర్యావరణవేత్తలను వేధిస్తోంది. ఒక లీటరు ఇథనాల్ తయారీకి దాదాపు 10,000 లీటర్ల నీరు ఖర్చవుతోందన్న వాస్తవం ఇప్పుడు దేశ జల భద్రతపై ఆందోళన కలిగిస్తోంది.

**బియ్యం నుంచి ఇంధనం**

ప్రభుత్వం 2024-25లో ఇథనాల్ ఉత్పత్తి కోసం 52 లక్షల టన్నుల బియ్యాన్ని కేటాయించింది. రాబోయే 2025-26 నాటికి ఈ లక్ష్యాన్ని 90 లక్షల టన్నులకు పెంచాలని యోచిస్తోంది. ఇందుకు సంబంధించి ఆహార సరఫరా శాఖ కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు అందే విరిగిన బియ్యం వాటాను 25% నుంచి 10%కి తగ్గించనున్నారు. దీనివల్ల మిగిలిన బియ్యాన్ని నేరుగా ఇథనాల్ తయారీ డిస్టిలరీలకు మళ్లిస్తారు. అయితే, ఆహార భద్రత కంటే ఇంధన అవసరాలకే ప్రాధాన్యత ఇవ్వడంపై కొంత విమర్శలు వ్యక్తమవుతున్నాయని నిపుణులు చెబుతున్నారు.

**నీటి వినియోగం గణాంకాలు ఇలా..**

ఆహార శాఖ కార్యదర్శి సంజీవ్ చోప్రా ఇటీవల వెల్లడించిన గణాంకాల ప్రకారం, ఇథనాల్ తయారీకి పంటల వారీగా నీటి వినియోగం కింది విధంగా ఉంది.



# 'అనకాపల్లి'లో సంగీత ఉగ్రరూపం


## గూస్ బంప్స్ తెప్పిస్తున్న అమ్మోరు దిగినాది సాంగ్

నా పేరు సూర్య.. నా ఇల్లు ఇండియా ఫేమ్ యాక్టర్ విక్రమ్ సాహిదేవ్, సంధ్యా వశిష్ఠ, తారక్ పొన్నప్ప లీడ్ రోల్స్‌లో నటిస్తున్న చిత్రం 'అనకాపల్లి' ఇంటెన్స్ పల్లెటూరి యాక్షన్ డ్రామాగా ఈ సినిమా రాబోతున్నట్టు ఇప్పటికే రిలీజ్ చేసిన టీజర్ హింట్ ఇచ్చేస్తుంది. విక్రమ్ సాహిదేవ్ తన సరికొత్త లుక్, పవర్‌ఫుల్ యాక్టింగ్‌తో ఇంప్రెస్ చేస్తున్నాడు. ఈ వేసవి కానుకగా సినిమాను విడుదల చేయనున్నారు ప్రమోషన్స్‌లో భాగంగా మేకర్స్ ఈ మూవీ నుంచి అమ్మోరు దిగినాది సాంగ్‌ను విడుదల చేశారు. శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీ చేసిన ఈ పాటలో సీనియర్ నటి సంగీత ఉగ్రరూపం చూడొచ్చు. అగ్రెసివ్‌గా మంగ్లీ వాయిస్‌తో సాగుతున్న ఈ పాట సినిమాకే హైలెట్‌గా నిలువనుందని విజువల్స్ చెప్పకనే చెబుతున్నాయి. ఓ జాతరను చూస్తున్నామా..? అన్నట్టుగా సాగుతున్న ఈ పాట మ్యూజిక్ లవర్స్‌కు కనెక్ట్ అవడం పక్కా అని అర్థమవుతోంది. ఈ మూవీలో త్రినాధరావు నక్కిన, ఇంద్రజ అబ్బూర్, మహబూబ్‌నగర్ భాషా, శ్రీనివాస్ వడ్లమాని, కాంద్రేగుల నాయుడు, నందినీ రాయ్, సంగీత ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని నక్కిన నరేటివ్స్, భవ్య శ్రీ మూవీ మేకర్స్ బ్యానర్లపై త్రినాథరావు నక్కిన, నాయుడు కాంద్రేగుల సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి దర్శకుడు త్రినాథరావు నక్కిన స్వయంగా కథ, స్క్రీన్‌ప్లే అందించగా.. ఖగేష్ తమ్మినేని దర్శకత్వం వహిస్తున్నాడు. డావ్‌జాండ్ అద్భుతమైన సంగీతాన్ని అందిస్తున్నాడు.



## అది నా పెద్ద తప్పు, ఆ సమయంలో నా మైండ్ పని చేయలేదు.. ఫరియా అబ్దుల్లా ఎమోషనల్

బాక్సాఫీస్ వద్ద సంచలన విజయాన్ని అందుకున్న హనుమాన్ సినిమా చిన్న సినిమాగా మొదలై ప్రపంచవ్యాప్తంగా భారీ వసూళ్లు సాధించి కొత్త రికార్డులు సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ చిత్రంతో నటీనటులందరికీ మంచి గుర్తింపు లభించింది. అయితే ఈ బ్లాక్‌బస్టర్ అవకాశాన్ని తానే మిస్ చేసుకున్నానని నటి ఫరియా అబ్దుల్లా చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు వైరల్ అవుతున్నాయి.తాజాగా తన కొత్త సినిమా గాయపడ్డ సింహం (మే 1 విడుదల) ప్రమోషన్స్‌లో పాల్గొన్న ఫరియా, తన కెరీర్‌కు సంబంధించిన ఆసక్తికర విషయాలను పంచుకుంది. 'జాతిరత్నాలు' తర్వాత ఇండస్ట్రీలోకి వచ్చిన సమయంలో కథల ఎంపికపై సరైన అవగాహన లేకపోవడం వల్ల 'హనుమాన్' వంటి మంచి ప్రాజెక్ట్‌ను కోల్పోయానని ఆమె తెలిపింది. ఆ సమయంలో స్క్రిప్ట్‌లను ఎలా అంచనా వేయాలో తెలియదు. మంచి కథను గుర్తించడంలో తప్పు చేశాను. నిజం చెప్పాలంటే అప్పుడు ఆలోచించకుండా 'నో' చెప్పాను. ఇప్పుడు సినిమా రిజల్ట్ చూసాక చాలా బాధగా ఉంది అంటూ ఫరియా తన మనసులోని మాటను బయటపెట్టింది. దర్శకుడు ప్రశాంత్ వర్మ, హీరో తేజ సజ్జాలను ఎక్కడ కలిసినా ఈ విషయాన్ని గుర్తుచేసుకుంటానని కూడా తెలిపింది. ఆ సమయంలో నిజంగా నాకు బ్రెయిన్ లేదు. బుద్ధిలేక నో చెప్పాను.. నిజానికి నాకు కథను ఎలా జడ్జ్ చేయాలో తెలియదు. ఇకపై కెరియర్లో కథలు ఎంచుకునే విషయంలో జాగ్రత్తగా ఆచితూచి అడుగులు వేస్తానని తెలిపింది.కథలు ఇక ఫరియా వదులుకున్న ఆ పాత్రను చివరకు అమృత అయ్యర్ దక్కించుకోగా, ఆ సినిమాతో ఆమెకు జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చింది. ఇండస్ట్రీలో ఒకరు వదులుకున్న అవకాశం మరొకరికి వరంగా మారుతుందనే విషయాన్ని ఈ ఉదాహరణ మరోసారి రుజువు చేసింది. ప్రస్తుతం ఫరియా తన ఆశలన్నీ 'గాయపడ్డ సింహం' సినిమాపైనే పెట్టుకుంది.



## యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌గా ఎపిక్.. టీజర్ రిలీజ్

బేబీ మూవీ జోడీ మరోసారి బిగ్ స్క్రీన్‌పై సందడి చేయనుంది. ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య జంటగా తెరకెక్కుతోన్న మూవీ ఎపిక్- ఫస్ట్ సెమిస్టర్. ఈ సినిమాకు 90ం ఏ మిడిల్‌క్లాస్ బయోపిక్ ఫేమ్ ఆదిత్య హాసన్ దర్శకత్వం వహిస్తున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై సూర్యదేవర నాగవంశీ నిర్మిస్తున్నారు. తాజాగా ఈ మూవీ టీజర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. ఈ టీజర్ చూస్తుంటే యూత్‌ఫుల్ లవ్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కించినట్లు తెలుస్తోంది. కాలేజీ డేస్, కెరీర్ నేపథ్యంలో ఈ మూవీ కథ ఉండనున్నట్లు టీజర్‌లో అర్థమవుతోంది. ఈ చిత్రంలో శివాజీ కీలక పాత్రలో కనిపించనున్నారు. కాగా.. ఈ సినిమాకు హేషమ్ అబ్దుల్ వాహబ్ సంగీతమందిస్తున్నారు.




## అల్లు అర్జున్ రాకా.. అప్పుడే క్యూ కడుతున్నారా?

పుష్ప తర్వాత అల్లు అర్జున్ రేంజ్ పూర్తిగా మారిపోయింది. ఆయన మార్కెట్ కేవలం దక్షిణాదిలోనే కాదు..నార్త్‌లోనూ ఫుల్ క్రేజ్ ఉంది. పుష్ప-2 రిలీజ్ టైమ్‌లో బీహార్‌లో గ్రాండ్‌గా ట్రైలర్ లాంఛ్ ఈవెంట్ నిర్వహించారు. పుష్ప 2 నార్త్‌లో కేవలం హిందీలోనే రూ. 812 కోట్లు వసూలు చేసి రికార్డ్ సృష్టించింది. దీంతో బన్నీకి ఉత్తారాదిలోనూ భారీస్థాయిలో మార్కెట్ ఏర్పడింది. ఈ నేపథ్యంలోనే ప్రస్తుతం తెరకెక్కుతోన్న రాకా మూవీపై నార్త్ ఆడియన్స్‌లోనూ భారీ అంచనాలు ఏర్పడ్డాయి. అట్లీ డైరెక్షన్‌లో వస్తోన్న ఈ సినిమా కోసం డిస్ట్రిబ్యూటర్స్ క్యూ కడుతున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమా హక్కుల కోసం బిహార్‌లో తీవ్రమైన పోటీ ఉందని ఓ నివేదికలో వెల్లడైంది. ఆ రాష్ట్రంలో ఈ సినిమా హక్కుల కోసం ఇప్పటికే 'రాకా' చిత్ర నిర్మాతలను సంప్రదించారని తెలిపింది.

ఈ మూవీ రైట్స్ కోసం భారీ ధర చెల్లించేందుకు డిస్ట్రిబ్యూటర్స్ రెడీగా ఉన్నారట. ఇదంతా చూస్తుంటే బిహార్‌లో బన్నీకి ఎంత క్రేజ్ ఏంటో అర్థమవుతోంది. కాగా.. పుష్ప 2: ది రూల్ మూవీ బీహార్‌తో పాటు ఉత్తర ప్రదేశ్, జార్ఖండ్‌లోనూ కలెక్షన్ల వర్షం కురిపించింది. ఇప్పుడు రాకా సినిమాకు సైతం ఇలాంటి స్పందనే వస్తుందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ నేపథ్యంలో మూవీ రైట్స్ కోసం భారీ పోటీ నెలకొంది. కాగా.. ఈ చిత్రంలో దీపికా పదుకొణె హీరోయిన్‌గా కనిపించనుంది. ఈ మూవీని సన్ పిక్చర్స్ బ్యానర్‌పై భారీ బడ్జెట్‌తో తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రం 2027లో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇటీవల అల్లు అర్జున్ బర్త్ డే సందర్భంగా టైటిల్‌తో ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ మూవీని తెలుగుతో పాటు హిందీ, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో రిలీజ్ కానుంది.


Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,